## అధ్యాయము 5

# ప్రభువు దినము మరియు ప్రబోధం

### క్రీస్తు రెండవ రాకడ యొక్క సమయ విషయమైన బోధన

### (5:1-11)

**[1]సహోదరులారా, ఆ కాలమునుగూర్చియు ఆ సమయములనుగూర్చియు మీకు వ్రాయనక్కరలేదు. [2]రాత్రివేళ దొంగ ఏలాగు వచ్చునో ఆలాగే ప్రభువు దినము వచ్చునని మీకు బాగుగా తెలియును [3]లోకులు నెమ్మదిగా ఉన్నది, భయమేమియులేదని చెప్పుకొనుచుండగా, గర్భిణిస్త్రీకి ప్రసవవేదన వచ్చునట్లు వారికి ఆకస్మికముగా నాశనము తటస్థించును గనుక వారెంత మాత్రమును తప్పించుకొనలేరు [4]సహోదరులారా, ఆ దినము దొంగవలె మీమీదికి వచ్చుటకు మీరు చీకటిలో ఉన్నవారుకారు. [5]మీరందరు వెలుగు సంబంధులును పగటి సంబంధులునైయున్నారు; మనము రాత్రివారముకాము, చీకటివారము కాము. [6]కావున ఇతరులవలె నిద్రపోక మెలకువగా ఉండి మత్తులముకాకయుందము. [7]నిద్రపోవువారు రాత్రివేళ నిద్రపోవుదురు, మత్తుగా ఉండువారు రాత్రివేళ మత్తుగా ఉందురు. [8]మనము పగటివారమై యున్నాము గనుక మత్తులమై యుండక, విశ్వాస ప్రేమలను కవచము, రక్షణనిరీక్షణయను శిరస్త్రాణమును ధరించుకొందము. [9]ఎందుకనగా, మన ప్రభువైన యేసుక్రీస్తుద్వారా రక్షణపొందుటకే దేవుడు మనలను నియమించెను గాని ఉగ్రతపాలగుటకు నియమింపలేదు. [10]మనము మేలుకొనియున్నను నిద్రపోవుచున్నను తనతో కూడ జీవించునిమిత్తము ఆయన మనకొరకు మృతిపొందెను. [11]కాబట్టి మీరిప్పుడు చేయుచున్నట్టుగానే యొకనినొకడు ఆదరించి యొకనికొకడు క్షేమాభివృద్ధి కలుగు జేయుడి.**

**వచనము 1.** మృతిపొందిన ప్రియులను గూర్చి థెస్సలొనీకయుల వైఖరి పట్ల పౌలు శ్రద్ధ కలిగియున్నాడు, కానీ క్రీస్తు రెండవ రాకడను వారు ఎలా అర్థం చేసుకొన్నారనే విషయంపై మరెక్కువ శ్రద్ధ కలిగియున్నాడు. ఫలితంగా, ఆ రాకడ "ఎప్పుడు" మరియు సిద్ధంగా ఉండుటకు గల హెచ్చరికల వైపు మళ్లాడు. **కాలమును గూర్చియు సమయములను గూర్చియు** వ్రాయవలసిన అవసరములేదు (4:9లో పోలిన భాషను చూడండి), ఎందుకంటే క్రీస్తు రాకడను గూర్చి దేవుని వద్ద కొంత

ప్రత్యేకంగా ఉందని ఆయన చెప్పాడు.

"సమయము" అను పదము గ్రీకు పదమైన χρόνος (*chronos*), నుండి వస్తుంది, దీని నుండి "కాలక్రమానుసారం" వస్తుంది అంటే "కాలక్రమము" అని అర్థం. "సమయము" అను పదమునకు *chronos* *అనేది చాల దగ్గర అర్థం మరియు ఇది సులభంగా అనువదించబడుతుంది. "శకము" అనునది గ్రీకు పదమైన* καιρός (*kairos*) నుండి వెలువడింది మరియు ఇది అనువదించడం కష్టం. ఇది విలువైన సమయము అనగా "ఖచ్చితమైన మరియు ముఖ్యమైన కాల వ్యవధిని" సూచిస్తుంది మరియు ఇది పరిమాణంను కాక నాణ్యతను ఒక్కాణిస్తుంది. అందుచేత, "అవకాశం" అను దానిని పోలినట్లు అర్థాన్ని ఇస్తుంది.[1] ఖచ్చితమైన ఈ గ్రీకు పదము అపొస్తలుల కార్యములు 1:7లో కూడా వినియోగించబడింది.

**వచనము 2.** థెస్సలొనీకయులకు ఈ గొప్ప సంఘటనను గూర్చిన కొన్ని సత్యాలు **బాగుగా తెలియును** అని ఆయన అక్కడ ఉన్నప్పుడు తన వ్యక్తిగత బోధన ద్వారా స్పష్టపరచబడింది. వారికి "బాగుగా తెలియును" కాబట్టి వారికి "సమయము మరియు కాలము" తెలియదు (వ. 1) ఎందుకంటే, దేవుడికి మాత్రమే తెలుసు గనుక అలాటి సమాచారం గురించి తెలియనక్కరలేదు అనివారితో ఉన్నప్పుడు పౌలు చెప్పిన మాటను A. T. Robertson నమ్మాడు.[2] Leon Morris ప్రకారంగా, ఇది ఒక అంచనా వేయు అనువాదము.[3]

"బాగుగా తెలియును" (ἀκριβῶς, *akribōs*), అన్న పదమును గూర్చిన "ఖచ్చితంగా, మరింత ఖచ్చితంగా," అను అర్థమును కూడా ఇస్తుంది, Robert Jewett **ఇలా** చెప్పాడు,

> . . . థెస్సలొనీకయుల యొక్క ప్రశ్నలకు పౌలు బహుశా స్పందిస్తున్నాడెమో [ఏంటంటే], "రాకడ యెప్పుడు సంభావిస్తుందో ఖచ్చితంగా చెప్పండి." 1 థెస్స. 5:1-2లో పౌలు జ్ఞాపకం చేసిన సంప్రదాయ బోధనను అంగీకరించుటకు నిరాకరించి లేదా అంగీకరించే శక్తి లేకున్న విధానము ఛాయాచిత్రము ప్రచురపరుస్తుంది (2 థెస్స. 2:5 కూడా చూడండి). భద్రతను గురించి ఒక తప్పిదమైన భావముతో కూడిన హెచ్చరికను (1 థెస్స. 5:3) ఇచ్చుట, సంఘము రానున్న తీర్పును సుళువుగా తీసుకోనుచున్నది అనుటను సూచిస్తుంది. రాకడ ఛాయకు కావలసిన జీవితముకు అవసరమైన సిద్ధపాటును అవి తిరస్కరిస్తున్నట్లుగా కనబడుతుంది (1 థెస్స. 5:6-8). నూతన యుగ సభ్యులుగా ఎంపిక చేయబడిన వారిగా, వారికి భద్రత స్థితిని కలిగించాలని భావించారు (1 థెస్స. 1:4). కానీ వారి శ్రమల యొక్క అనుభవం నూతన యుగమునకు వ్యతిరేకంగా ఉంది. అందుచేత, 1 థెస్స. 5:14లో "బలహీనులుగా" చెప్పబడినవారికి వీరు సరిపోతారు, వారు "ప్రయాసపడువారు," "ధైర్యములేనివారు," మరియు . . . "సందిగ్ధంలో సహనం లేనివారు." మరణానంతర జీవిత చరిత్రను ఇక్కడే అనుభవించే తీవ్రమైన అనుభవం, అనిశ్చితమైన భవిష్యత్ మరణానంతర జీవిత చరిత్రలో జీవించుటకు ఇష్టములేకుండా ఉంది.[4]

పాత నిబంధన గ్రంథములో తరచు **ప్రభువు దినము** గూర్చి మాట్లాడబడింది. వాస్తవంగా, ఆమోసు కాలంలో ఈ పదము పగటికి "వెలుగుగా" లేదా "దీవెన"గా సూచించుటకు వినియోగించబడింది, కానీ ప్రవక్త దానిని హెచ్చరించాడు ఎందుకంటే వారి దుష్టత్వము వలన ఇది "చీకటి," కాలము లేదా "శిక్ష" కాలముగా చెప్పబడింది (ఆమోసు 5:18). కొన్నిసార్లు "ప్రభువు దినము" మానవుడు ఈ భూలోకంలో నివశించు కాలంలోనే వస్తుంది, అదేమనగా క్రీ.శ. 70లో యెరూషలేము పతనము, కానీ ఈ దినములన్నీ గొప్ప "ప్రభువు దినమునకు" - ముందుగా జరుగుతాయి అనగా చరిత్ర ముగింపులో చివరి తీర్పు,ఇక్కడ మాట్లాడబడింది కూడా ఇదే (1 కొరింథీ. 1:8; 5:5; ఫిలిప్పీ. 1:6 కూడా చూడండి). కొంతమందికి ఇది "ఉగ్రత" లేదా శిక్ష దినము (రోమా. 2:5), మరియు ఇంకొందరికి ఇది "విమోచన" దినము (ఎఫెసీ. 4:30).

ఈ దినమును గూర్చి వారికి తెలిసింది ఏంటంటే **రాత్రివేళ దొంగవలె వస్తుంది.** పౌలు వారితో ఉన్నప్పుడు ఈ వాస్తవమును స్పష్టంగా వారికి తెలియజేసెను. ఓ దొంగ అనుకొనని విధంగా వచ్చును, మనం చూడనప్పుడు మనమీదికి జారుతాడు. అలాగే, యేసు ఆకస్మికంగా మరియు అనుకోని విధంగా వస్తాడు (మత్తయి 24:43, 44; 2 పేతురు 3:10). చెప్పబడిన విధంగా, ఆయన ఎప్పుడు వస్తాడో తండ్రికి మాత్రమే తెలియును (మత్తయి 24:36; మార్కు 13:32), కానీ ఒకానొక సమయమందు ఆయన వస్తాడన్నది ఖచ్చితం, అందుకని, మనల్ని మనము సిద్ధంగా ఉంచుకోవాలి (ప్రకటన 16:15; హెబ్రీ. 10:31).

I. Howard Marshall తగిన మందలింపును ఇక్కడ జతపరచాడు:

> చివరి సంఘటనల సమయము మరియు క్రమము గురించి లోతైన వివరమును తెలుసుకొనుటకు అనేకమంది ప్రజలు నేడు తృష్ణ కలిగియున్నారు, మరియు కొంతమంది రచయితలు కొంత ఊహ కూడా లేకుండా ప్రశ్నకు చిన్న వివరముతో సమాధాన మిచ్చుటకు సిద్ధపడే వారు ఉన్నారనేది గ్రహించదగ్గ విషయం. "యుగాలకు" గల కొంతమంది న్యాయవాదుల యొక్క యేసు రాకడను గల బోధన భవిష్యత్తు సంఘటనలకు సమగ్ర మరియు విస్తృత కాలపట్టికలను ఇచ్చుటకు మొగ్గు చూపుతుంది. పౌలు[తో] కాదు. సంపూర్ణ వివరణను గూర్చి అడిగినప్పుడు, ఈ వాక్యభాగంలో చెప్పినదానికంటే ఇంకా చెప్పడానికి ఏమీ లేదు. ఈ దిన క్రైస్తవ బోధకులు ఆయనను అనుసరించుటకు మరియు "వ్రాయబడిన దానిని దాటి" (1 కొరింథీ. 4:6, అక్షరార్థంగా చెప్పబడింది) వెళ్లకుండా ఉండుటకు కృషి చేస్తున్నారు.[5]

**వచనము 3.** క్రీ.పూ. పదిహేడవ శతాబ్దంలో, యెరూషలేము నాశానమును మరియు చెరను గూర్చి ప్రవక్త యిర్మీయా ప్రవచించినప్పుడు (యిర్మీ. 6:1), ఆయనను వ్యతిరేకించి, ధైర్యంగా "శాంతిని" ప్రవచిస్తున్న (యిర్మీ. 6:14) అబద్ధ ప్రవక్తలు మరియు ఇంకొందరు ఉన్నారు. అయినప్పటికీ, అవిధేయులను శిక్షించుటకు క్రీస్తు వచ్చు సమయము వరకు, అనేకమంది అవిశ్వాస బోధకులు ఇంకను "శాంతిని

మరియు భద్రతను" చెప్తూనే ఉంటారు (2 పేతురు 3:3-9లో గల అపహాసకులతో పోల్చండి).

యిర్మీయా కాలంలో, క్రీ.పూ. 586లో యెరూషలేమును బబులోను నాశనము చేసినప్పుడు అబద్ధ ప్రవక్తలు తప్పుగా ఉన్న విధంగా, ఈ కాలంలో వారు తప్పు. అవిధేయులను శిక్షించడానికి యేసు వస్తాడు. వాస్తవంగా, **వారిమీదికి నాశనము తటస్థించును**. "నాశనము" గ్రీకు పదమైన ὄλεθρος (*olethros*) నుండి వస్తుంది మరియు దీని అర్థము ఉనికిలో నుండి లేకుండుట అని కాదు, కానీ శిధిలమైన మరియు పనిచేయని స్థితిలో ఉనికి కలిగి ఉండడం. అదే పదము 2 థెస్సలొనీకయలో "మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికి" "నిత్యనాశనము" అనుదానికి వినియోగించబడింది (2 థెస్స. 1:8, 9). పేతురు ప్రకారంగా, అబద్ధ బోధకులు తెచ్చు"శీఘ్ర నాశనము"ను కూడా పోల్చండి (2 పేతురు 2:1).[6]

మరల, ఇక్కడ "నాశనము" నిర్మూలనను సూచించదు. వాస్తవంగా, *olethros* 1 కొరింథీ. 5:5లో కూడా ఉపయోగించబడింది ఎక్కడైతే నాశనము అనేది నిర్మూలన అనే అర్థముతో కాక తిరుగుబాటుకు భౌతిక మరణమును గూర్చి చెప్పబడదు. అలాంటిది "ప్రభువు దినమందు ఆత్మ రక్షించబడడం" అను దానిని లేకుండా చేస్తుంది. David J. Williams చెప్పాడు, "ఈ నాశనం అనేది దేవుని చేత నిర్మూలించబడడం కాదు గానీ దేవుని నుండి వేరుచేయబడడం అని చెప్పాడు"[7] (2 థెస్స. 1:9పై వివరణను చూడండి).

"నాశనము" అవిధేయులపై **ఆకస్మికంగా** మరియు అనుకొనని విధంగా **గర్భిణీస్త్రీకి ప్రసవవేదన వచ్చునట్లు వారికి** వస్తుంది. ఒక్క నిమిషంలో ఆ స్త్రీ బానే ఉంది అనిపిస్తుంది, కానీ కొన్నిసార్లు ప్రసవవేదన ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లే సమయం కూడ లేనంత త్వరగా వస్తాయి. ప్రభువు రాకడ సమయము కూడా అనూహ్యమైనది. మరల, ఒకటి మాత్రం ఖచ్చితం: ఆయన వస్తాడు, మరియు ఆయనతో అవిధేయులకు "నాశనం వస్తుంది." అందుచేత, గర్భిణీ స్త్రీకి ప్రసవవేదన అనివార్యంగా వచ్చునట్లు, యేసు వస్తాడు, మరియు అవిధేయులు శిక్షను మరియు నిందను **తప్పించుకోలేరు** (2 థెస్స. 1:6-10). ఆ సమయంలో అవిశ్వాసులపై మరియు అవిశ్వాస క్రైస్తవులపై నాశనం వస్తుంది. వారు "తప్పించుకోలేరు."

**వచనము 4.** వ్యక్తిగత సర్వనామం యొక్క బహువచన రూపం **మీరు** అనేది "ఈ వచనములో రెండుమార్లు ఒక్కాణించి చెప్పబడుటకు నిర్ణయించబడింది, క్రైస్తవుల గమ్యం మరియు అవిశ్వాస ప్రపంచం మధ్యనున్న వ్యతిరేకతను పూర్తిగా చెప్పడానికి గుర్తుగా ఉపయోగించబడింది."[8]

మరోసారి **సహోదరులు** అని వారిని పిలుచుట ద్వారా ఆయన యొక్క ప్రేమను పౌలు ఒత్తి చెప్పాడు. "సహోదరుడు" మరియు "సహోదరులు" అను పదాలు 1:4; 2:1, 9, 14, 17; 3:2, 7; 4:1, 6, 9, 10 (రెండుసార్లు), 13; 5:1, 4, 12, 14, 25, 26 మరియు 27లో మొత్తం ఇరవై సార్లు కనబడుతుంది.

3వ వచనములో ఉన్న అవిశ్వాసుల వలె పౌలు యొక్క సహోదరులు **చీకటిలో** ఉన్నవారు కాదు. చీకటి అనేది "దుర్మార్గాని ప్రభావితం చేసే రంగము." "లోకమునకు వెలుగైయున్న" యేసును వారు అనుసరించాలని నిర్ణయించుకున్న కారణంగా వారు దుర్మార్గములోను మరియు చీకటిలోను లేరు. నన్ను వెంబడించువాడు "చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగి యుండును" (యోహాను 8:12). "అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదలచేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్య నివాసులనుగా" ఆ కొలొస్సయులను చేసెను (కొలస్సి. 1:13). అందువలన, ప్రభువు యొక్క దినము (వ. 2) వారిని దాటిపోదు. దీని అర్థము వారు, అవిధేయులకు విరుద్ధంగా, వారికి రోజు మరియు సమయము తెలుసా? లేఖనముల ప్రకారము కాదు. "ఆ దినము గూర్చియు ఆ గడియ గూర్చియు" ఏ మనుష్యుడైనను, కుమారుడైనను ఎరుగరు (మార్కు 13:32). నిజానికి, విధేయులైన వారు ఆయన వచ్చునప్పుడు వారి సాధారణ పనులు చేసికొనుచున్నట్లు కూడా చిత్రీకరించబడినది, మత్తయి 24:39-41లో వున్నట్లు ఒకడు పొలములోనుండి "తీసికొని" పోబడును. వారు ఆయన ఆ రోజు వస్తాడని ఊహించి సిద్ధపడలేదు.

అదే విషయమైతే, అప్పుడు, అయన రాకడ **దొంగ** ఏలాగు వచ్చునో అలాగే ప్రభువు దినము రాదా? వారు ఆయన రాకడ గూర్చి "మెలకువగా వుండి" ఆత్మీయంగా సిద్ధపడియుండును. వారు ఆయన చిత్తమును ఉల్లంఘించుచు "పట్టుబడరు." క్రీస్తు యొక్క రెండవ రాకడకు సంబంధించిన చాలా హెచ్చరికలలో ఆయన వచ్చినప్పుడు మనము సిద్ధపడి మరియు మెలకువగా కనుగొనవలెను (వ. 6; మత్తయి 24:42; 25:13).

**వచనము 5. మీరందరు** అనునది బహుశా ప్రతి ఒక్క సభ్యుడు అందులో ఉండునది వర్ణించును. J. E. Frame "అందరు" అనే పదము గ్రీకు పదము πάντες (*pantes*) నుండి తీయబడి "ప్రత్యేక ప్రోత్సాహము కొరకు తీయబడిన భయశీలురైన ప్రతిఒక్కరు"[9] అని సూచించును. Leon Morris ఇక్కడ "అందరు" అనేది బలహీన సభ్యులను కూడా కలిగియుందని ప్రకటించెను.[10]

క్రొత్త నిబంధనలో సాధారణముగా, ముందుగా సూచించినట్లు "వెలుగు మరియు చీకటి" ఊహాచిత్రము, ముఖ్యముగా యోహాను వ్రాతలలో (ఉదా, యోహాను 1:1-9), చీకటి "దుర్మార్గమును ప్రభావితం చేసే రంగము" అనే ఆలోచనగా వుండగా, వెలుగు అనేది నీతికి లేక నీతి ప్రవర్తనకు గుర్తుగా ఉండును. ఇది ఎందుకు సత్యము? మొదట, ఒక వ్యక్తి ఏదో అనైతిక పని చేస్తే, అతడు చీకటిలో పట్టుబడకుండా ఉండడం సులువు. రెండవది, ఆ సమయాల్లో, చీకటి ముసుగులో చాలా ఎక్కువ తిరుగుబాటు చేసే పాపులు వారు చేయగలిగినంత త్రాగుడు, అతిగా త్రాగడం, మరియు అనైతికత చేసి బహుశా వారు తగినంత అవమానము పొందిరి (అపొ. 2:15; 2 పేతురు 2:13 చూడుము). అందువలన అవిశ్వాసులు **చీకటి వారు** లేక **రాత్రి వారు** ఎందుకంటే వారు వెలుగును తిరస్కరించెను. వారు కొన్నిసార్లు మేము రాత్రికి లేక చీకటికి చెందము అని

చెప్పవచ్చు, కాని యేసు, "నా పక్షమున నుండనివాడు నాకు విరోధి" అని చెప్పెను (మత్తయి 12:30). అందువలన, ఒకవేళ ఒక వ్యక్తి వెలుగుకు కుమారుడు కాకపోతే, అతడు, వాస్తవానికి, సాతాను అధిపతిగా ఉన్న, చీకటి రాజ్యములో ఉండును (యోహాను 8:44; 12:31).

థెస్సలొనీకయులు, మరియు క్రైస్తవులందరు, **వెలుగు సంబంధులును మరియు పగటి సంబంధులను** ఎందుకంటే "లోకమునకు వెలుగును" వారు అనుసరించుదురు (యోహాను 8:12). అందువలన, వారు వెలుగులో నివసించేవారు మరియు వారి జీవితాలు పరిశీలించబడుటకు సిద్ధముగా ఉండును. దుర్మార్గులు రాత్రికి చెందినట్లు వారు పగటి సంబంధులు. హెబ్రీ లాంటి భాషలలో, దేని "కుమారుని"గానైనా ఉండాలంటే దాని లక్షణాలను కలిగియుండాలని దాని అర్థం. కాబట్టి "వెలుగు సంబంధులు"గా ఉండాలంటే వారు వెలుగుచే వర్ణించబడాలని అర్థం. లూకా 16:8లో, యేసు దేవుని ప్రజలను "వెలుగు సంబంధులు" అని కూడా సూచించెను. మృత సముద్రపు ప్రతులకు బాధ్యత వహించు Essenes, వ్రాసిన ప్రతులు *The War of the Children of Light with the Children of Darkness* ఇదే పంథాలో ఉండును. అయితే, వారు సాహిత్య యుద్ధము గూర్చి మాట్లాడెను, కాని యేసు ఎన్నడూ శారీరక బలమును సమర్థించలేదు.

**వచనము 6**. అవిశ్వాసులు - 4:13లో నున్న "ఇతరులు" - సిద్ధపాటు లేకుండా మరియు "ప్రభువు దినమున" ఆశ్చర్యపోదురు (వ. 2 చూడుము). ఆత్మీయంగా మాట్లాడాలంటే, వారు "నిద్రించుచున్నారు," దేవుని ఆజ్ఞలకు సంపూర్ణముగా మరచేవారు. ఈ ఆత్మీయ **నిద్ర** రాత్రి సంబంధులకని ఊహించవచ్చు, కాని అది క్రైస్తవులైన "పగటి సంబంధుల" ను వర్ణించకూడదు. వారు ఆత్మీయంగా మెలకువగా ఉండవలెను, ఏలయనగా అది "పగటి సంబంధులకు" సరియైనది.

తాను అప్పుడే బోధించిన దాని ఆధారంగా హితబోధ చేస్తూ, పౌలు, **మనము మెలకువగా ఉందుము** (γρηγορέω, *grēgoreō*) అని చెప్పెను. "మెలకువ"గా ఉండుట నిద్రించుటకు లేక మత్తుకు వ్యతిరేకము మరియు మెలకువగా ఉండుము అనే నిర్ధారణకు ఆలోచనను జత చేయును, బహుశా నిద్రలో వున్న అపాయమును బట్టి జాగ్రత్తగా ఉండుట వలన. ఒక క్రైస్తవుడు తనను తాను మగత నిద్రపోవుటకు అనుమతిస్తే, అతడు "నిద్ర మేలుకొనాలి" (రోమా. 13:11; NIV) మరియు మరల మెలకువగా ఉండవలెను. క్రైస్తవులు **మత్తులు** (νήφω, *nēphō*) కాక యుండవలెను. ఈ పదమునకు తరచుగా "త్రాగుబోతులా కాక" అని అర్థము, కాని దానికి చాలా సాధారణ అర్థము, ఒక వ్యక్తి అతని జ్ఞానేంద్రియాల అధీనంలో ఉండుట. నిజానికి, జ్ఞానేంద్రియాల అధీనంలో లేకపోతే, ప్రభావితం చేసే పద్ధతిలో మెలకువగా ఉండడం అసాధ్యము. ఇక్కడ బహుశా దాని అర్థము అదే. NIVలో "మత్తులము కాక" బదులుగా "ఆశా నిగ్రహము" ఉండును.[11]

**వచనము 7**. 6వ వచనములో వున్నా "నిద్ర" ఒక అలంకారికం, ఇక్కడ, ఆత్మీయ

నిద్ర. పౌలు తాను వాడిన రూపకము అక్షరాలా నిజమునకు దారితీసెను. 7వ వచనములో, అతడు అక్షరాలా **నిద్ర** మరియు నిజముగా **మత్తులు** గూర్చి మాటలాడుచుండెను. కొన్ని మినహాయింపులు ఉండగా, ఇవి సాధారణముగా రాత్రి క్రియలుగా పరిగణించబడును (అపో. 2:15).

అక్షరాలా, ఆ వాక్యము "మత్తుగా ఉండువారు, μεθύω (*methuō*) రాత్రివేళ మత్తుగా ఉందురు, μεθύσκω (*methuskō*)." Robertson ప్రకారం, "*methuskō* మరియు *methuō* మధ్య నిజముగా అర్థము తేడా లేదుకాని *methuskō* అనగా మత్తులు."[12]

**వచనము 8.** ఇక్కడ పౌలు మనము ఆశా నిగ్రహము కలిగివుండడం గూర్చి వివరించెను: విశ్వాసము, ప్రేమ, మరియు నిరీక్షణ ధరించడం మూడు క్రైస్తవ కృపలు (1:3; 1 కొరింథీ. 13:13 చూడుము). పరిస్థితులు క్లిష్టముగా వెళ్తున్నా **విశ్వాసము** లేక దేవుని యందు నమ్మికయుంచడం, మరియు **ప్రేమ** (ἀγάπη, *agapē*), అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలనే ఒక బలమైన కోరిక ఒకవేళ వారు హేళన చేసినా, అది ఒక **కవచము**గా రక్షణకు రూపముగా, సాతాను "మన దగ్గరకు రావడానికి" ప్రయత్నించినప్పుడు అది ఆత్మీయ కవచముగా మారును. ఈ కవచమునకు మరియొక భాగము **రక్షణ నిరీక్షణ** (లేక పొందాలనే బలమైన ఆకాంక్ష). ఈ "రక్షణ" పాపమునుండి చివరి రక్షణ మరియు పరలోక కుమారులుగా చివరి దత్తత (రోమా. 8:22-25). F. F. Bruce ఇక్కడ గలతీ 5:5లో నున్న "రక్షణ నిరీక్షణ" మరియు "నీతి నిరీక్షణ" మధ్య సారూప్యతను సూచించెను.[13]

"రక్షణ నిరీక్షణ" మనకు మరియొక రక్షణ కవచముగా రూపొంది, ఏదైతే శిరస్త్రాణముగా తలను కాపాడును. నిజానికి, ఈ పరలోక నిరీక్షణ మన హృదయాలలో ఉన్నప్పుడు, సాతాను విసిరే బలమైన శోధనలను మనము తిప్పికొట్టవచ్చు. మనలను మనము దేవుని విధానంలో ఉంచుకుంటే, మనము సిద్ధపడి - ఒక మంచి సైనికుడు ఎల్లప్పుడు ఉండునట్లుగా - దేవుని దినము కొరకు వుందుము, అందువల్ల దొంగవలె మనము సిద్ధముగా లేనప్పుడు పట్టుబడకుండా ఉంచుతుంది.

పౌలు తరచుగా ప్రస్తావించిన క్రైస్తవుల యొక్క ఆత్మీయ కవచముల భాగములు (ఎఫెసీ. 6:11-17) క్రైస్తవునిలో అదే లక్షణాలకు ఎల్లప్పుడు నిలబడదు. ఉదాహరణకు, ఎఫెసీలో "నీతి" అనేది "మైమరుపూ," అయితే ఇక్కడ అది "విశ్వాసము మరియు ప్రేమ." అది ఏ విధమైన వైరుధ్యమునైనా కలిగిస్తుంది అని దీని అర్థము కాదు. ఉదాహరణకు, లేఖనములలో మనము దేవుని కుటుంబములోనికి జన్మించి (యోహాను 3:5) మరియు దానిలోనికి దత్తత తీసుకొనబడ్డాము (రోమా. 8:15; KJV). ఈ రెండు ఆలోచనలు రెండు సాహిత్యపరముగా వైరుధ్యంగా ఉన్నా, అలంకారికంగా అవి వైరుధ్యం కాదు. కుమారులగుటకు అవి వివిధ విషయాలను వర్ణించును.

వచనములు 6 నుండి 8 వరకు రోమా 13:11-14తో సమాంతరంగా ఉండును:

| *1 థెస్సలొనీకయులు 5:6-8* | *రోమీయులకు 13:11-14* |
|---|---|
| వ. 6-మెలకువగా ఉండుడి (ఆత్మీయంగా) | వ. 11-నిద్ర మేలుకొని (ఆత్మీయంగా) |
| వ. 8-ఆశా నిగ్రహము (మెలకువ) | వ. 12-చెడుక్రియలను విసర్జించి (అంధకార) |
| వ. 8-ఆత్మీయ కవచములను ధరించి | వ. 12-కవచములను ధరించి (వెలుగు) |
| | వ. 13, 14-మర్యాదగా నడచుకొను (అల్లరిగా కాకుండా) |

**వచనము 9.** ఈ సహోదరులు 8వ వచనములో వున్నట్లు మూడు క్రైస్తవ సద్గుణాలను ధరించి ఆ "ప్రభువు దినము" (వ. 2) నుండి రక్షించు కొనవలెను, ఎందుకంటే **దేవుడు మనలను ఉగ్రత పాలగుటకు** [బాధ పడుటకు] **నియమింపలేదు.** ఆయన "ఉగ్రత" అనుభవించడం కొరకు పిలవబడడం దేవుని ప్రణాళిక కాదు. "ఉగ్రత" అనునది ఆ దినమున శిక్ష అనుభవించుటను సూచించును (1:10; రోమా. 2:5-11). దేవుని ప్రణాళిక ఏంటంటే అవిధేయులు ఉగ్రత అనుభవించుట, కాని నమ్మకమైన క్రైస్తవులు చివరి **రక్షణ**ను మరియు పరలోకములో దత్తపుత్రులుగా స్వీకరించును (రోమా 8:22-25). ఇది **మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా** సాధ్యమాయెను (ఎఫెసీ. 1:7). ఆయన సిలువ మరణము పొందకపోతే, మనకు రక్షింపబడే అవకాశము లేదు.[14]

**వచనము 10.** మనము యేసు ద్వారా రక్షింపబడి, మరియు అది **ఆయన మనకొరకు చనిపోవుట** వలనే సాధ్యపడెను. యేసు చెప్పినట్లు ఎవరికొరకైతే ఆయన రక్తము "చిందింపబడి"నదో వారిలో పౌలు మరియు థెస్సలొనీకయ సహోదరులు ఉండిరి (మత్తయి 26:28). థెస్సలొనీకయలో ఉన్నప్పుడు, పౌలు మానవుని యొక్క రక్షణ కొరకు "క్రీస్తు బాధ అనుభవించును" అని ప్రసంగించును (అపొ. 17:3; 1 పేతురు. 2:24). ఆయన **మనము ఆయనతో కూడా జీవించుటకు** శ్రమ పడెనని పౌలు చెప్పెను. అదేమనగా, క్రీస్తు ఆయన నుండి మనలను దూరపరిచే పాపమును తొలగించి తద్వారా మనము ఆయనతో తిరిగి కలిసికొనుటకు (2 కొరింథీ. 5:18, 19) మరియు నిత్యము ఆయనతో జీవించుటకు శ్రమను అనుభవించెను (4:17). Bruce ఇక్కడ "aorist గ్రీకు పదము ζήσωμεν (*zēsōmen*, "మనము జీవించుటకు") క్రీస్తు ప్రజలు పొందే జీవము ఆయన రాకడలోనికి చేరడానికి పొందే పునరుత్థాన జీవము"[15] అని సూచించెను. **మనము మెలకువగా వున్నా లేక నిద్రించుచున్నా** ఇవి మనకు "ఆ ప్రభువు దినము" వచ్చునప్పుడు మనకు కలిగే లాభాలు. "మెలకువగా" ఉండడం

అంటే శారీరికంగా జీవించి యుండడం, మరియు "నిద్రించడం" అనగా శారీరకముగా మరణించడం. పౌలుకు ఒకవేళ మనము క్రీస్తు వచ్చే వరకు ఇంకా బ్రతికి ఉంటామని తెలియదు, మరియు నిజముగా అతడు పట్టించుకోలేదు. అతనికి తెలిసి ఏదేమైనా, అతడు మరియు క్రైస్తవులందరూ ఆయన రాకడలో జరిగే మహిమ కార్యాలన్నిటిలో పాలుపంచుకొందుమని తెలుసు. థెస్సలొనీకయులకు మరణించిన తమ ప్రియుల కొరకు బాధపడుటకు కారణము లేదు.

**వచనము 11.** క్రీస్తు రాకడను గూర్చి ఇవి వాస్తవాలు కనుక పౌలు, **కాబట్టి మీరిప్పుడు చేయుచున్నట్టుగానే యొకనికొకడు ఆదరించి** ["ఒకనికొకడు ధైరపరచుకొని"; NEB] **యొకనికొకడు క్షేమాభివృద్ధి కలుగజేయుడి** అని చెప్పెను. వారు అప్పటికే అది చేయుచుండిరి, కాని పౌలు వారు ఈ క్రియను మరింతగా చేయవలెనని కోరెను (4:1 చూడుము). గ్రీకు పదము οἰκοδομέω (*oikodomeō*) "కట్టుకొను" అని అన్వయించబడి మరియు అది "ఇల్లు కట్టుకొను లాంటి విషయాలకు సరిగ్గా అన్వయించబడును, కాని పౌలు అలవాటుగా దానిని క్రైస్తవ విశ్వాసము కట్టుకొనుటకు రూపకముగా వాడుచుండెను."[16]

పౌలు ఈ సహోదరులను మందలించడం ఇది మొదటిసారి కాదు, మరియు అందువలన పరోక్షంగా మనలను కూడా "ఒకనినొకడు ఆదరించుకొనుము" అని మందలించుచుండెను (4:18 చూడుము). ఇది ఒకనిపట్ల ఒకనికి ఉండవలసిన క్రైస్తవ బాధ్యతను వివరించును. ఒక సహోదరుడు కృంగి ఉన్నప్పుడు, అది మన సమస్య కూడా, మరియు మనము ఆత్మీయ అవసరతలో ఉన్నప్పుడు, అది అతని సమస్య కూడా. ప్రభావితము చేసే దేవుని యొక్క వాక్యమును తీవ్రంగా తీసుకునే ప్రతి క్రైస్తవుడు తన సహోదరుని పట్ల కూడా అతని బాధ్యతను తీవ్రంగా పరిగణించును.

## ఆచరణాత్మక ప్రబోధనలు (5:12-22)

**12మరియు సహోదరులారా, మీలో ప్రయాసపడుచు ప్రభువునందు మీకు పైవారైయుండి మీకు బుద్ధి చెప్పు వారిని మన్ననచేసి 13వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము; మరియు ఒకనితో నొకడు సమాధానముగా ఉండుడి. 14సహోదరులారా, మేము మీకు బోధించునది ఏమనగా- అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధి చెప్పుడి, ధైర్యపరచుడి, బలహీనులకు ఊత నియ్యుడి, అందరియెడల దీర్ఘశాంతముగలవారై యుండుడి. 15ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండ చూచుకొనుడి; మీరు ఒకనియెడల ఒకడును మనుష్యులందరి యెడలను ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి. ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి; 16-18యెడతెగక ప్రార్థన చేయుడి; ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసు క్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. 19-21ఆత్మను ఆర్పకుడి. ప్రవచించుటను నిర్లక్ష్యము**

**చేయకుడి. సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి. [22]ప్రతి విధమైన కీడునకు దూరముగా ఉండుడి.**

**వచనములు 12, 13.** ఈ వచనము కొన్ని ఆచరణాత్మక బోధలతో ప్రారంభించి వచనము 22 వరకు కొనసాగును. పౌలు వారికి ఆజ్ఞాపించ వచ్చుకాని, అతడు ఇలా చెప్పుటకు ప్రాధాన్యత ఇచ్చాడు, అతడు తన **సహోదరులతో** మాటలాడుచున్నందున **మేము మిమ్మును వేడుకొనుచున్నాము** (5:4 పై చర్చ చూడుము).

అతని మొదటి విన్నపము వారు వారి పైవారిని **మన్నన** చేయుము. "మన్నన"కు గ్రీకు పదము అనువాదం οἶδα (*oida*). *Oida* అనగా "తెలుసు" (KJV) అని అర్థమైనా, దానితోపాటు, ఈ ప్రకరణములో, "తెలుసుకొను" అనే ఆలోచన "మన్నన" మరియు "గౌరవం" అని తెలుపును (NIV).

పౌలు "తెలుసుకొని" మరియు "గౌరవించి" అని కోరుకొనే ఆ వ్యక్తులు ఈ క్రింద ఉన్న అన్ని విషయాలు చేసే వ్యక్తులుగా వర్ణించెను, ఎందుకంటే దాని కొరకు ఒక్కటే గ్రీకు వ్యాసము వుంది.

వారిలో **జాగురూకతతో ప్రయాసపడువారు** ఉన్నారు. "ప్రయాస"కు అసలు పదము (κοπιάω, *kopiaō*) శ్రమతో కూడిన పనిని సూచించును. వాటన్నిటి పైన, ఈ మనుష్యులు కేవలం నిర్ణయం తీసుకొనే వారు కాదు. వారు వెళ్లి, కదిలి, మరియు పనిచేసి, వారి సమయమును మరియు వారిని వారు త్యాగము చేసికొనుచున్నారు.

వారు వారిని **ప్రభువునకు అప్పగించుకొనుచున్నారు.** NEBలో "వారు మీ పైవారు." "అప్పగించుకొను" అనేది గ్రీకు పదము (προΐστημι, *proistēmi*), మరియు దాని అర్థము "పాలించు, సూచించు. తలగా ఉండు."[17] ఈ పదము ఈ నాయకులు సమాజమునకు ఆదేశాలు ఇచ్చే బాధ్యత కలిగి యున్నారని స్పష్టం చేయును. "ప్రభువులో" అనేది ఈ నాయకులు క్రీస్తు ఆత్మీయ శరీరమైన, సంఘము యొక్క బాధ్యతను కలిగి యుండును (ఎఫెసీ. 1:22, 23).

వారు వారికి **సూచనలు ఇచ్చును.** "సూచనలు ఇచ్చుట"కు గ్రీకు పదము νουθετέω (*noutheteō*), మరియు పాత, ఒక నాయకుడు తన చిన్న సహోదరునికి ఇచ్చే సహోదర సలహా అనే ఆలోచన కలిగి యుండును. 1 కొరింథీ 4:14లో ఇదే పదమును ("హెచ్చరించు"; NIV) వాడి మరియు ఆ పదమునకు ప్రాముఖ్యత ఇచ్చును.

సంఘములో ఎలాంటి గుంపునకు చెందిన ప్రజలు ఈ మూడు కార్యాలను నిర్వర్తించడానికి బాధ్యులు? ఇతరులకు "పైగా" ఉండడం కేవలం పెద్దలకే అన్నట్లు కనబడును (అపొ. 20:28; 1 తిమోతి 5:17), మరియు "ప్రయాస" మరియు "ఆదేశం" ఖచ్చితముగా పైవారికి కూడా సరిపోవును. Morris అంగీకరించెను;

> ఇక్కడ ఆ గ్రీకు నిర్మాణంలో మూడు అసమాపకాలు ఒకే ఉపపదమును అనుసరించును. దీని సూచన ఒక గుంపు ప్రజలు మూడు కార్యాలన్నిటినీ కర్తవ్య నిర్వహణ చేయుదురు, మరియు ఆ మూడు వివిధ గుంపులు కాదు. ఇదేంటంటే

> దేనికన్నా ఎక్కువగా మనలను ఏదైతే, సంఘము యొక్క పెద్దలు పిలవబడునో దాని ప్రకారం అలోచింపజేయును. ఇంకా ఎవరికి ఆ మూడు కార్యాలను వదిలిపెట్టాలని ఆలోచన వుంది?[18]

Raymond C. Kelcy "మానవులు ప్రవక్తలగుటకు ఒక బలమైన సారుప్యత" వుండెనని నమ్మెను,[19] అదేమనగా, వచనము 20లో "ప్రవచించిన"వారు. J. W. McGravey మరియు Philip Y. Pendleton, Robertson వలె ఈ వ్యక్తులు పెద్దలు అని నమ్మెను.[20] ఈ తర్వాతి పరిశీలన దాదాపు ఖచ్చితముగా సరియైనది.

అయితే, సంఘము కేవలం ఐదు లేక ఆరు మాసముల వయస్సు కలిగి ఉండడం వలన, అప్పుడే పెద్దవారిని ఎలా కలిగియున్నారు? మనకు నిజముగా ఇక్కడ సమాచారము లేదు. బహుశా మారిన వారిలో కొందరు వారి మార్పునకు ముందే ఆత్మీయంగా పరిణితి చెందినా యూదులైయుండి, మరియు అందువలన క్రీస్తు మెస్సీయ అని మరియు పరిణితి చెందిన క్రైస్తవులుగా మారుటకు సువార్తకు విధేయత చూపుట కొరకు ఒప్పింపబడాలనే ఒకే అవసరం.

ఇక్కడ వివరించబడిన పెద్దల యొక్క పనిని మరియొక సారి చూడుము. ఇది మొదట కష్టతరమైన పనిగా వివరించుట కనబడును. వారు అలసిపోయే వరకు ప్రయాసపడుటకు సిద్ధపడెను. దీనిని అనుసరించిన పదజాలము బహుశా ఆ పనికి వివరణ అయివుండవచ్చు. ఆ మందపై పాక్షికంగా వుండడం, అదేమనగా, ఆచరణాత్మక విషయాలలో నాయకత్వం ఇచ్చుట, మరియు గొర్రెలు ఉండవలసిన రీతిలో ఉండకపోతే ఆ మందను "ఆదేశించి" లేక ప్రేమతో దిద్దుబాటు ఇచ్చుటకు ఆ మందను చూచుట. పౌలు ప్రేమ ఒక వ్యక్తిని దేవుని రాజ్యములో "ప్రయాస"పడుటకు పురికొల్పునని ముందే చెప్పెను (1:3).

నాయకులను మిక్కిలి **ఘనముగా** (ἡγέομαι, *hēgeomai*), ఎంచవలెను, Morris చెప్పిన ప్రకారం, వారు "యే కారణం లేకుండా తొలగించబడకూడదు" అని అర్థము.[21] ఎక్కడైతే ఘనత ఉండునో, వారి విన్నపములు పట్టించుకోకుండా వుండవు.

Williams ప్రకటించాడు:

> **["ఘనతకు"]** క్రియ [ἡγέομαι] *hēgeomai* సాధారణముగా "పరిగణించు" లేక "సూచించు" అని ఆ పదము యొక్క తటస్థ పరిధిలోఅర్థము (cf. 2 థెస్సలొనీకయులు 3:15), కాని క్రియా విశేషణంతో అది మరింత అనుకూలతతో కూడి ఉండును, [ὑπερεκπερισσῶς] *hyperekperissōs* (3:10పై చర్చ చూడుము), మరియు ఆ క్రియా విశేషణంతో, "ప్రేమలో." సంఘ సభ్యులు వారి నాయకులను పరిగణించాలని చెప్పబడెను అందువలన, వారికున్న వ్యక్తిగత లక్షణాలను బట్టి కాదు కాని, వారి పనిని బట్టి, తద్వారా వారి పని మంచిగా వెళ్లి, సంఘములో అయినా లేక సంఘమునకు అనుసంధానముగా అయినా, ఒకవేళ వారు ప్రేమించ బడుచుండెనని భావించేలా వారిని చేయడం.[22]

ఈ "గౌరవము" వారికి ఇవ్వబడలేదు, పౌలు సభ్యులు వారి అధికారులకు

భయపడుట వలన; కాని, **ప్రేమతో** వారికి ఇవ్వబడినది అని చెప్పెను. ఈ ప్రేమ వారికి **వారి పని వలన** వ్యాపించును. అర్హత కలిగిన నాయకుడు తనకున్న అంతటితో రాజ్యమును ముందుకు తీసుకు వెళ్లాలని మరియు సభ్యులు పాపమును విడిచిపెట్టి మరియు ఆత్మీయంగా ఎదుగుటకు పనిచేయాలని ముందుగా యోచించినదే. ఖచ్చితముగా పెద్దలు మాములుగా లేక ప్రాధమికంగా కుడా నిర్ణేతలు కాదు అని దీని నుండి స్పష్టమగును. బదులుగా వారు ప్రేమ కలిగి వారికున్నదంతా సంఘము యొక్క పురోగతికి ఇచ్చి మరియు ఒకరోజు వారు ఈ పనిని ఎంత బాగుగా చేశారనే ఒక లెక్క ఇచ్చే దైవజనులు (హెబ్రీ. 13:17). ఇది ఏ మనుష్యుడైనా ఈ కార్యాలయానికి అతడు ఇలాంటి ఆసక్తిని మరియు సహ క్రైస్తవుల పట్ల ప్రేమను చూపితే తప్ప ఎన్నుకోబడడని మనకు స్పష్టము చేయును (తీతు. 1:8తో పోల్చుము).

**ఒకనితో ఒకడు సమాధానముగా ఉండుడి.** ఈ మందలింపు మీ పైవారికి మిక్కిలి ఘనత నీయుమని చెప్పిన ఆజ్ఞకు చాలా సారూప్యత సంబంధము కలిగివుంది. వారు స్పష్టముగా ఇలా చేయుటలో ఓడిపోయిరి మరియు అది కొన్ని క్లిష్టమైన మరియు అగౌరవమైన పైఖరి వల్ల ఎల్లప్పుడు కలిగే వివాదాలకు కుడా కారణమగును. నిజానికి, ప్రభావితం చేసే నాయకత్వం వారు ఇష్టపడి మరియు సమర్థులైన నాయకులుపై మాత్రమే కాకుండా, ఇష్టపూర్వకముగా అనుసరించేవారిపై కూడా ఆధారపడును. దానికి ఎవరైతే నిజముగా ప్రతి సహోదరునితో, అలాగే నాయకులతో సమాధానము కలిగి యుంటారో అలాంటి సభ్యులు అవసరము (మార్కు 9:50; రోమా. 12:18; 2 కొరింథీ. 13:11). నాయకత్వంతో లేక ఇతరులతో విభేదించినప్పుడు, ఎవరైతే నిజాయితీగా సమాధానముతో జీవించాలని ప్రయత్నిస్తారో వారు తమ నాలుకను కాచుకొని మరియు అతడు విభేదించే సహోదరుని లేక సహోదరుల యొద్దకు వెళ్లును. సాధారణంగా, ఒక అర్థము వచ్చును. ఇంకా, అతడు తన మార్గములో వచ్చే ప్రతి బాహాట విమర్శలకు దూరముగా ఉండును. ప్రతి క్రైస్తవుడు తన శక్తిలో ప్రతి దానిని తాను సభ్యునిగా వున్న సమాజంలో సంధానమును ఇచ్చుటకు చేయవలెను.

**వచనము 14.** పౌలు మరికొన్ని ప్రబోధనలకు వెళ్లునట్లు కనబడును. **సహోదరులారా, మేము మీకు బోధించునది** ["ప్రబోధ"; RSV] **ఏమనగా అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధిచెప్పుడి** లేక సంఘములో "అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధిచెప్పుడి" (NIV). "బుద్ధిచెప్పు" అనేది νουθετέω (*noutheteō*) నుండి వచ్చినది మరియు దాని అర్థము "మందలించు, హెచ్చరించు, ఆదేశించు" (వ. 12 కూడా చూడుము).[23] "అక్రమము"నకు గ్రీకు పదము ἄτακτος (*ataktos*), పౌలు వాడిన సైనికుడి చిత్రము యొద్దకు మరల వెళ్తే (5:8) మరియు ఒక సైనికుడు ఇతర సైనికులు నడుచుచుండగా తాను దూరంగా ఉండడని వర్ణించును. అతడు వెనుకకు పడిపోయి మరియు నడచుటకు ప్రయత్నించడు. George Milligan చూపినట్లు, *ataktos* చాలా తరుచుగా సోమరులకు వాడబడును,[24] మరియు వీరిలో కొంతమంది

థెస్సలొనీకయులతో పాటు ఉన్నారు (2 థెస్స. 3:11).

ఈ పదము యొక్క సాధారణ నిర్వచనము "అక్రమము," కాని, Marshall సరిగ్గా చెప్పెను, " మనసులో అక్రమము ఒక నిర్దిష్ట రకముగా వుండి ఇక్కడ పనిచేయుటకు తిరస్కరించి మరియు పనివారు సాధారణ జీవితమునకు అనుగుణంగా ఉందురు."[25]

కొంతమంది క్రీస్తు రాకడ చాలా సమీపముగా ఉన్నందున వారి సాధారణ పనులను అంటే వారి ఉద్యోగములు, పనిచేయుట నిలిపివేసి మరియు ఇతరులపై ఆధారపడెనని చాలా స్పష్టముగా ముగింపునిచ్చెను. ఈ అలవాటును పౌలు స్పష్టముగా ఖండించెను. క్రైస్తవులు ఎవరంటే వారిని వారు పోషించుకొనుటకు, మరియు ఇతరులకు సహాయపడేందుకు సరిపడా పనిచేసే ప్రజలు (ఎఫెసీ. 4:28 కుడా చూడుము). సోమరితనము చాలా ఇతర చెడుతనములను పుట్టించును, అందువలన పౌలు సంఘమును "హెచ్చరించి" మరియు "మందలించి" లేక దేవుని చిత్తము నుండి దూరముగా మరియు సోమరితనము లోనికి వెళ్లిపోయిన వారితో కోపముగా మాట్లాడి బ్రతిమాలెను. మరలా, ఇది ప్రతి సహోదరునికి ప్రతి ఇతర సహోదరునిపై వున్న బాధ్యతను చూపించును.

అదే మార్గములో, పౌలు వారికి **ధైర్యము చెడినవారిని ధైర్యపరచుడి** అని చెప్పెను. వేర్వేరు అనువాదాల నుండి చూస్తే, ఈ గ్రీకు భాషా ప్రయోగము అనువదించుటకు కష్టముగా ఉండెను, కాని NASB మంచి అనువాదము ఇచ్చినట్లు కనబడును. కొంతమంది "ధైర్యము చెడినవారు," ఎందుకంటే, మనము చూచినట్లు (4:13-18), వారి ప్రియులు మరణించెను మరియు వారు క్రీస్తు రాకడ యొక్క గొప్ప కార్యములలో పాలుపొందరని భయపడెను. పౌలు ఆ సహోదరులను నిరుత్సాహపడిన వారితో పౌలు బోధలు చర్చించి మరియు వారిని "ఆదరించుమని" కోరెను (4:18).

వారు **బలహీనులకు ఊత నియ్యవలెను.** "ఊత" అనేది ἀντέχω (*antechō*) నుండి వచ్చినది మరియు ఒకనిలో లేక ఒకవిషయంలో "బలమైన ఆసక్తి"ని సూచించును.[26] పౌలు ఆత్మీయంగా "బలహీనం"గా ఉన్న వారి గూర్చి మరియు "ఊత" అవసరతలోనున్న వారిని గూర్చి చింతించెను. బలముగా ఎదుగుటకు, వారి యెద్ద వుండి మరియు వారిని జీవిత మార్గములో ప్రోత్సహించే సహోదరులు వారికి అవసరము. బలముగా ఉన్నవారికి బలహీనుల పట్ల స్పష్టమైన బాధ్యత ఉండును (రోమా. 15:1).

వివిధ తరగతుల ప్రజల వైపు తన ప్రబోధనల నుండి తిరిగి, పౌలు సంఘమునకు అంతా కావలసిన విషయమును సూచించెను. అతడు, **అందరియెడల దీర్ఘశాంతము గలవారై** యుండుమని చెప్పెను. అంటే, మృదువుగా, శాంతముతో మరియు ఓర్పుతో "మనుష్యులందరి" యెడల ఉండుము. మన సొంత అహమును తృప్తి పరచుకొనుట కంటే పరిణితి లేని వారికి సహాయము లేక సేవ చేయుట చాలా ప్రాముఖ్యము.

**వచనము 15.** పౌలు **ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండ చూచుకొనవలెనని** చెప్పెను. ఈ బోధ ప్రతిఘటించుటకు సహజముగా వున్న

గుణమును నిషేధించును (రోమా. 12:17 తో పోల్చుము). ఈ బోధకు మరియొక అంశము ఈ వాస్తవము ὁρᾶτε (*horate,* from ὁράω, *horaō*)లో కనబడును, "దానిని చూడుము," అనేది బహువచనము, ఆ గుంపును సంబోధించడం సూచించును. Frame చెప్పెను, "ఆ సమూహము మొత్తముగా ఒక సభ్యుడు ఎవరైతే ఓపిక నశించి మరియు ప్రతిఘటించుటకు సిద్ధపడునో వారి విషయమై బాధ్యత కలిగియుండును."[27]

ఆ సమాజము ఇద్దరు సహోదరులు "అందులో పడి" ఒకరికొకరు కీడునకు కీడు చేసికొనకుండా వుండుటకు నిర్ధారించవలెను. అది జరుగుట ప్రారంభమైనప్పుడు, ప్రతి సహోదరుడు మరియు నాయకుడు అది కొనసాగకుండా "చూడవలెను." ఈ పద్ధతిలో చేయుటకు బదులుగా, క్రైస్తవుడు **ఒకనియెడల ఒకడు మేలైనదానిని అనుసరించి నడచుకొనవలెను.** "మేలైనది" అంటే ఆ క్రియను పొందుకొనే వ్యక్తికి అది లాభదాయకంగా వుండాలి. ఎంత కష్టమైనా, ఎవరైనా మనకు చెడు చేసినప్పుడు, మనము అతనికి మంచి చేసి అతను తన తప్పును తెలుసుకొనేలా "అతని తలపై నిప్పులు కుప్పగా" పోసి సహాయ పడుదుము (రోమా. 12:20; సామెతలు 25:21, 22 చూడండి). ఈ "నిప్పులు" అతనిని వినియోగించుకోవాలనే ఆశతో కాదు కాని, అతని కఠినత్వమును మరియు ఒత్తిడిని కరిగించి అతనిని సిగ్గుపడేలా చేసి "కరిగించుట" కొరకు. క్రైస్తవులు ఎల్లప్పుడు **ప్రజలందరి** పట్ల, క్రైస్తవేతరుల పట్ల కూడా ఇదే మార్గమును పాటించాలి. (పౌలుకు క్రైస్తవేతరుల పట్ల వున్న ఆందోళనను ఈ ఉపమానములో [3:12; 4:12] మరియు గలతీ. 6:10 లో ఆయన ప్రకటనలో గుర్తించుము. అలాగే 1 పేతురు 3:9లో పేతురు ప్రకటనను, మరియు మత్తయి 5:38-41లో యేసు ప్రకటనను పోల్చుము.)

**వచనములు 16-18.** ఒకరి నొకరు ఎలా చూచుకొనాలో వారికి ఆదేశించి, పౌలు జీవితంపై వారి వైఖరి పట్ల మందలించి, అది వారికి **ఎల్లప్పుడు ఉత్సాహముగా** మరియు సంతోషము కలిగించాలని చెప్పెను. దేవుడు మనకు మన గత పాపములనుండి రక్షణ నిచ్చి మరియు పరిశుద్ధాత్మను ఆయన నిత్యము మనలను రక్షించుటకు హామీగా ఇచ్చి ఆశీర్వదించెను (ఎఫెసీ. 1:13, 14; రోమా. 8:32). మన కష్టాలకు బదులుగా, క్రైస్తవులకు ఆనందించుటకు అనేక కారణాలు ఉండును.

నిజమైన క్రైస్తవ ఆనందము దేవునికి సమృద్ధియైన కృతజ్ఞతా అర్పణ ప్రార్థనలతో పొంగిపొర్లాలి. అలాగే, కష్టాల మధ్యలో ఒక నిజ క్రైస్తవుడు తన దేవునితో సంభాషించుట కోరును. అందువలన అతడు **యెడతెగక ప్రార్థించును.** Morris దానిని ఇక్కడ గుర్తించెను, పౌలు "προσεύχεσθε [*proseuchesthe*], అనే పదమును వాడెను, ఏదైతే ఆరాధనను, దేవుని స్వరూపము, వ్యక్తీకరించును, కాని δέομαι [*deomai*], అది ఒకరి అవసరముపై ధ్యాసను త్వరిత పరుచును. προσεύχομαι [*proseuchomai*], అనేది సమగ్రమైన పదము, మరియు ప్రార్థనకు ఇతర పదములను కలుపవచ్చు."[28]

ఖచ్చితముగా క్రైస్తవుడు ఎల్లప్పుడు తన మోకాళ్లపై వుండి లేక తన పెదాలను నిరంతరం కదుపుతూ వుండాలని పౌలు అనలేదు. బదులుగా అతడు ఒక క్రైస్తవుడు ఎల్లప్పుడు దేవుని యొక్క సన్నిధిని మరియు దేవునిపై ఆధారపడుచు అది పరలోకమందున్న తండ్రితో క్రమముగా, ఒక రోజులో అనేక సార్లు మాట్లాడాలనే ఆశ కలిగించాలని కోరెను (రోమా. 12:12; ఎఫెసీ. 6:18; లూకా 18:1 చూడుము).

17వ వచనములో పౌలు మాట్లాడిన ప్రార్థన అన్నిటికంటే **కృతజ్ఞతా స్తుతులు** చెల్లించుట, లేక **ప్రతి విషయంలో**, ఒకడు తనను తాను ఏ పరిస్థితిలో కనుగొన్నా కృతజ్ఞతను వ్యక్తీకరించడం. Morris "ఇక్కడ ఈ వ్యక్తీకరణ, ἐν παντὶ [*en panti*], 'ప్రతిసారి' అని అర్థము కాదు, మరియు, బహుశా, అది πάντοτε [*pantote*] దానినుండి 2 కొరింథీ. 9:8లో వ్యత్యాసముగా కనబడును. అంతేకాకుండా, దాని అర్థము 'ప్రతి విషయములో,' అనగా, 'అన్ని పరిస్థితులలో.'"[29] అదేవిధముగా, పౌలు "ఏ పరిస్థితైనా మరియు ప్రతి పరిస్థితిలో" సంతృప్తిగా ఉండుట నేర్చుకొనియుండెను (ఫిలిప్పీ. 4:12).

పరిస్థితులన్నీ సరియైన మార్గములో వెళ్తున్నప్పుడు మనము దేవునికి మన కృతజ్ఞతను వ్యక్తీకరించవలెను (2:13), కాని మన శ్రమలలో కుడా ఆయనకు కృతజ్ఞత చెల్లించాలి, ఎందుకంటే "విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించును" (యాకోబు 1:3). **ఈలాగు చేయుట మీ విషయములో దేవుని చిత్తము**, లేక ఆయన మిమ్మును చేయమని కోరినది. ఈ ప్రకటన బహుశా కేవలం "కృతజ్ఞత చెల్లించుట"కే కాదు కాని "ఎల్లప్పుడు సంతోషము"గా వుండి మరియు "యెడతెగక ప్రార్థించాలి" అని కూడా సూచిస్తుంది. ఈ విధమైన జీవితము మరియు వైఖరి మనము **క్రీస్తు యేసు** విధానములో స్పందించాలని, అదేమనగా, ఆయన శరీరంలో (రోమా. 6:3, 4; ఎఫెసీ. 1:22, 23), ఆయన కుటుంబములో ఒక భాగముగా ఉండాలని ఆయన కోరుచుండెను. మనము లోలోపల కృతజ్ఞతగా వుంటే సరిపోదు. మనము ఆ భావమును వ్యక్తీకరించాలని ఆయన కోరుచున్నాడు.

**వచనము 19-21.** ఈ వచనము ఇక్కడ **పరిశుద్ధాత్మ**, దైవత్వములోని మూడవ వ్యక్తి అని, ఎవరైతే దేవునికి విధేయత చూపిన సమయంలో ఆయనకు విధేయత చూపునో ఆ వ్యక్తుల హృదయాలలోనికి వచ్చును (అపొ. 5:32). పౌలు మనలోని ఆత్మను అగ్నితో జతచేసెను, ఈ చిత్రము మరి ఎక్కడా ఆత్మకు ఉపయోగించబడలేదు (అపొ. 2:3; 2 తిమోతి 1:6 చూడుము), మరియు ఆయన మనకు ఆత్మ యొక్క అగ్ని **ఆర్పకుడి**, లేక "తీసివేయకుడి" (NIV) అని చెప్పుచుండెను. "ఆర్పు" అనే పదము సాధారణముగా జ్వాలలను ఆర్పుటకు వాడును (మత్తయి 25:8; మార్కు 9:48 చూడుము).

Robertson "ఆర్పు" అనే పదము (σβέννυμι, *sbennumi*)పై వ్యాఖ్యానిస్తూ, "ఇప్పుడు అత్యవసరమైన అర్థము అది చేయడం ఆపడం లేక చేసే అలవాటు లేకుండా ఉండడం."[30]

"ఆత్మను ఆర్పకుడి" అనగా అర్థమేమిటి? McGarvey, Pendleton, Morris, మరియు ఇతరులు పౌలు బహుశా ఆత్మ యొక్క క్రియ మనలో విశాలముగా వుండాలని మాట్లాడుతున్నట్లు నమ్మెను. అదేమనగా, మనము క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది మరియు కుమారులుగా మారినప్పుడు (రోమా. 6:3, 4; గలతీ. 4:6, 7), మన విధేయతను బట్టి ఆశ్చర్యము కాని ఆత్మ కొలతను క్రైస్తవులందరికి ఇచ్చుటను సూచించు ను (అపొ. 5:32). అందువలన, పనిచేయుట లేక ఆత్మ వలన తేబడిన బోధలకు విరుద్ధంగా, ఏదైనా అనైతికత, కోపం, సోమరిగా తిరుగుతూ వుంటే (యోహాను 16:13) క్రైస్తవుని లోపల నివసించు ఆత్మ "బయటకు తీసివేయబడి" లేక "ఆర్పబడును" అనే భావన. పౌలు ఈ ప్రకరణములో ఆత్మ యొక్క ఆశ్చర్య కార్యాలను సూచించుచున్నట్లు కనబడినా, వాక్యమునకు విరుద్ధమైన ఏ జీవన శైలియైనా అది మన జీవితములలో నుండి ఆత్మను "బయటకు తీసివేసి" లేక "ఆర్పి"నట్లు.

Kelcy, Milligan, మరియు ఇతరులు పౌలు ఇక్కడ ఈ ప్రకరణములో అద్భుత ఫలాలు అనగా భాషలలో మాట్లాడుట, స్వస్థత వరాలు మరియు ఇతర అద్భుతాలు (1 కొరింథీ. 12:28), ఎవరికైతే ఆత్మచే కేవలం నిర్దిష్ట వ్యక్తులకు మొదటి శతాబ్దంలో ఇవ్వబడినవో వారి గూర్చి మాట్లాడు చున్నాడని ఆలోచించెను (1 కొరింథీ. 12:29 చూడుము). అగ్నిపై ఇసుక పోసినట్లుగా, థెస్సలొనీకయలో ఉన్నవారిపై పౌలు చేతులుంచగా వారు ఆ వరాలను వాడుటకన్నా ఆ జ్వాలలతో ఊపిరాడని ఆశ్చర్యమైన వరాలు పొందుకున్నారు (అపొ. 8:18తో పోల్చుము). ఈ దృశ్యము, చాలా అవకాశమున్న అనువాదముగా కనబడుతూ, 20వ వచనములో మంచిగా సరియైనదిగా ఉండెను. ఒకవేళ అది సరియైన అనువాదము అయితే, మనము పరిశుద్ధాత్మను "బయటకు తీసివేసి" అనే భావనను విధముగా ఈ రోజు చెప్పలేము ఎందుకంటే మనకు అపొస్తలుల చేతి నుండి వచ్చిన అద్భుత శక్తులు మనకు లేవు.

19వ వచనములో సాధారణ మందలింపు నుండి, పౌలు ఆగి ప్రవచనము యొక్క వరము గూర్చి ప్రత్యేకముగా మాట్లాడుచుండెను. ఎఫెసీ 4:11లో పౌలు, "ఆయన కొందరిని అపొస్తలులగాను, కొందరిని ప్రవక్తలగాను . . ." అని వ్రాసెను. మొదటి శతాబ్దపు సంఘములో, మొదటిగా అపొస్తలులు దేవుని చిత్తమును బహిర్గతము చేసిరి, కాని ప్రవక్తలు కూడా "ప్రత్యక్షతలు" పొందుకొని (1 కొరింథీ. 14:29-32, మరిముఖ్యముగా వ. 30), అపొస్తలులు ముందే చెప్పినదానిని విశదీకరించి అన్వయించారని సాధ్యమైన భావన. ఏదేమైనా, క్రీస్తు ప్రభావితం చేసే ఈ వ్యక్తులకు ఇచ్చిన వరములను బట్టి వారిద్వారా దేవుడు మాట్లాడెను. అందువలన, వారి **ప్రవచాత్మకమైన ప్రకటనలను నిర్లక్ష్యము** చేయకుడి, అక్షరాలా "దానినుండి ఏమి చేయకుండా."

"ప్రవచాత్మకమైన పలుకులు" అనేది προφητεία (*prophēteia*) నుండి వచ్చి థెస్సలొనీకయలో కొంతమంది "అలక్ష్యము" చేయబడెను. Bruce చెప్పెను, "థెస్సలొనీకయలో, తర్వాత కొరింథీ వద్ద, ప్రవచనము కంటే ఆకర్షనీయమైన వరాలు

ఉండెననే ధోరణి వుండి ఉండవచ్చు."[31] Morris ఇంకా ప్రవక్తలుగా గుర్తించబడని క్రైస్తవులు, ఆ "ప్రకటనలు" ఇవ్వబడినా, అందువలన అవి దేవుని నుండి వచ్చినా, వాటిని తిరస్కరించే ధోరణి వుందని ఆలోచించెను.[32] ఈ అనువాదము అనుమానముగా ఉండెను.

ఈ ప్రవచనాలను తిరస్కరించడం వాటిని బయలుపరచిన దేవుని తిరస్కరించడమే. పౌలు చెప్పిన ప్రకారం, ఈ "ప్రవచనాలు" (ఇవి సాధారణముగా ప్రస్తుత మరియు అరుదుగా భవిష్యత్తులో జరిగే బోధలు; అపొ. 11:27, 28 చదువుము) భాషల వంటి వరాలకన్నా అత్యధిక ప్రాముఖ్యత కలిగి, గరిష్ట ప్రాముఖ్యతతో చూడవలెను. పౌలు వ్రాసెను, "ఆత్మ సంబంధమైన వరములను ఆసక్తితో ఆపేక్షించుడి; విశేషముగా మీరు ప్రవచనవరము ఆపేక్షించుడి" (1 కొరింథీ. 14:1). అప్పుడే అతడు చెప్పెను "ప్రవచించువాడు సంఘమునకు క్షేమాభివృద్ధి కలుగజేయును . . . భాషలతో మాటలాడు వానికంటే ప్రవచించువాడే శ్రేష్ఠుడు" (1 కొరింథీ. 14:4, 5).

ఇదెలా వుందంటే థెస్సలొనీకయ సంఘమునకు నైతిక ఖండన (4:1 పై చర్చ చూడుము) మరియు క్రీస్తు రెండవ రాకడ గూర్చి తప్పుడు ఆలోచనలు (4:13-5:11) ప్రబలంగా ఉండెను ఎందుకంటే వారు వారి ప్రవక్తలకు వినుటలో విఫలమయ్యి, వారిపట్ల ధిక్కారముగా ఉండెను. పౌలు ఇది సరియైనది కాదు అని చెప్పెను. వారు అసత్య ప్రవక్తలతో విచారించడం వలన మరియు ఆ విచారణలు ప్రవక్తలందరినీ అనుమానించేలా చేసే అవకాశం వుంది.

మనము ముందే చూసినట్లుగా, మనకు అలాంటి ప్రభావితం చేసే "ప్రవక్తలు" ఈరోజు సంఘములో లేకపోయినా, దేవుని వాక్యమును బోధించే పని అప్పగింపబడిన దైవజనులు లేక సువార్తికులు మనకు ఉండెను. మనము సువార్తికుడు చెప్పినది దేవుని ప్రత్యక్షతకు సరిపడదని రుజువు చేయకగితే తప్ప, దానిని మనము "అలక్ష్యము" చేయకూడదు. ఆలాంటి బోధలను అంగీకరించుటకు మనకు గొప్ప బాధ్యత ఉండెను.

మరలా, ఈ థెస్సలొనీకయ క్రైస్తవులకు వారిని మోసగించిన అబద్ధ ప్రవక్తలతో కొన్ని ప్రతికూల అనుభవాలు ఉన్నాయి. 1 యోహాను 4:1లో, యోహాను పాఠకులను బ్రతిమిలాడుచు "అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి." 2 థెస్సలొనీకయులు 2:1-3, పౌలు అలాంటి మోసముల గురించి వారించెను. ఒకవేళ వారు అంత మోసపోతే, ఆ మోసము బహుశా మరల "దహించబడను" అనే భయముతో ఆ అద్భుత వరాలను పేర్కొన్న వారందరూ తిరస్కరించే అవకాశము వుంది. ఇది వారు "ప్రవచనాలు" అన్నిటిని మోసముగా మొగ్గు చూపడానికి ఇది మంచి కారణం. పౌలు అది సరియైనది కాదని చెప్పెను. అంతే కాకుండా, అతడు వారు **సమస్తమును పరీక్షించి**, లేక "అన్ని నిరూపించి" (KJV),

మరియు కేవలం కీడును విస్మరించి **మేలైనదానిని** చేపట్టుడి. Bruce ఇక్కడ πάντα (*panta*) అనేది "నపుంసక బహువచనమే కాకుండా నామవాచకముల ద్వితీయ విభక్తి ఏకవచనము" మరియు అందువలన "ప్రతి వ్యక్తి"కి కాదు కాని "ప్రతి విషయము"నకు అన్వయించవలెను.[33]

థెస్సలొనీకయులు విపరీతముగా వెళ్లకుండా, వారి మనస్సు జ్ఞానేంద్రియములు వాడి అసత్య మరియు నిజమైన ప్రవక్తలకు మధ్య తేడాను నేర్చుకోవలసిన అవసరం ఉంది. స్పష్టంగా, వారు పౌలు ద్వారా జరిగిన అద్భుతాలను చూసి మరియు ఆ సత్యమును వినుట వలన మరియు క్రీస్తు రెండవ రాకడపై ఆయన బోధలు మరియు ఇతర విషయాలు ఏవైతే సత్యమో, వాటికి విరుద్ధమైనది అసత్యము మరియు అది విస్మరించవలెను. దానికి తోడు, దాని బేధం గుర్తించి సత్యమో లేక అసత్యమో తెలుసుకొనేలా సహాయపడే ఒక ఆద్భుతమైన వరము ఉంది (1 కొరింథీ. 12:10; 14:29). పౌలు దానిని వాడమని కూడా సలహా ఇచ్చివుండవచ్చు. ఈ వ్యత్యాసం కనుగొన్నప్పుడు, వారు మేలైన దానిని చేపట్టాలి. అదేమనగా, దానిని హత్తుకొని, దానిని అనుసరించి, మరియు ఇతరులకు దానిని బోధించాలి.

ఈరోజు మనకు పరిశుద్ధాత్మ యొక్క అద్భుత వరాలు ఏమి లేవు, ఎందుకంటే అవి అపొస్తలుల చేతుల మీదుగా ఇవ్వబడును (అపొ. 8:17, 18) మరియు ఆ అపొస్తలులు ఇప్పుడు మరణించారు. అయితే, "[పౌలు] మాటలు చాలా సాధారణ వాడుక, మరియు అవి ఏదో కేవలం ఆత్మీయ ఫలాల హక్కుదారులకే కాదు, కాని అవి అన్ని రకాల విషయాలకు వర్తిస్తుంది."[34] మరియొక మాటలో, క్రైస్తవునికి "సమస్తమును" దేవుని ప్రామాణికము, ఆయన దైవిక చిత్తము చేత పరీక్షించడం నిరంతర పని.

**వచనము 22.** ఇది కొన్ని KJV అనువాదము కారణంగా ముగించబడి, "ప్రతివిధమైన కీడునకు దూరముగా ఉండుడి," ఇక్కడ పౌలు కీడు మాత్రమే కాకుండా, కీడుగా కనబడే ప్రతీది కూడా ఖండించెను. ఈ భావన లేఖనములో మరెక్కడా బోధించబడలేదు (2 కొరింథీ. 8:19-21), కాని ఇక్కడ అది పౌలు ఆలోచన కాదు.

Henry Alford సూచించినట్లుగా, KJV ఇక్కడ సరియైన అనువాదము కాదు. ఆ ఆలోచన "ప్రతివిధమైన కీడు నివారించుము." Alford చెప్పెను, "ఈ మాటలు . . . *'ప్రతివిధమైన కీడునకును దూరముగా ఉండుడి'* అనే దానికి అన్వయించడానికి ఏ అవకాశం లేదు. (1) εἶδος [*eidos*, అర్థము 'నుండి'] ఈ భావనలో '*అగుపడుట*' అనే ఎన్నడు ప్రాముఖ్యత లేదు: (2) ఈ వాక్యం యొక్క ఇద్దరు వ్యక్తులు తార్కికంగా అనుగుణ్యమై ఉండరు . . ."[35] Robertson కుడా అంగీకరించెను.[36]

ఈ వచనము వెనుక వున్నది మనము ముందుగా 21వ వచనములో చూసాము, "సమస్తమును పరీక్షించుము. మేలైనదానిని చేపట్టుము" (NIV). ఇక్కడ, పౌలు **ప్రతి విధమైన కీడునకును దూరముగా ఉండుము** అని కూడా కలిపెను. "కీడు" అనగా దేవుని వాక్య పరీక్షలో సఫలమవ్వనిది; మొదటిగా అబద్ధ ప్రవచనము

(మత్తయి 7:15), మరియు తర్వాత దానికి పొడిగింపుగా, ప్రతి ఇతర అబద్ధ క్రియ మరియు భావన.

ఆ దినములో, వారు విస్మరించవలసిన కీడునకు జతచేయబడినవి "జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి" (గలతీ. 5:19-21; NIV).

నిజమైన క్రైస్తవుడు దూరముగా ఉండవలసిన కీడు ఈరోజు పౌలు గలతీయులకు చెప్పిన ఆ కీడును అధిగమించినది. జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు, మత్తతలు, అల్లరితో కూడిన ఆటపాటలు మొదలైనవి ఇంకా సాధారణముగా జరుగుచున్నవి, మరియు మనము కూడా, వాటినుండి దూరంగా ఉండాలి. దానికితోడు, స్వలింగ లైంగికత, మత్తు, మరియు అశ్లీలత, ఇతరులతో పాటు, ఈ జాబితాకు ఈరోజు కలుపవలెను. ఇవన్నియు "కీడు" అయివున్నవి ఎందుకంటే అవి దేవుని వాక్య "పరీక్ష"లో సఫలమవ్వలేదు.

ఇక్కడ విసర్జించుము అని అనువదించబడిన పదము ἀπέχω (*apechō*), ఇది క్రైస్తవుడు మరియు అబద్ధమైన ప్రతిదానికి మధ్య ఉండవలసిన దూరమును ఉద్ఘాటించు బలమైన పదమైయున్నది. నిజమైన క్రైస్తవుడు దుష్టత్వమును సహించలేడు. వాస్తవానికి, "వీటినిగూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను" (గలతీ. 5:21) అని పౌలు సెలవిచ్చాడు.

## ముగింపు విషయములు (5:23-28)

**23సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక. మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసు క్రీస్తు రాకడయందు నిందా రహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక. 24మిమ్మును పిలుచువాడు నమ్మకమైనవాడు గనుక ఆలాగు చేయును. 25సహోదరులారా, మాకొరకు ప్రార్థనచేయుడి. 26పవిత్రమైన ముద్దుపెట్టుకొని సహోదరులందరికిని వందనములు చేయుడి. 27సహోదరులందరికిని యీ పత్రిక చదివి వినిపింపవలెనని ప్రభువుపేర మీకు ఆనబెట్టుచున్నాను. 28మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండును గాక.**

**వచనము 23.** పౌలు థెస్సలొనీకయుల చివరి రక్షణ కొరకు ఒక అందమైన ప్రార్థనను సూత్రప్రాయముగా చేసెను. అతడు నిర్దిష్ట విషయాలను చేయమని (కీడునకు దూరముగా వుండటం అలాంటివి) థెస్సలొనీకయులను బ్రతిమిలాడుచుండెను. ఇక్కడ అతడు శక్తికి నిజమైన ఆధారము దేవుడేనని

సూచించెను, అందువలన పౌలు ఆయనకు థెస్సలొనీకయుల పక్షముగా ప్రార్థన చేసెను. అలాచేయుట వలన, అతడు ఆయనను **సమాధానకర్తయైన దేవుడు** అని పిలచెను. అతడు "సమాధానకర్తయైన దేవుడు" అని కూడా పిలువబడెను (రోమా. 15:33; 2 కొరింథీ. 13:11 చూడుము).

12 నుండి 22 వచనముల వరకు ఏదో ఒక సూచన ఖచ్చితముగా ఉండును, అక్కడ అతడు వారిని వారి పైవారిని ప్రేమించి మరియు గౌరవించాలని మరియు "ఒకనితో ఒకడు సమాధానముగా ఉండుడి" అని బతిమాలెను (వ. 13). ఇక్కడ అతడు వారికి దేవుడు ఒక "సమాధానకర్త దేవుడు," లేక అతడు సమాధాన వైఖరిచే వర్ణింపబడి, మానవుడు ఆయన శత్రువుగావున్న మరియు అన్యాయముగా సృష్టికర్తను నిందించుచున్నాఆయన మనకొరకు తానే వెదుకుచు వచ్చెను (రోమా. 5:8). రెండవ కొరింథీ 5:19 "క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుట"ను గూర్చి మాట్లాడును. అతడు క్రైస్తవులకు తనను తానే లోపరచుకొనినందున, అతడు మనము కూడా అదే లోపరచుకొనే వైఖరి ఒకరిపట్ల ఒకరు కలిగియుండాలని కోరెను. ఒకవేళ అతడు లోపరచుకొనిన ఉదాహరణను మనము అనుసరిస్తే, మనము మనమధ్య మరియు ఇతర మనుష్యుల మధ్య వున్నా ఒత్తిడిని అంతా తొలగించుకొని "మనుష్యులందరితో సమాధానముగా ఉండుటకు" ప్రయత్నిస్తాము (రోమా. 12:18).

పౌలు ప్రార్థన "సమాధానకర్తయైన దేవుడు" థెస్సలొనీకయులను **పరిశుద్ధ** (ἁγιάζω, *hagiazō*) పరచవలెను. ఒక ప్రత్యేకమైన సేవకు లేక వుద్దేశ్యము కొరకు లేక "పరిశుద్ధతకు సరిపడనిది తొలగించుటకు"[37] "పరిశుద్ధపరచు" "వేరుగా ఉంచుట." క్రైస్తవులు వారు మారినప్పుడే పరిశుద్ధపరచబడుట మొదలగును (1 కొరింథీ, 6:11; 1:2), కాని ఆ ప్రక్రియ మనము ఉన్నత స్థానాలకు పరిణితి చెందుతుండగా మన జీవితమంతా (4:3) కొనసాగును. పౌలు ప్రార్థన ఈ పరిశుద్ధపరచే ప్రక్రియ కొనసాగి, వారు **సంపూర్ణముగా** పరిశుద్ధపరచబడాలని. కేవలం ఈ మార్గములోనే క్రీస్తు రెండవ రాకడలో ఒకరి రక్షణకు హామీ ఇవ్వబడును.

థెస్సలొనీకయులు "పరిపూర్ణంగా" పరిశుద్ధపరచబడాలని ప్రార్థిస్తూ, పౌలు తన ప్రార్థన యొక్క పదములను మార్చాడు: అతడు వారిని **నిందారహితముగాను**, లేక సరియైన ఆరోపణలన్నిటి పైనా, మరియు అందువలన వారి ఆత్మ, ప్రాణము, మరియు శరీరము అంతా న్యాయముగా ప్రకటింపబడును. గ్రీకులు మానవుని మూడు భాగములుగా విభజించారు: **ఆత్మ** - మానవుని విభిన్న అమర భాగము, ఇది దేవునికి దగ్గరగా ఉండునది; **ప్రాణము**-తన అభిరుచులను కలిగివున్న దిగువ జంతు గుణము; మరియు **శరీరము**. ఇక్కడ పౌలు ఆ ఆలోచనతో ఏకీభవిస్తున్నట్లు లేదు. Morris, "పౌలు ఈ సమయంలో మానవ రాజ్యాంగ గుణమునకు వివరణ ఇవ్వడం లేదు, కాని ప్రార్థనలో నిమగ్నమై ఉండుము. మానవుడు సంపూర్ణముగా, మరియు ఏదో కొద్ది భాగము కలిగియుండటం కాదు అనే దాన్ని సమర్థిస్తూ ఒక చిత్రమును

వాడుచుండెను."[38]

ప్రధానంగా, పౌలుకు, ఒక కృశించు "బాహ్య పురుషుడు" మరియు ఒక "ఆంతర్య పురుషుడు," ఒక క్రైస్తవుని విషయంలో, "దినదినము నూతనపరచబడుచున్నాడు" (2 కొరింథీ. 4:16). అందువలన, అతడు మానవుని భాగములు (ఆత్మ, ప్రాణము, శరీరము) వివరించడానికి వాడిన ప్రతీది ఒకే విధముగా ఉండెను ఎందుకంటే తన కోరికను వర్ణించడానికి ఒక క్రైస్తవుని సంపూర్ణత "నిందారహితముగా" లేక ఆక్షేపణలన్నిటికీపైన ఉండాలని అనుకొనెను. దీనిని మార్కు 12:30, 31తో పోల్చుము, "హృదయము," "ఆత్మ," "వివేచన," మరియు "బలము" మధ్య ఉన్న వ్యత్యాసము స్పష్టము చేసాడు అనే అనుమానము ఉంది. యేసు వీటన్నిటిని కేవలం సంపూర్ణత ప్రాధాన్యతను చెప్పడం కొరకు వాడెను.

పౌలు వారి సంపూర్ణ పరిశుద్ధత, లేక నిందారహితము గూర్చి చేసిన ప్రార్థన తాను ముందుగా చర్చించిన యేసు క్రీస్తు రాకడపై కేంద్రీకరించబడింది (4:13-5:11) - **ప్రభువైన యేసు క్రీస్తు వచ్చు** ఆ గడియ వరకు. ఆయన రెండవ రాకడలో ఆయన మృతులను పిలచును, పరిశుద్ధులకు న్యాయముతీర్చి, మరియు దుర్మార్గులను ఖండించును (యోహాను 5:25-29). పౌలు ప్రార్థన థెస్సలొనీకయులు యేసు యొక్క కుడిపార్శ్వమున నీతుమంతులలో ఒకరుగా ఉండాలని (మత్తయి 25:33) మరియు పరలోకమునకు ఆహ్వానింపబడాలని చేసెను.

పౌలు ఆయనను ఆప్యాయంగా "మన ప్రభువైన యేసు క్రీస్తు" అని పిలచెను. ఒక భావములో, "మన ప్రభువు"గా ఉండటం ఆయన వచ్చు దినమున గొప్ప నిరీక్షణ ఇచ్చును, ఆ దినము కొంతమందికి ఉగ్రత దినమువలె ఉండును (5:9), కాని క్రైస్తవులకు అది గొప్ప "విమోచన దినము" (ఎఫెసీ. 4:30). ఈ ఆలోచన ఈ పత్రికలో పౌలు యొక్క ఆలోచనను సమకూర్చును: మార్పుచెందిన ఈ థెస్సలొనీకయులు క్రీస్తు యొక్క రెండవ రాకడలో "నిందారహితము" గా ఉండవలెనని.

**వచనము 24.** ముందు వచనములో, పౌలు తన ప్రార్థనను వ్యక్తపరుస్తూ దేవుడు ప్రతి థెస్సలొనీకయ క్రైస్తవులు యేసు తిరిగి వచ్చినప్పుడు తీర్పులో నమ్మకముగా మరియు "నిందారహితముగా" కనబడవలెనని చెప్పెను. పౌలు దేవుడు అలా చూచుటకు తన పని తాను చేయునని చెప్పెను. అతడు ప్రారంభించి ఇలా చెప్పెను దేవుడు **మిమ్మును పిలచినవాడు.** ఇదే విధమైన వ్యక్తీకరణ 2:12లో కనుగొందుము, అక్కడ పౌలు, "తన రాజ్యమునకును మహిమకును మిమ్మును పిలచుచున్న దేవుడు" అని వ్రాసెను. దేవుడు ఎలా పిలచును? పౌలు విషయంలో జరిగినట్లు (అపొ. 9) ఆయన ప్రతి ఒక్కరిని దర్శనములో నేరుగా పరలోకము నుండి పిలచునా? కాదు. పౌలు థెస్సలొనీకయులకు వ్రాసిన రెండవ పత్రికలో, అతడు చెప్పెను, "ఆయన మా సువార్త వలన మిమ్మును పిలచెను" (2 థెస్స. 2:14). అందువలన, వారి "పిలుపుకు" మరియు మనకు, ఒకరు సువార్త విన్న సమయము. ఒకరు ఈరోజు బోధించబడిన సువార్త వినినప్పుడు, అతడు పరోక్షముగా దేవుని దగ్గరకు రమ్మని

మరియు ఆయనను సేవించమని మరియు విధేయతతో పాపముల నుండి విముక్తి కొరకు హక్కు కోరడము.

ఇక్కడ పౌలు ఉద్ఘాటన దేవుడు మనలను ఆయన యుక్తితో మరియు అప్పుడు చంచల మనస్సుతో దానిగూర్చి మర్చిపోవడానికి “పిలువలేదు.” ఆయన కేవలం “పిలవడం” మాత్రమే కాదు, ఆయన దానిగుండా అనుసరించును. **ఆయన ఆలాగు చేయును.** ఆయన క్రియ చేయును. ఆయన తన వాగ్దానమును నేరవేర్చును. బిలాము సంఖ్యా. 23:19లో చెప్పినట్లుగా, “దేవుడు అబద్ధమాడుటకు ఆయన మానవుడు కాడు, పశ్చాత్తాపపడుటకు ఆయన నరపుత్రుడు కాడు, ఆయన చెప్పి చేయకుండునా? ఆయన మాట ఇచ్చి స్థాపింపకుండునా?” ఇక్కడ ఈ జవాబు స్పష్టముగా అర్థమగును. కాదు. దేవుడు పరిపూర్ణము చేయకుండా వాగ్దానము చేయడు. పౌలు ఇక్కడ చెప్పినట్లు, ఆయన **నమ్మకమైనవాడు** గనుక, ఆయన ఆలాగు చేయును.

దేవుడు “నమ్మకమైనవాడు” అనే ధృవీకరణ లేఖనములలో అనేకసార్లు కనబడును.[39] దేవుని హృదయము విశ్వాసము లేక నమ్మకముతో నిండియున్నదని అర్థమా? కాదు, దాని అర్థము, బదులుగా, నీవు ఆయన తన వాగ్దానము నెరవేర్చుటకు ఆయనపై ఆధారపడుము. “నమ్మకము” అనేది గ్రీకు పదమైన πιστός (*pistos*), నుండి తీయబడినది మరియు దాని అర్థము “పిలచినవాడు కొనసాగించును (ఫిలిప్పీ. 1:6).”[40] ఆయన ఏమి చెప్పినను ఆయన దానికొరకు నిలచును, మరియు ఆయన దానిని కొనసాగించును. ఇది పౌలు తన దేవునిలో చేసిన విశ్వాస ప్రార్థన ఆయనకు అనేకసార్లు సహాయపడెనని అతడు ఇలాగు చెప్పెను, “నేను నమ్మినవాని ఎరుగుదును గనుక సిగ్గుపడను; నేను ఆయనకు అప్పగించినదానిని రాబోవుచున్న ఆ దినమువరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ముకొనుచున్నాను” (2 తిమోతి. 1:12). పౌలు యొక్క విశ్వాసం ఆయన దేవుని గుణములో ఉన్నది. దేవుడు వ్యక్తిగతంగా తన కొరకు మరియు థెస్సలొనీకయ క్రైస్తవులకు “ఆలాగు చేయునని,” తీర్పు దినము వరకు వారిని “నిందారహితము” గా ఉంచునని పౌలుకు తెలియును. నమ్మకమైన క్రైస్తవులందరికి ఎంత ఆదరణ కలిగించు ఆలోచన!

అయినప్పటికీ, మన దేవుడు ఒకవేళ ఆయన మనలను చేయమన్నది చేస్తే మనలను పరిపూర్ణముగా పరిశుద్ధపరచి మరియు ఆ చివరి దినము వరకు కొనసాగించును. ఆయన మనకు నమ్మకముగా ఉన్న రీతిలో, మనము కూడా మన విశ్వాస వాగ్దానమును ఆయనపట్ల ఉంచుకొనవలెను. యూదా చెప్పినట్లు, మనము, “దేవుని ప్రేమలో మనలను మనము నిలచునట్లు కాచుకొని” (యూదా 21). యుండవలెను. పేతురు మరల జ్ఞప్తికి తెస్తూ “విశ్వాసము ద్వారా” మనము “కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగా ఉన్న రక్షణ . . . దేవుని శక్తి చేత కాపాడబడుచున్నాము” (1 పేతురు 1:5), కాని ఒకవేళ మనము “ఓడ బద్దలైపోయిన” వారివలె మన విశ్వాసము వుంటే (పౌలు చెప్పినట్లు కొందరు చేసిరి;

1 తిమోతి 1:19), అప్పుడు దేవుడు మన సహకారము లేకుండా మనలను నిందారహితముగా ఉంచలేడు. మనము కూడా ఆయన "నమ్మకముగా" ఉన్నట్లు నమ్మకముగా ఉండవలెను. ఆయన భాగము వరకు, పౌలు దిగులుపడవద్దు, "ఆయన ఆలాగు చేయును" అని చెప్పెను. మనము మన భాగమును ఆదరిస్తే, అప్పుడు:

> దేవునిచేత ఏర్పరచబడిన వారిమీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే; శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే; అంతేకాదు, మృతులలోనుండి లేచినవాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనము కూడా చేయువాడును ఆయనే. క్రీస్తు ప్రేమనుంది మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను బాధయైనను హింసయైనను కరవైనను వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను ఖడ్గమైనను మనలను ఎడబాపునా? . . . అయినను మనలను ప్రేమించినవాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము (రోమా. 8:33-37).

అయినను, మన దేవుడు నమ్మదగినవాడు, మరియు మనము నమ్మకముగా ఉన్నట్లయితే, మనకు ఆ రోజు ఆయన విజయము అనుగ్రహించును.

**వచనము 25**. పౌలు థెస్సలొనీకయ సహోదరులను తన కొరకు మరియు తన సహపనివారి కొరకు **ప్రార్థన** చేయుమని అడిగెను. అతడు తరచుగా అటువంటి విన్నపములను చేసెను (2 థెస్స. 3:1; కొలస్సి. 4:3; ఎఫెసీ. 6:19). రోమా 15:30లో అతడు, "మీరు నాకొరకు దేవునికి చేయు ప్రార్థనలయందు నాతో కలిసి పోరాడవలెనని, మన ప్రభువైన యేసుక్రీస్తును బట్టియు, ఆత్మవలన ప్రేమను బట్టియు మిమ్మును బతిమాలుకొను చున్నాను." 2 కొరింథీ 1:11లో, అతడు కొరింథీయులను "ప్రార్థన ద్వారా తనకు వారిని సహాయపడమని" చెప్పెను.

"ప్రార్థన" అనేది προσεύχομαι (*proseuchomai*), నుండి తీయబడి మరియు దాని రూపము ప్రస్తుత అవసరం (వ. 17 పై చర్చ చూడుము). వర్తమాన కాలం కొంత కాలం పాటు నిరంతరం సాగే క్రియ యొక్క అవకాశాలను సూచించును. మరియొక మాటలలో పౌలు చెప్పియుండవచ్చు, "మాకొరకు ప్రార్థనను కొనసాగించుడి." Morris పౌలు వారిని "ఎడతెగక ప్రార్థన (నిరంతర కాలం)" చేయుమని విన్నపము చేసెనని సూచించెను.[41]

మనము పౌలు గూర్చి ఆలోచించినప్పుడు, అతడు చాలా బలవంతుడని మరియు స్వీయ చిత్తముతో సమస్యలు లేని, లేక అతనికి ఇతరుల ప్రార్థనలు అవసరంలేదని చాలాసార్లు మనము నమ్ముతాము, కాని ఈ భావన తప్పు. పౌలు ఖచ్చితముగా తన గూర్చి తాను ఆ విధముగా ఆలోచించు కొనలేదు. 1 కొరింథీ. 9:27లో, అతడు బాహాటముగా తన శరీరము గూర్చి మరియు ఇతరులకు బోధించిన తర్వాత దానిని బానిసగా చేసి, బహుమానము పొందుటకు అర్హత కోల్పోకుండా ఉండుటకు ఒప్పుకోలుచేసెను. 2 కొరింథీ. 7:8లో, అతడు ఒక నిర్దిష్ట సమయంలో కొరింథీయులపై చాలా కఠినంగా ఉండెనని భయపడుట ప్రదర్శించెను. అతడు వారి

కష్టములను ఒక సరియైన మార్గములో నిర్వహించాడా అని అనుమానముగా ఉండెను. అతనికి తన వ్యక్తిగత శోధనలను ఎదుర్కొనుటకు అలాగే ప్రభువు పని చేయుటకు వారి ప్రార్ధనలు అవసరం. William Barclay చెప్పెను:

> పరిశుద్ధులందరిలో గొప్ప పరిశుద్ధుడు అత్యంత వినయపూర్వకమైన క్రైస్తవుని ప్రార్ధనల వలన బలము పొందుట అది ఒక ఆశ్చర్యమైన విషయము. ఒకప్పుడు ఒక గొప్ప రాజ్యాధిపతి, తన దేశము ఇవ్వగలిగిన అపూర్వ కార్యాలయమునకు ఎన్నుకోబడి, ఇద్దరు స్నేహితులు శుభాకాంక్షలు తెలుపగా మరియు అతడు త్వరితముగా జవాబిస్తూ, "మీ శుభాకాంక్షలు నాకివ్వకండి; మీ ప్రార్ధనలు ఇవ్వండి." అని అడిగెను. పౌలుకు, ప్రార్ధన అనేది అతడు ఇతరుల గూర్చి మరియు అతనిని గూర్చి వారు చేసే ప్రార్ధన ఒక బంగారు గొలుసులాంటిది.[42]

**వచనము 26.** అతని ఆఖరి మాటలలో, పౌలు **పవిత్రమైన ముద్దుతో** వందనములు తెలుపమని చేసిన ఒక వ్యాఖ్య మనము కనుగొందుము. పవిత్రమైన ముద్దుతో వందనము తెలుపమని పౌలుచే అనేక సార్లు హితబోధ చేయబడెను: రోమాలో ఉన్న సహోదరులకు ఒకసారి (రోమా. 16:16), మరియు కొరింథీలో ఉన్న సహోదరులకు రెండుసార్లు (1 కొరింథీ. 16:20; 2 కొరింథీ. 13:12). పేతురు కూడా అనుమానం లేకుండా ఇదే విధమైన వందనము తెలుపుట గూర్చి ఆసియాలో వివిధ భాగములో నున్న సహోదరులకు వ్రాసినప్పుడు, వారికి చెప్తూ, "ప్రేమగల ముద్దుతో ఒకనికిఒకడు వందనములు చేయుడి" (1 పేతురు 5:14). అందువలన, అపొస్తలుల కాలంలో ఆసియా, గ్రీసు, ఇటలీలలో ఆ వాడుక కనబడును. ఇది రోమా మొత్తములోనున్న ఒకరి సంబంధీకులను మరియు దగ్గరి స్నేహితులను పలకరించుటకు క్రైస్తవ్యానికి ముందు ఒక సాధారణ మార్గము. Robertson ఇది "బోధకులకు సంప్రదాయకమైన వందనం" అని చెప్పెను.[43] అయితే, ఇది కేవలం ప్రపంచంలో ఆ భాగములో ఉన్న బోధకులకు ఖచ్చితముగా పరిమితం చేయబడలేదు.

పౌలు మరియు పేతురు ఒక "క్రైస్తవ వందనము"ను ఉద్భవింపచేయలేదు కాని, వారు అప్పటికే ఉన్న ఒక వందనమును తీసుకొని మరియు దానిని ఒక క్రైస్తవుడు వాడినప్పుడు, అతడు దానిని "పవిత్రం"గా, లేక నిజాయితీగా, లేక పేతురు చెప్పినట్లు, "ప్రేమతో" చేయుటకు ఖచ్చితముగా ఉండవలెను. మరియొక మాటలలో, వారు స్నేహితులుగా మరియు దయతో ఒక సహోదరుని యొక్క ముఖముపై నటించకుండా, ముద్దు ఇచ్చి, మరియు అప్పుడు అతని వెనుక అతని గూర్చి చెడుగా మాటలాడుచు, అలాంటిది ఒక అపవిత్రమైన ముద్దు, యూదా క్రీస్తుకు ఇచ్చిన ముద్దులాంటిది (మత్తయి 26:49). Morris, "ఒకానొకప్పుడు పురుషులు మరియు స్త్రీలు ముద్దులు ఇచ్చిపుచ్చుకొనిరి; ఇది అర్ధమయ్యేటట్లుగా అనుకొని దృశ్యాలకు దారితీసినది,"[44] ఇది పౌలునకు యే ముద్దు అయినా పవిత్రంగా ఉండాలి అనే దానిపై ఒత్తిడిని కలిగించి అది చాలా సాధ్యపడే అవసరంగా మారినది.

పౌలు తన కొరకు వారు **సహోదరులందరికి వందనములు** తెలుపమని చెప్పెను.

సహోదరులు "అందరు" వందనములు తెలుపబడి, నైతికంగా నిర్లక్ష్యంగా ఉన్నవారికి కూడా (4:1) మరియు తిరుగుతున్నవారికి కూడా (4:1, 11, 12). అతడు ఇంకా బలహీనులను ప్రేమించి మరియు వారు మారుదురని నిరీక్షించెను. చాలా ఇతర ప్రకరణములలో, క్రైస్తవులు వారి స్వపక్షముగా "ఒకరినొకరు" ప్రేమగా మరియు నిజాయితీగా వందనములు తెలుపుకొన వలెనని చెప్పబడెను.

ఈ బోధనను మన సొంత సంప్రదాయమైన కరచాలనమునకు అన్వయిస్తే, పౌలు చెప్పినట్లు దానిని ఒక "పవిత్రమైన" మరియు నిజాయితీ గల "ప్రేమతో" కూడిన కరచాలనం అని మనము అర్థము చేసుకొని ఒక వ్యక్తికి కరచాలనం చేసి మరియు అప్పుడు తరచుగా, అలంకారికంగా "అతని వెనుక కత్తిపోటు" పొడిచే ప్రపంచ ప్రజల విమర్శలను నివారించవలెను.

**వచనము 27.** పౌలు థెస్సలొనీకయ సంఘములోనున్న ప్రతి సహోదరుని గూర్చి చాలా ఆందోళనపడి ఈ పత్రిక చదివి వినిపింప వలెనని అతడు చెప్తూ, **ప్రభువుపేర మీకు ఆనబెట్టుచున్నాను** అని చెప్పెను. ఇది బలమైన భాష. పౌలు ముఖ్యముగా, "నేను మిమ్మును ఒక ప్రమాణము క్రింద పెట్టుచున్నాను" లేక "ప్రభువు కొరకు" గంభీరమైన బాధ్యత, లేక మన సాక్ష్యముగా ప్రభువుతో, ఈ పత్రిక సహోదరులందరు వినుట చూచునట్లు చేయును. Robertson ప్రకారం, "ఆనబెట్టు" అనేది ἐνορκίζω (*enorkizō*) ఒక "పాత ορκίζω (*horkizō*) నకు చివరి సమ్మేళనం (మార్కు 5:7), ఒకరిని ఒక ప్రమాణముపై వుంచడం."[45] "నువ్వు" అని పౌలు వాడినది ఇక్కడ సమాజములో ఉన్న ప్రతి సహోదరునికి జత చేయును కాని, స్పష్టముగా, 12 వచనములో ప్రస్తావించిన నాయకులకు ఇంక భారమైన బాధ్యత వుండివుండవచ్చు.

ప్రతి సహోదరునికి ఈ పత్రికతో వ్యక్తిగత అనుబంధము ఉండవలసిన అవసరం పౌలుకు చాలా ప్రాముఖ్యమని స్పష్టముగా కనబడును. అతడు 1 కొరింథీ 14:37లో చెప్పినట్లు, వారికి వ్రాసినది ఏంటంటే "ప్రభువు యొక్క ఆజ్ఞలు," మరియు ప్రతి క్రైస్తవుడు వ్యక్తిగతంగా దానిని చదివి లేక వినవలసిన బాధ్యత ఉంది. ఈ పత్రిక క్రొత్త నిబంధన పత్రికలలో ప్రాచీనమైనది, దాదాపు క్రీ.శ. 51లో వ్రాయబడి, మరియు అది సూత్రమును వర్ణించి, ప్రకటనలో జరిగినట్లు, క్రీ.శ. 100 సంవత్సరాల దగ్గర యోహానుచే వ్రాయబడెను. నిజానికి, ఆ పత్రికలో యోహాను, "ఈ ప్రవచన వాక్యములు చదువువాడును, వాటిని వినువాడును ధన్యులు" (ప్రకటన 1:3). కొలొస్స. 4:16లో, పౌలు మరల ఆ పత్రిక చదువమని ఆజ్ఞాపించెను.

**చదువుము** అనే మాట, పౌలు ఇక్కడ వాడినది, ఆ పదమునకు తరచుగా అర్థము "బాహాటముగా చదువుము." ఏదేమైనా లేక దాని అర్థము ఈ ప్రకరణములో అది ఒక తెలిసిన ప్రశ్న. అతడు ఆజ్ఞాపించిన ఈ చదవడం క్రైస్తవ కూడికలలో ప్రతి ప్రభువు దినమున జరుగు అత్యంత తార్కిక స్థలం. పౌలు పని చేయకుండా అలా తిరుగుతూ ఉండే సహోదరులు ఖచ్చితముగా (4:11, 12) దానిని విని, మరియు నైతికంగా నిర్లక్ష్యముగా ఉన్నవారు దానితో కలువవలెను (4:1-8). అతడు వ్రాసిన

మాటలు వారి సమస్యలకు పరిశుద్ధాత్మ విరుగుడు మరియు అతడు పౌలు యొక్క దినమున జరిగినట్లు వారు వారి అసత్య భాగమునకు అవకాశం ఇవ్వకుండా ఆత్మ యొక్క సొంత మాటలను వినాలని కోరెను (2 థెస్స. 2:2; 3:17తో పోల్చుము). ఈరోజుకు కూడా దేవుని వాక్యము అసత్యముగా చేయబడుచున్నది.

**వచనము 28.** ఇది ఒక రకమైన ముగింపు ప్రార్ధన ఏదైతే పౌలు సాధారణముగా తన పత్రికలను ముగించునో అలాగున. నిజానికి, 2 కొరింథీ 13:14లో అతడు చెప్పెను, "ప్రభువైన యేసుక్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికిని తోడైయుండును గాక." థెస్సలొనీకయులు క్రీస్తు ఆశీర్వాదములన్నిటిని, తన ప్రేమగల కనికరముతో వారిపై (χάρις, *charis*, "కనికరం," "కృప," లేక "దేవుని చిత్తము") సంతోషమును కలిగించును. ఈ సంతోషము మనకు అర్హత లేకపోయినా వుండాలని అతడు ప్రార్ధన చేసెను.

ప్రధానంగా, **కృప,** లేక దేనిని పొందుటకు మనకు విలువ లేదో అది దేవుడు ఇచ్చుచుండెను. ఖచ్చితముగా పౌలు దేవుని కృప గూర్చి మాట్లాడి అది తాను దేవునికి ఇవ్వవలసినదని ఎందుకంటే తాను ఎలా క్రైస్తవులను హింసించుటలో పాపము చేసి దానిపట్ల తీవ్రమైన అవగాహన కలిగియుండెను. అతడు "పాపులలో ప్రధానుడైన" (1 తిమోతి 1:15; NIV), అతడు దేవుని కృపను పొందుకొని మరియు ఇతరులకు ఆయన సువార్తను బోధించుటకు దేవునిచే కూడా ఎన్నుకోబడెను. ఈ విధమైన కటాక్షము, నమ్మి మరియు విధేయత చూపిన పాపుల మీద కూడా ఉంచబడును. ఏకైక మార్గము, సత్యము, మరియు జీవమైన **మన ప్రభువైన యేసుక్రీస్తు** ద్వారా అది ఇవ్వబడును. నిజానికి, క్రీస్తు ద్వారా తప్ప ఎవడును తండ్రి యొద్దకు వెళ్లలేడు (యోహాను 14:6). Williams సూచించాడు,

> పౌలు సాధారణంగా కృపను ప్రభువైన యేసుక్రీస్తుకు జత చేయును (2 థెస్స. 1:2, 12; 2:16; 3:18). అతడు సంప్రదాయకంగా అతని లేఖలను ప్రతిలిఖించడానికి ఒక లేఖకుడిని కూడా నియమించుకొనెను, కాని ఈ సమయంలో అతడు ఆ కలమును స్వాధీనం చేసుకొని మరియు తన సొంత చేతి వ్రాతతో చివరి మాటలను వ్రాసెను (cf. 2 థెస్స. 3:17; గలతీ. 6:11). 27 వచనము యొక్క మొదటి వ్యక్తి ఏకవచనము ఆ మార్పును గుర్తించవచ్చు.[46]

పౌలు దేవుడు తనలాంటి నీచుడిని తీసుకొని మరియు "దేవుని ఉచిత బహుమానం" అయిన నిత్య జీవమును తనపై ఉంచెననే వాస్తవమును బట్టి అతడు ఎన్నడూ ఆశ్చర్యపడుట నిలిపివేయలేదు (రోమా. 6:23). అతడు అలాంటి కృప థెస్సలొనీకయలో మార్పుచెందిన **వారితో** ఉండాలని ప్రార్ధన చేసెను.

James Denney చెప్పెను,

> దేవుడు మనకు ఏమి చెప్పాలనుకున్నా - మరియు అన్ని క్రొత్త నిబంధన లేఖలలో హృదయాన్ని వెదకి మరియు దానిని తీవ్రంగా కుదిపే విషయాలు - కృపతో

ప్రారంభించబడి మరియు కృపతో ముగించబడెను. దేవుడు యేసుక్రీస్తులో మానవునికి ఏమైయున్నాడో అదంతయు దానిలో ఉండెను: ఆయన మృదుత్వం మరియు అందం అంతా, ఆయన సున్నితత్వం మరియు సహనం అంతా, ఆయన ప్రేమను గూర్చి పరిశుద్ధ అభిరుచి అంతా, కృపలో ఒక చోటికి చేర్చబడెను. ఒక ఆత్మ ఇంకొక ఆత్మ కోసం ప్రభుపైన యేసుక్రీస్తు కృప దానిలో ఉండటం కంటే ఎక్కువగా మరి ఏమి కోరుకొనును?[47]

## అన్వయము

ఈ అధ్యాయములో, పౌలు ఈ లేఖ ప్రారంభ భాగములో తాను అందించిన సిద్ధాంత బోధల ఆచరణాత్మక అన్వయమును కొనసాగించెను.

4వ అధ్యాయం చివరి భాగములో, యేసు తిరిగి వచ్చినప్పుడు క్రీస్తులో మృతి చెందినవారు విడిచిపెట్టబడరని పౌలు వర్ణించెను. అందువలన, ఈ అధ్యాయం ప్రారంభ భాగములో, ఆయన రాకడ సమయం మరియు ఈ రాకడ క్రైస్తవ జీవనముపై సూత్ర ప్రాయమైన చర్చ చేయబడెను.

### యేసు ఎప్పుడు వచ్చును? (5:1-3)

పౌలు మునుపటి చర్చను మనస్సులో నుంచుకొని, “ప్రభువు తిరిగి ఎప్పుడు వచ్చును?” అని అడుగుట సహజము. పౌలు ఆ ప్రశ్నకు సమాధానమివ్వకుండా ముందుకు వెళ్లెను, ఎందుకనగా అతడు ముందే థెస్సలొనీకయులకు దానిని గూర్చి సమాచారమిచ్చెను. ఈ సత్యము వారికి సంఘము నాటబడినప్పుడే ప్రసంగించబడినది అనుటలో అనుమానము లేదు. వారికి ప్రభువు రాకడ సమయము గూర్చి చాలా బాగుగా తెలుసునని అతడు చెప్పెను. పౌలు దానిని వారికి ప్రసంగించుట వలన థెస్సలొనీకయులకు తెలుసు.

పౌలు దొంగ వచ్చు ఉదాహరణను ఒక అవసరమైన సత్యముగా ఆయన రాకడ గూర్చి తెలుపుటకు వాడెను. అతని ఉదాహరణ అకస్మాత్తుగా మరియు అనుకోకుండా అనే దానిగూర్చి సలహానిచ్చును. మనము ఎటువంటి గుర్తు లేక ముందస్తు హెచ్చరికలు పొందుకొనుట లేకుండా ఆయన ఏ సమయమందైనా వచ్చును అనునది వాస్తవము.

క్రీస్తు దొంగవలె వచ్చునని మనము భావిస్తే, మనము ఎలా జీవించాలి?

*సిద్ధపడిన స్థితిలో.* మనము అన్ని సమయాలలో సిద్ధముగా ఉండాలి. దేవుడు మనకు ఆయన గొప్ప జ్ఞానమునిచ్చి కాపాడుచు క్రీస్తు వచ్చే సమయము గూర్చిన తెలివిని చూపును. ఒకవేళ మనకు ఖచ్చితముగా తెలిస్తే, మనము ఆయన కృపను ఆసరాగా తీసుకొనుటకు శోధింపబడుదుము. ఆయన మనలను ఈ ప్రపంచము గుండా వెళ్లే బాటసారులుగా మరియు ఏరోజైనా మనకు చివరిదని తెలుసుకొని జీవించాలని కోరెను.

*ఈ విషయాల స్థితిని గూర్చి లోకము ఇచ్చు ఏ ధృవీకరణకైనా నివారించుట.* ప్రజలు, “మేము సమాధానముగా వున్నాము మరియు మేము దేనిగూర్చి చింతించవలసిన అవసరంలేదు” అని చెప్పుచున్నారు. అసాధారణమైన దేమియు జరుగదు. వారు తెలియజేసినది సత్యాన్ని సృష్టించదు. మేము వారు చెప్పిన దానిని నిరాకరిస్తాము ఎందుకంటే ఏరోజైనా అంతము తెచ్చును అని మాకు తెలుసు.

*చెప్పకుండా ఏ దీర్ఘకాల ప్రణాళికలు చేయకుండుట.* “దేవుని చిత్తమైతే.” మనకు మరియొక రోజు లేక మరియొక నిమిషం గూర్చి వాగ్దానము లేదు. యేసు ఆయన తిరిగి వస్తానని వాగ్దానం చేశాడు (యోహాను 14:1-3), కాని ఆయన ఆ తిరిగివచ్చు సమయమును రహస్యముగా వదిలెను. రెండు దృష్టాంతములు ఆకస్మికముగా మరియు అర్ధాంతరంగా ఆయన రాకడను తెలుపుటకు వాడెను: రాత్రి సమయమున దొంగ మరియు ప్రసవ వేదన పడుచున్న స్త్రీ. ఈ చిత్రములు స్పష్టముగా యేసు ఏ సమయమునైనా వచ్చునని ప్రకటించును.

అప్పుడు మనము ఎలా జీవించాలి? మనము ఈ లోకములో బాటసారుల వలె, మన రక్షకుని దగ్గరకు తిరిగి చేరుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండాలి. మనము “యేసు నిన్నే మరణించినట్లు, ఈ ఉదయమున తిరిగి లేచినట్లు, మరియు ఈ రాత్రికి తిరిగి వచ్చునట్లు” జీవించాలి. EC

## అంతమును ముందుగా గ్రహించుట (5:1-3)

ఈ రెండు ఉదాహరణలు (అకస్మాత్తుగా దొంగ కనబడుట మరియు శిశువుతో వున్నా స్త్రీకి ప్రసవ వేదన వచ్చుట) యేసు రాకడను గూర్చి రెండు రకాల సత్యాలను వర్ణించును. మనము ఆ రెండు చాలా ప్రాముఖ్యమైన సత్యాలను తెలుసుకోవాలని వారు ఒత్తిడి చేసెను.

*ఆయన రాకడ గూర్చి ఊహించకుండా ఉండుట.* మనకు దొంగ ఎప్పుడు వస్తాడో తెలిస్తే, అతని కొరకు మనము సిద్ధముగా ఉందుము. స్పష్టముగా, ఈ ఉదాహరణ ఆయన రాకడ సమయము గూర్చిన అనిశ్చితిని వ్యక్తీకరించును.

*ఆయన రాకడ అనివార్యం.* ఒక గర్భముతో ఉన్న స్త్రీ అకస్మాత్తుగా ప్రసవ వేదన అనుభవించెను. ఆమెకు ప్రసవ సమయం వచ్చునని తెలుసు. ప్రసవం అనివార్యం. ఒక దొంగ చిత్రము ఆకస్మికమును వివరించును, కాని ఈ ఉదాహరణ అనివార్యమని సలహానిచ్చును.

అందువలన అది క్రీస్తు రాకడతో నున్నది. లోకము అంతా బాగుంది మరియు ఏదియు మారదు అని చెప్పవచ్చు, కాని అవి తప్పు. వారు, “సమాధానము మరియు భద్రత” అని చెప్పినప్పుడు అకస్మాతుగా దానికి నాశనం వచ్చును.

కేవలం రెండు ఉదాహరణలు యేసు తిరిగి రావడానికి మనలను సిద్ధపరచును. క్రీస్తు తిరిగి వచ్చుట ఆయన వచ్చుట అనివార్యమని బైబిలుపరంగా, సరియైన చిత్రము, కాని ఎవరికి ఆయన వచ్చు సమయము తెలియదు. ఇక్కడ మనముందు

ఆయన రాకడపై అనిశ్చితి మరియు నిశ్చయం వున్నవి. EC

## **"ఆ దినము" (5:1-3)**

"ప్రభువు దినము" అనే భావము పాతనిబంధనలో తరచూ కనుగొనబడుతుంది. క్రొత్తనిబంధన కాలమునకు మునుపు దేవుడు దేశములపై, పట్టణములపై, లేదా ప్రజలపై తన తీర్పును లేదా ప్రత్యేకమైన ఆశీర్వాదములను తెచ్చే ఏ ఇతర దినమునైనా ఇది సూచించేది. దేవుడు ఒక పట్టణమును నాశనము చేయడాన్ని లేదా తన ప్రజలను శిక్షించడాన్ని కూడా ఈ పదము సూచించేది. పౌలు ఉపయోగిస్తున్న ఈ భావము పాతనిబంధనలో తన నేపథ్యాన్ని కలిగియుంది.

కాగా, 2వ వచనములో పౌలు ఈ దినములకు దినమును గూర్చి, కాలమునకు ఆఖరు దినము మరియు ప్రపంచమునకు కడవరి దినమును గూర్చి వ్రాస్తున్నాడు. ఈ ప్రాముఖ్యమైన దినము క్రొత్తనిబంధనలో అనేక విధాలుగా ప్రస్తావించబడింది. ఈ విధానాలను గమనించడం వలన మనము ఈ దినమును సరియైన విధముగా అర్థము చేసుకొనగలుగుతాము.

*ప్రభువుతో ఈ దినమునకు సంబంధము ఉన్నది గనుక, ఈ దినము "ప్రభువు దినము" అవుతుంది.* పౌలు ఈ దినమును "ప్రభువు దినము" అని పిలిచాడు ఎందుకంటే ఈ దినమునకు ప్రభువే కేంద్రముగా ఉంటాడు. క్రైస్తవులు ఈ సంఘటన కొరకు ఎదురు చూడరు; వారు ఒక వ్యక్తి కొరకు, తమ విమోచకుడు వస్తాడని ఎదురు చూస్తుంటారు. మరియొక ప్రభువు దినము కొరకు, అనగా అంత్య దినము కొరకు ఎదురు చూచుచుండగా, మనము ప్రతి వారము ప్రభువు దినమునందు కూడుకుంటాము. ఇలా దీనిని మనము "దేవుని దినము"గా (2 పేతురు 3:12), "క్రీస్తుయేసు దినము"గా (ఫిలిప్పీ. 1:6), లేదా "మన ప్రభువైన యేసుక్రీస్తు దినము"గా (1 కొరింథీ. 1:8) చూస్తాము.

*అవినీతిమంతులతో ఈ దినమునకు సంబంధము ఉన్నది గనుక, ఈ దినము "ఉగ్రత దినము" అవుతుంది.* పౌలు ఈ దినమును "ఉగ్రత దినము, అనగా దేవుని న్యాయమైన తీర్పు బయలుపరచబడు దినము" అని పిలిచాడు (రోమా. 2:5). అవిధేయులకు మరియు అవినీతిమంతులకు ఈ దినము అటువంటి దినముగా ఉంటుంది. మనుష్యులందరూ రక్షింపబడి సత్యమును గూర్చిన జ్ఞానమును తెలుసుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు (1 తిమోతి 2:4). అందరికి ఆయన రక్షణ అందిస్తాడు, అయితే ఈ రక్షణ తృణీకరించబడినప్పుడు తన ప్రేమను కాలరాసినవారిపై గొప్ప ఉగ్రతతో కూడిన ఒక దినము ఎదురు చూస్తున్నది.

*నీతిమంతులతో ఈ దినమునకు సంబంధము ఉన్నది గనుక, ఈ దినము "రక్షణ దినము" అవుతుంది.* పౌలు ఈ దినమును "విమోచన దినము"గా పిలుస్తున్నాడు (ఎఫెసీ. 4:30). ఈ దినమున మన విమోచన ప్రకటింపబడుతుంది, మనము నిత్యమైన విమోచనలోనికి ప్రవేశిస్తాము.

*సమస్త విషయముల అంతముతో ఈ దినమునకు సంబంధము ఉన్నది గనుక, ఈ దినము "ఆ దినము"గా అలా అవుతుంది.* పౌలు ఈ దినమును "ఆ దినము" (2 థెస్స. 1:10)గా పిలిచాడు, యేసు ఈ దినమును "అంత్యదినము"గా పిలిచాడు (యోహాను 6:39), మరియు యూదా ఈ దినమును "మహా దినము"గా (యూదా 6) పిలిచాడు. ఈ దినము వైపునకే సమయము అంతయు కదులుతుంది, మరియు దీనిని "దినము"గా పిలవడం సబబు. ప్రతి క్రైస్తవునికి తన క్యాలెండరుపై "ఆ దినము" ఉంటుంది, అన్నియు ఆ దిశగానే కదులుతాయి.

ఎవరైనా సంధించగల అతిపెద్ద ప్రశ్న ఏమంటే ఈ సందర్భములో, "ఆ తీర్పు దినము కొరకు నీవు సిద్ధముగా ఉన్నావా?" మన ఆత్మల యొక్క స్థితి ఆ దినము మనకు ఎలా ఉంటుందో అనే విషయాన్ని నిర్ణయిస్తుంది. మనము విమోచింపబడిన వారిలో ఉన్నట్లయితే, అది మనకు విమోచన దినముగా ఉంటుంది; మనము అవిధేయుల గుంపులో ఉన్నవారమయితే, అది మనకు ఉగ్రత దినము అవుతుంది. EC

## ప్రభువు యొక్క దినము (5:1-11)

మొదటి శతాబ్దపు సంఘము ఎక్కువగా క్రీస్తు యొక్క రాకడపై దృష్టించేది. అపొస్తలులు వారికి ఈ విధంగానే బోధించారు గనుక వారికి ఈ దృష్టి ఉండేది.

థెస్సలొనీకయులు ఈ ఆలోచనను తీసుకోవాలని పౌలు బోధించాడు. 1 థెస్సలొనీకయులు 4:13-18 వచనములలో, ప్రియులైనవారు మరణించినప్పుడు క్రీస్తు యొక్క రెండవ రాకడను తప్పిపోరని బోధించాడు. 5:1-11లో, క్రీస్తు రాకడను గురించిన సరియైన అవగాహన కొరకు ఎక్కువ శ్రద్ధను పౌలు చూపాడు.

ఈ వచనములలో, పౌలు "కాలము"ను గూర్చియు "సమయము"ను గూర్చియు మాట్లాడుతున్నాడు. "కాలము" అనునది నిరవధికమైన లేదా సుదీర్ఘమైన కాలమును సూచిస్తుంది. "సమయము" అంటే నిశ్చితమైన లేదా ప్రత్యేకమైన సమయమును సూచించేదిగా ఉంది. పౌలు వ్రాస్తూ, "[ఈ విషయములను గూర్చి] మీకు వ్రాయనక్కరలేదు" అని అంటున్నాడు (వచనము 1). ఈ మాట అపొస్తలుల కార్యములు 1:7లో యేసు పలికిన మాటలతో ఏకీభవించేదిగా ఉంది: "కాలములను సమయములను తండ్రి తన స్వాదీనమందుంచుకొని యున్నాడు; వాటిని తెలిసికొనుట మీ పని కాదు." సుస్పష్టంగా, క్రీస్తు ఎప్పుడు తిరిగి వస్తాడా అనే విషయమైన కొంత వివరణ కొరకు కొందరు అడుగుతున్నారు.[48] థెస్సలొనీకయులు ఎదురుచూస్తున్న సమాచారమును పౌలు వారికి ఇచ్చుటలేదు కాని, వారికి అవసరమైనదానిని మాత్రము ఆయన వారికి ఇచ్చాడు. ఆ గొప్ప, చారిత్రిక "ప్రభువు దినము"ను గూర్చి వారికి ఆయన ఏమి బోధించాడు?

*"దొంగవలె" అది వస్తుంది.* పౌలు వ్రాస్తూ, "రాత్రివేళ దొంగ ఏలాగు వచ్చునో ఆలాగే ప్రభువు దినము వచ్చునని మీకు బాగుగా తెలియును" అని అంటున్నాడు (వచనము

2). “మీకు బాగుగా తెలియును” అనే మాటలను ఎందుకు వాడుతున్నాడు అంటే ఆ సంఘముతో ఆయన ఉన్నప్పుడు వారికి ఈ విషయాలను గూర్చి బోధించాడు గనుక.

“రాత్రివేళ దొంగవలె” అనే రూపకము చాలా ప్రాముఖ్యము. రాత్రివేళల్లో ఒకరి కదలికలను దాయడం చాలా సుళువు గనుక సదరు బాధితుడిని ఆశ్చర్యపరచడం కూడా తేలికే. తన రాకను ఏ దొంగ కూడా ముందుగా ప్రకటించడు. ఎవరూ ఏ ఆయుధము పట్టకుండా లేదా ఏ రక్షక భటులను పిలువకుండా ఉండునట్లువాడు మౌనంగా ఇంటిలోకి చొరబడతాడు. తను చెరపట్టిన వారికి తుపాకీ గురి పెట్టి వారికి చెందిన అత్యంత ప్రశస్తమైన వస్తువులను దొంగిలిస్తాడు.

క్రీస్తు అలా హాని చేయుటకు వస్తాడు అనే అర్థములో ఆయనను దొంగలా పోల్చలేదు. కాని, ఈ పోలిక అనునది ఆయనరాక యొక్క అనూహ్యతను మరియు త్వరితగతి ఆగమనమును ఉద్ఘాటించుటకే చేయబడినది. ఎవరు కూడా ఎరుగని, ఆఖరుకు “పరలోకపు దూతలు” కూడా ఊహించని సమయములో ఆయన “అకస్మాత్తుగా” వస్తాడు (వచనము 3; మత్తయి 24:36; 2 పేతురు 3:10).

*ప్రజలందరికీ కూడా ఇది చాలా ప్రాముఖ్యమైన సంఘటన.* యేసు యొక్క రాకడ ప్రతి ఒక్కరిని ప్రభావితం చేస్తుంది. దాని కొరకు సిద్ధపడని వారు అసహ్యముగా ఆశ్చర్యపడతారు. 3వ వచనములో, అట్టి ప్రజలు “సమాధానమును మరియు సంరక్షణను” చాటుకుంటూ ఉంటారు (లేదా వాటి కొరకు వెదుకులాడుతుంటారు) అని పౌలు వ్రాస్తున్నాడు.

కెటానియ, సిసిలీలో 1975లో నేను బోధించవలసి వచ్చినప్పుడు, సహోదరులు నన్ను ఆ వీధులగుండా తీసుకొని వెళ్తూ “క్రీస్తు ఎప్పుడు వస్తాడు?” అని అడిగే ఒక దూరశ్రవణ యంత్రమును ఆ వాహనముపై పెట్టుకొని వెళ్తున్నారు. తరచూ, “ఎప్పటికీ రాడు” అని పాదచారులు స్పందిస్తున్నారు. వారు చాలా భద్రముగా ఉన్నారని వారు అనుకుంటున్నారు.

కొంతమంది ప్రజలు “రాత్రివారును” మరియు “చీకటివారును” (వచనము 5)గా సిద్ధపడని వ్యక్తులుగా ఉంటూ, పాపములో జీవించి ఆత్మీయమైన చీకటిలో ఉంటారు. వారు ఆత్మీయమైన “నిద్ర”లో ఉన్న ప్రజలు (వచనము 6) మరియు వాస్తవమునకు జ్ఞప్తిలో లేకుండా ఉంటారు. సాధారణంగా రాత్రి క్రియలుగా పరిగణించబడే చెడు కార్యములను చేసే ప్రజలు వారు.

వాస్తవము ఏమంటే “నాశనము” వారి మీదనే నిలిచుంది. “వారి మీదికి ఆకస్మికముగా నాశనము తటస్థించును” (వచనము 3). ఈ మాట సంపూర్ణ నిర్మూలమును సూచించుటలేదు, కాని పతనమైన స్థితిలో కొంతకాలము కొనసాగుతారు అని తెలుపుతుంది. అది నరకము యొక్క నాశనమైయుంది.

“గర్భిణి స్త్రీకి ప్రసవవేదన వచ్చునట్లు” ఆకస్మికముగా నాశనము వారిమీదికి వచ్చును (వచనము 3). మానవ చరిత్రలో మునుపు జరిగిన వినాశనము మాదిరిగానే అది జరుగుతుంది. నోవహు కాలములో ప్రజలను గూర్చి ఆలోచించండి.

సిద్ధముగా లేనివారు తాము భద్రముగా ఉన్నామని అనుకున్నారు, కాని అకస్మాత్తుగా వర్షము ప్రారంభమైంది, దేవుడు ఆ ఓడ తలుపులను మూసివేసాడు (1 పేతురు 3:20). పారసీకులకు బబులోను వారు కూడా క్రీ.పూ. 538లో ఆకస్మికముగానే పడిపోయారు. బబులోనీయులు నిద్రించుచుండగా పారసీకులు నిశ్శబ్దముగా రాత్రివేళలో నది ప్రవాహ తలుపుల గుండా చొరబడ్డారు.[49] సిద్ధముగా లేని వారికి క్రీస్తు యొక్క రాకడ కూడా ఇదేవిధంగా ఉంటుంది.

రాత్రివేళ దొంగవలె క్రీస్తు రాబోవుతున్నప్పటికీ, ఆయన రాకడ కొరకు క్రైస్తవులు సిద్ధపడకుండా ఉండకూడదు. "సహోదరులారా, ఆ దినము దొంగవలె మీమీదికి వచ్చుటకు మీరు చీకటిలో ఉన్నవారు కారు" (వచనము 4). క్రైస్తవులు "చీకటిలో ఉన్నవారు" కారు. "నేను లోకమునకు వెలుగును, నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు కలిగి యుండునని" (యోహాను 8:12) చెప్పిన యేసును వెంబడించుటకు వారు నిర్ణయించుకున్నవారు. క్రీస్తు మనలను "అంధకార సంబంధమైన అధికారములోనుండి విడుదల చేసి, . . . [తన] రాజ్యనివాసులనుగా చేసెను" (కొలస్సి. 1:13). దీనికి అర్థము ఆయన రాకడ యొక్క దినమును లేదా ఆ ఘడియను మనము ఎరుగుదుము అనియా? కాదు. దేవునికి తప్ప మరి ఎవరికిని అది తెలియదు (మత్తయి 24:36; మార్కు 13:32). లేదా ఆయన వచ్చు దినమున మనము ఆయనను ఎదురుచూస్తాము అని కూడా దీని అర్థము కాదు. కొందరు "పొలములో" కష్టపడుతూ ఉంటారు (మత్తయి 24:39-41).

కాగా, యేసు యొక్క రాకడ మనందరికీ ఒక ఆనందకరమైన ఆశ్చర్యముగా ఉంటుందని దీని అర్థము. విశ్వాసముగల క్రైస్తవులు ఆత్మీయంగా దీని కొరకు సిద్ధపడి ఉంటారు. నమ్మకమైన విశ్వాసులు ఎవరంటే "వెలుగు సంబంధులు" (వచనము 5). నమ్మకమైన విశ్వాసులు "వెలుగులో నడు[స్తూ] . . . అన్యోన్య సహవాసము కలిగి[యుంటూ] . . . ; అప్పుడు . . . యేసు రక్తము ప్రతిపాపము నుండి[వారిని] పవిత్రులుగా చేస్తుంది" (1 యోహాను 1:7). నిజముగా సిద్ధపడినవారు "మారనాత!" అంటారు, అనగా "ప్రభువా, రమ్ము!" అని అర్థము (1 కొరింథీ. 16:22).

*క్రైస్తవులు దీని కొరకు మరింత సిద్ధపాటు చర్యలు చేయాలి.* పౌలు వ్రాస్తూ, "ఇతరులవలె నిద్రపోక" ఉండాలని అంటున్నాడు (వచనము 6). అనగా, మనము ఆత్మీయమైన "నిస్సారతతో," ప్రమాదమును పసిగట్టలేనంతగా ఉండకూడదు. క్రైస్తవుడు కునుకుపాటుకు తనంతట తాను అర్పించుకొంటే, అతడు మేల్కొనాలి! రోమీయులకు 13:11లో పౌలు వ్రాస్తూ, "మరియు మీరు కాలమునెరిగి, నిద్రమేలుకొను వేళ యైనదని తెలిసికొని, ఆలాగు చేయుడి, మనము విశ్వాసులమైనప్పటికి కంటె ఇప్పుడు, రక్షణ మనకు మరి సమీపముగా ఉన్నది" అంటున్నాడు.

"మెలకువగా ఉండి మత్తులము కాక యుందము" అని పౌలు హెచ్చరిస్తున్నాడు (వచనము 6). మద్యపానముతో నిండుకొనియుండుటకు ఇది వ్యతిరేకముగా ఉన్నది. నిద్రపోవుట వలన కలుగు అపాయములను బట్టి మెలకువగా ఉండుటకే తీసుకునే

గొప్ప నిశ్చయతగా ఈ మాట ఉంది. తేలికగా మేల్కొని తన జ్ఞానేంద్రియములను తన సొంత ఆధీనములోనికి తెచ్చుకోగలిగే "వెలుగు సంబంధి" వలె ఉంటారు వీరు. పరిశుద్ధ గ్రంథమును చదువుట మరియు ప్రార్థించుట ద్వారా మనము తగు జాగ్రత్త కలిగిన వారముగా ఉండగలుగుతాము.

విశ్వాసము, నిరీక్షణ మరియు ప్రేమ అనువాటి ద్వారా చేయబడిన దేవుని యొక్క సర్వాంగ కవచమును విశ్వాసములు ధరించుకొనుటకు సిద్ధముగా ఉండాలి (వచనము 8). మొదటిగా, "విశ్వాస ప్రేమలను కవచము"ను గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు. "విశ్వాసము" అనునది దేవునిలో ఉండాలి, ప్రత్యేకంగా శోధనల లేదా కష్టముల కాలములో (యాకోబు 1:1-4 చూడండి). "ప్రేమ" అనునది ఇతరులు మనకు కీడు తలపెట్టినప్పటికీ కూడా వారికి మంచి చేయవలెననే ఒక బలమైన కోరిక. ఈ విశ్వాసము మరియు ప్రేమలు సాతానుడు మనలకు హానిచేయబూనినప్పుడు దానినుండి కాపాడే "కవచములు"గా ఉన్నాయి.

తరువాత, "రక్షణ నిరీక్షణయను శిరస్త్రాణము"ను గూర్చి పౌలు ప్రస్తావిస్తున్నాడు. ఏదైనా సాధించుటకు మనము ఎదురు చూచేదే నిరీక్షణ అంటే. మన నిరీక్షణ "రక్షణ కొరకైనదిగా," ఆ పరలోకపు గృహములో దేవునితో ఆఖరుగా తిరిగి సంధి చేయబడతాము అనే నిరీక్షణగా ఉంది. మన శిరస్సునకు రక్షణనిచ్చే కవచము ఇది. పరలోకమును మన మనస్సులో నిలుపుకున్నప్పుడు, శోధనలతో సాతాను మనపై దాడి చేసినప్పుడు మన నిరీక్షణను మనం జ్ఞాపకము చేసుకుంటాం.

క్రీస్తు రాకడ కొరకు సిద్ధపడులాగున దేవుని కవచములు మనకు సహాయము చేస్తాయి. తెల్లని వస్త్రములను ధరించి కొండశిఖరముల మీద మనము ఎదురు చూస్తూ ఉండము, కాని మన హృదయములందు దృఢమైన విశ్వాసముతో ఆయనతో కూడా జీవిస్తాము.

*క్రీస్తు యొక్క రెండవ రాకడలో క్రైస్తవులు తమ భవితవ్యమును గుర్తిస్తారు.* "మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా రక్షణ పొందుటకే దేవుడు మనలను నియమించెను గాని ఉగ్రతపాలగుటకు దేవుడు మనలను నియమింపలేదు" అని పౌలు అంటున్నాడు (వచనము 9). అవిశ్వాసులైనవారు ఉగ్రతకు నియమింపబడియున్నారనే ఇక్కడ ఉన్న అంతరార్థము. "నియమింపబడి" ఉండటం అంటే దేవుడు తన ప్రణాళికలో అట్టి పని కొరకు వారిని ప్రత్యేకంగా ఉంచాడు అని అర్థము. "ఉగ్రత" అనగా ఒకరిపై మరొకరికి ఉండే బలమైన భావోద్వేగం. పాపము పట్ల దేవునికి కూడా ఇటువంటి స్పందనే, లేదా భావనే ఉంటుంది. అవిధేయులైనవారికి వచ్చే శిక్షకు, అనగా "నిత్యనాశనమనే దండన"కు ప్రతిగా "ఉగ్రత" అనే పదం ఈ వచనములో ఉంది (2 థెస్స. 1:9). అసలు వాస్తవమేమంటే, ఎవరు కూడా నాశనమవ్వడం దేవునికి ఇష్టం లేదు (2 పేతురు 3:9), అందుకనే తప్పించుకొనుటకు కూడా ఒక మార్గమును ఉంచాడు. ఆ మార్గమును ఎంచుకొనే వారే ఈ క్రైస్తవులు.

"ప్రభువు ద్వారా రక్షణ" పొందుటకు క్రైస్తవులు "నియమింపబడియున్నారు."

యేసు మార్గము . . . [ఆయన] ద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు (యోహాను 14:6). "రక్షణ" లేదా పరలోకములో దేవునితో తిరిగి సంధి చేయబడుటకు దేవుడు మనలను "నియమించాడు." "మనము తనతో కూడా జీవించు నిమిత్తము" ఆయన ఈవిధంగా చేసాడు (వచనము 10). నమ్మకముగా నిలిచియుండు మనము పరలోకమునకు వెళ్లుదుము. క్రీస్తు తిరిగి వచ్చేటప్పుడు మనము జీవించి యున్నను లేదా మరణించినను, విశ్వాసులందరూ అక్కడ కలుసుకుంటారు.

"కాబట్టి ఒకనినొకడు ఆదరించు"కొనుడి (వచనము 11). మన భవితవ్యములను లేదా మన రక్షణను గూర్చిన ఈ బోధ ద్వారా ఒకరినొకరు ఆదరించుకొనుడి. థెస్సలొనీకయులు ఇప్పటికే ఇదంతయు చేస్తున్నారు (వచనము 11), కాని మరి అధికముగా చేయుమని పౌలు బ్రతిమాలుకొనుచున్నాడు. ఆశ్చర్యకరమైన మన భవిష్యత్తును గూర్చి మనము ఒకరినొకరు ఆదరించుకోవాలి. విశ్వాసులమగుటకు మరియు విశ్వాసములో నిలిచియుండుటకు దేవుడు మనకు సహాయము చేస్తాడు. EE

## నిజమైన జీవము

జీవము ఎక్కడ ఉంది? నిజమైన జీవము ఎక్కడ ఉంది?

అపనమ్మకములో కాదు -

అత్యంత తెలిసిన విధానాలలో Voltaire అపనమ్మకస్తుడు. ఆయన వ్రాస్తూ: "నేను ఎప్పటికీ పుట్టకుండా ఉండి ఉంటే బాగుండేది అని నేను అనుకొనేవాడిని" అన్నాడు.

సుఖాల్లో కాదు -

ఎవరైనా సుఖముననుభావించాము అనుకుంటే, Byron ప్రభువులు అత్యంత సుఖవంతమైన జీవితాన్ని జీవించాడు. ఆయన వ్రాస్తూ: "ఒక పురుగు, చీడపురుగు, మరియు వేదన అన్నియు నావే" అన్నాడు.

ధనములో కాదు -

అమెరికాకు చెందిన కోటీశ్వరుడైన Jay Gould, కావలసినంత డబ్బు ఉంది. అయితే, ఆయన మరణించినప్పుడు, "ఈ భూమిపై అత్యంత దౌర్భాగ్యమైన వ్యక్తిని నేనే" అంటూ చనిపోయాడు.

హోదాలో మరియు పేరులో కాదు -

ఈ రెంటిని తనకు కావలసినదానికంటే ఎక్కువగానే Beaconsfield ప్రభువుల వారు అనుభవించాడు. కాని "యౌవనము ఒక పొరపాటు; పెద్దరికము, ఒక పోరాటము; వృద్ధాప్యము, ఒక పరితాపము" అన్నాడు.

సైనిక ప్రఖ్యాతిలో కాదు -

తన దినమందు తెలిసియున్న ప్రపంచమంతటిని Alexander మహా చక్రవర్తి

ఓడించాడు. ఈ విధంగా చేసికూడా, తన గుడారములో ఆయన ఏడ్చాడు, ఎందుకంటే "ఇంకా జయించుటకు వేరే ప్రదేశములు లేవే" అని ఆయన అనుకున్నాడు.

ఇదిలా ఉండగా, సంతోషమును ఎక్కడ కనుగొనవచ్చు?

సమాధానము చాలా తేలిక: క్రీస్తులో మాత్రమే. ఆయన అన్నాడు, "నేను మిమ్మును మరలా చూస్తాను, మీ హృదయములు ఆనందిస్తాయి, మరియు మీ సంతోషమును ఎవడును మీయొద్ద నుండి తీసుకోలేడు" అని.

ఒకవేళ యేసు ఈ దినమున రానైయుంటే, అది మనకు ఎలా ఉండబోతుంది? ముగింపులేని నిరీక్షణ ఉంటుందా మనకు లేదా నిరీక్షణలేని ముగింపు ఉంటుందా? EE

## వెలుగు సంబంధులవలె (5:4-11)

రాత్రివేళ దొంగవలె క్రీస్తు రానైయుండుటగా, మనము ఎలా జీవించాలి? క్రైస్తవ ప్రవర్తనకు తగినటువంటి రెండు సలక్షణములను పౌలు ప్రస్తావిస్తున్నాడు.

*మనము మెలకువగా ఉండాలి.* యేసు వస్తాడు అనే విషయమును తెలియనివారముగా మనము చీకటిలో జీవించేవారము కాము. ఆయన రాకడను గూర్చిన సత్యము మనకు తెలుసు, గనుక ఈ సత్యపు జ్ఞానములో మనము నడుస్తాము. మనము "వెలుగు సంబంధులము" అని పౌలు అంటున్నాడు, ఎందుకంటే మనము సత్యమందు జీవిస్తున్నాము మరియు వెలుగు ద్వారా లక్ష్యము చేయబడుతున్నాము. మనము "పగటి సంబంధులము" అని ఆయన అన్నాడు ఎందుకంటే ప్రభువు దినమును దృష్టిలో ఉంచుకొని మనము మన జీవితములను జీవిస్తున్నాము. ఆ దినము వస్తుందని ఎరిగి, దాని కొరకు సిద్ధపాటు కలిగిన స్థితిలో మనము జీవిస్తున్నాము.

*మనము మత్తు లేనివారముగా ఉండాలి.* మనము నిద్రపోలేదు, కాని ఏ సమయములోనైన ఏమైనా జరుగవచ్చునేమోనని మెలకువగాను అప్రమత్తంగాను ఉన్నాము. కొందరు రాత్రివేళలో త్రాగినవారిలా ఉంటున్నారని ఆయన అన్నాడు. జీవితమును గూర్చి వారు శ్రద్ధగా లేరు మరియు సాధ్యాపసాధ్యములను గూర్చి పట్టించుకోనివారుగా ఉన్నారు. క్రైస్తవుడు జీవితమును ఆనందిస్తాడు, కాని మత్తులేమి తనకు పక్షముగా ఉంటుంది. సమస్త విషయముల యొక్క అంతమును ఏ క్షణములోనైనా చూడవచ్చునని ఆయనకు తెలుసు.

యేసు ఏ సమయములోనైనా రావచ్చుననే ఆలోచనతో ప్రతి క్రైస్తవుడు ప్రతి యుగములోను జీవించాలి. మనము మెలకువ కలిగి మత్తులేనివారముగా ఉండాలి. EC

## మత్తు లేకుండా జీవించడం (5:8-11)

థెస్సలొనీకయులు వెలుగు సంబంధులు కనుక వారు ఆశ్చర్యపడవలసిన అవసరత లేదని పౌలు చెప్పాడు. మెలుకువగా ఉంది మత్తులేకుండా ఉండవలసినదిగా వారిని కోరాడు. కాని, మత్తులేకుండా ఉండుట అంటే, కొన్ని బాధ్యతలను కూడా చెప్పట్టుట. మత్తులేనివారు ఎలా జీవిస్తారు?

*విశ్వాస ప్రేమలను కవచము.* క్రైస్తవుడు ఒక సైనికుడు, మరియు రక్షణ కవచములను ఆయన ధరించాలి. విశ్వాసము మరియు ప్రేమ అనువాటిని ధరించుకొనుటకు నిర్ణయించుకోవాలి, ఇవి తన హృదయమును భద్రపరచి సిద్ధపాటు స్థితిలో దానిని ఉంచుతాయి.

*నిరీక్షణ అను శిరస్త్రాణము.* సువార్తపట్ల ఆయన కనుబరిచిన విధేయత వలనను యేసు రక్తము వలన శుద్ధిచేయబడుట వలనను రక్షింపబడ్డాడని ఆయనకు తెలుసు. తనకు రక్షణ అనునది ప్రస్తుత వాస్తవము అలాగే భవిష్యత్తు నిరీక్షణ. గత పాపములనుండి రక్షింపబడ్డాడు, వెలుగులో నడుచుట వలన రక్షింపబడిన స్థితిలో ఉన్నాడు, మరియు పరలోకములో నిత్యజీవితము కొరకు ఎదురుచూస్తున్నాడు.

*హెచ్చరిక మాట.* క్రీస్తుకు నమ్మకస్తులుగా ఉండునట్లు ఒకనినొకడు ఆదరించుకోవాలని, ఒకరినొకరు కట్టుకొంటు క్షేమాభివృద్ధి అపేక్షించుకోవాలని, మరియు సహోదరులుగా కలిసి జీవించాలని పౌలు వారికి చెప్పాడు.

మనము నిద్రించినను మేలుకొనియున్నను, మనము కలిసియుందుము అని అంటున్నాడు. క్రీస్తు మరలా వచ్చుటకు మునుపు క్రీస్తులో మరణించుటను లేదా ఆయన వచ్చునప్పుడు జీవించే ఉండుటను గూర్చి ఈ వాక్యము మాట్లాడుతుంది (వచనములు 9, 10). మనము జీవించియున్నను లేదా మరణించియున్నను, మనము కలిసి ఉంటాము అని ఆయన అంటున్నాడు. ఈ జీవితములోనూ రాబోయే జీవితములోనూ క్రైస్తవులు కలిసే ఉంటారు.

మత్తులేకుండా ఉండడం అనేది మూడు దిశలలో ఉంటుంది: ప్రభువు పట్ల, సహోదరుల పట్ల, మరియు భవిష్యత్తు పట్ల. మన ప్రభువు పట్లను, మన ప్రభువు ప్రజల పట్లను, మరియు ప్రభువు రాకడ పట్లను మనము మత్తులేనివారముగా, అనగా తెలివికలిగి ఉండాలి. EC

## దినములన్నిటి యొక్క దినము (5:1-11)

విశ్వాసులైన క్రైస్తవులకు యేసు యొక్క రాకడ నిరీక్షణను కలిగిస్తుంది. భవిష్యత్తును గూర్చిన నిరీక్షణ ఇస్తుంది గనుక, అది సమాధానమును మరియు ఇప్పుడు ఆదరణను కూడా ఇస్తుంది.

యేసు యొక్క రాకడ కొరకు మనము ఎదురుచూస్తుండగా, ఆ గొప్ప దినము కొరకు సిద్ధపాటుతో మనము జీవించాలి. 1 థెస్సలొనీకయులు 5వ అధ్యాయము ఈ విషయమును గురించే మాట్లాడుతుంది. థెస్సలొనీకయలో ఉన్న క్రైస్తవులను

ప్రోత్సహించుటకు యేసు రాకడను గూర్చిన చర్చ పొందుపరచబడింది, యేసు తిరిగి వస్తాడని వారికి తెలియకో లేదా వారు దేవునికి వ్యతిరేకమైన జీవితమును జీవిస్తూ తన రాకడ కొరకు సిద్ధపడి లేరనో ఇది ఇవ్వబడలేదు. తన రాకడను గూర్చి వారికి బాగుగానే తెలుసునని మరియు మంచి జీవితములనే వారు జీవిస్తున్నారని తెలియజేయునట్లు ఈ వాక్యభాగము "మీకు వ్రాయనక్కరలేదు" అనే మాటలతో మొదలై (5:1), "మీరిప్పుడు చేయుచున్నట్టుగానే" అనే మాటతో ముగుస్తుంది (5:11). వారు అప్పటికే చేస్తున్నదానిని ఆధారము చేసికొని, మరింత ప్రభావవంతమైన జీవితమును జీవించునట్లు ఎదగవలసినదిగా పౌలు థెస్సలొనీకయులను కోరుతున్నాడు.

యేసు రాకడను గూర్చి మరిన్ని వాస్తవములను మనం తెలుసుకొను కొలదీ, మన జీవితములను అంతటి జ్ఞానవంతముగా జీవించగలము మరియు ఆ రాకడ కొరకు అంతటి సిద్ధముగా ఉండగలము. ఆయన యొక్క రాకడ ఎలా ఉంటుంది, మరియు మనము సిద్ధముగా ఎలా ఉండగలము?

*తన రాక కొరకు సిద్ధపడి ఉండుట* (5:1-3). యేసు యొక్క రాకడను గూర్చిన నిశ్చయతను గూర్చి పౌలు మాట్లాడాడు (5:1). కాని ఆ రాకడ యొక్క సమయమును గూర్చిన అనిశ్చితిని గూర్చి కూడా మాట్లాడాడు. యౌవన థెస్సలొనీకయుల సంఘముచే ఈ రెండు సందేశములు అంగీకరించబడ్డాయి.

ఒక విషయముపై బోధించిన తరువాత ఆ విషయముపై మరింత బోధ అవసరము ఉండదని బోధకులముగా మనము కొన్నిసార్లు అనుకుంటుంటాము. ఈ సందేశము వారికి విసుగును పుట్టించుట లేదు; పునరావృతము చేయబడాలి అని దేవుడే ఇచ్చిన సందేశము అది. ఈ సంఘము ఎదుగుటకు మరియు పరిణితి పొందుటకు ఈ సందేశము ఉపయోగపడుతుంది.

అసలు ఆ సందేశము ఏమిటి? ప్రభువు యొక్క రాకడ అకస్మాత్తుగా మరియు అనుకోనివిధంగా ఉంటుందని, రాత్రివేళ దొంగ వచ్చినట్లుగా అది ఉంటుందని చెప్పే సందేశమే అది (5:2). యేసు రాకడను ముందుగానే అంచనా వేయుటకు ప్రయత్నించిన మత నాయకులు ఈ వాక్యభాగమును అంగీకరించరు. వారు చేసే వ్యాఖ్యలు కేవలం నిరాధారమైన ఊహాగానాలే. అట్టి వ్యాఖ్యలను అనుసరించేవారు తమ విశ్వాసమును దేవుని వాక్యముపై కాక మనుష్యులపై ఉంచుతున్నారు. వారు అనివార్యంగానే నిరుత్సాహపడిపోతారు. దీనికి విరుద్ధముగా, ఈ నాయకులు, పౌలు వలె, యేసు రాకడ యొక్క నిశ్చయతను మరియు దాని సమయము యొక్కఅనిశ్చయతను గూర్చిన దేవుని సందేశమును విశ్వసించారు.

థెస్సలొనీకయులు క్రైస్తవులుగా అయినప్పుడు, యేసు వారిని రక్షిస్తాడని వారికి తెలుసు. వారు దేవుని కృప క్రింద ఉంటారని మరియు తద్వారా వారి పాపముల యొక్క పర్యవసానముల నుండి తప్పించుకొనగలరని వారికి తెలుసు (1:10 చూడండి). యేసు తిరిగి రాడని మరియు వారు తమ పాపములను బట్టి లెక్క

అప్పుజెప్పవలసిన అవసరత లేదని కొందరు చెప్తున్నారు. వారి భద్రతను ఏది కూడా కదిలించలేదని వారు అనుకుంటున్నారు. యేసు యొక్క రాకడ అవిశ్వాసులైన వారికి శిక్షను నాశనమును తీసుకువస్తుంది. స్త్రీ యొక్క ప్రసవ వేదనలాగా, అది అకస్మాత్తుగా వస్తుంది (5:3). తనపై తమ విశ్వాసమును ఉంచుకొనిన వారినందరినీ తీసుకొనివెళ్లుటకు యేసు వస్తాడు. విశ్వాసము లేనివారు వారి పాపముల యొక్క ఫలమును అనుభవిస్తారు.

యేసు యొక్క ఆకస్మిక రాకడ క్రైస్తవులను భయభ్రాంతులను చేసి విధేయులుగా చేయుటకు ఉద్దేశించబడలేదు. ఈ విషయముపై సత్యమును గూర్చి వారికి బాగుగానే తెలిసియున్నది. దేవుని పక్షమున ఉండుటవలనను మరియు వారి ఆత్మీయ సంక్షేమము యేసు సంరక్షణలో ఉండుటవలనను కలిగే లాభములను గూర్చి వారికి పునఃనిశ్చయత కలిగించుటకు ఈ సందేశము ఇవ్వబడినది. ఈలోగా, యేసు కోరుతున్న ఆ జీవితములను వారు జీవించగలుగుతారు.

యేసు రాకడ యొక్క నిశ్చయతను గూర్చి మనము ఒప్పించబడ్డామా లేదా? ఏ సమయములోనైనా అది జరుగవచ్చునని మనము గ్రహించగలుగుతున్నామా? మన దైనందిన జీవితములలో దీనిని మన మదిలో ఉంచుకొనగలుగుతున్నామా? ఈ గొప్ప సత్యమును గూర్చి ప్రతి వారము మరియు ప్రతి దినము కూడా మనంతట మనము జ్ఞప్తికి తెచ్చుకోవడం చాలా మంచిది!

*వెలుగు సంబంధులముగా ఉండుట* (5:4-7). క్రొత్తనిబంధనలో, వెలుగు మరియు పగలు తరచూ దేవునితో అనుసంధానముగా చూపబడ్డాయి; చీకటి మరియు రాత్రి తరచూ సాతానుతో అనుసంధానముగా చూపబడ్డాయి. “దేవుడు వెలుగైయున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు” అని మనము చెప్పబడ్డాము (1 యోహాను 1:5). యేసు “లోకమునకు వెలుగు”గా పిలువబడ్డాడు (యోహాను 8:12). దేవుని వెంబడించువారు “వెలుగుకు చెందినవారు”గా చెప్పబడ్డారు (ఎఫెసీ. 5:8). విరుద్ధముగా, సాతాను “అంధకారసంబంధమైన అధికారము” ఉన్నది (కొలస్సి. 1:13), మరియు వాడిని వెంబడించువారు “చీకటిలో నడుచువారు”గా చెప్పబడ్డారు (యోహాను 12:35).

ఈ భావములు దేవుని స్వభావమునకును సాతాను స్వభావమునకును మధ్యనున్న వ్యత్యాసాన్ని ఎత్తిచూపుతున్నాయి. దేవుని వాక్యము ఎప్పుడూ సత్యము (యోహాను 17:17), కాని సాతాను అబద్ధికుడును అబద్ధములకు జనకుడునైయున్నాడు (యోహాను 8:44). దేవుడు మనలను దత్తతు తీసుకున్నాడు గనుక, మనము “వెలుగు సంబంధులము మరియు పగటి సంబంధులము” (5:5) అని క్రైస్తవులుగా ఉన్న మనకు ఈ పత్రిక జ్ఞాపకము చేస్తుంది.

దేవునికి సాతాను మధ్య వైబేధ్యం ఎలా ఉందో, దేవుని పక్షమున ఉన్నవారికిని సాతాను పక్షమున ఉన్నవారికిని మధ్య కూడా వైబేధ్యం ఉండాలి (5:5-7). పరలోకమున ఉన్న మన తండ్రికి మనము నిజమైన శిష్యులమైతే, మనము ఆయన

వలె ఉంటాము. మన తండ్రివలె మనము ఎలా ఉండగలము? మనము ప్రవర్తించు విధానము ద్వారా! ఈ ప్రవర్తననే “మెలకువగా ఉండి మత్తు లేకుండా ఉండుట” అనబడుతుంది (వచనము 6). లెక్కలేని ప్రవర్తన లేదా మత్తుతో కూడిన మనస్సు ఎలా ప్రవర్తించాలో అనే విషయములపై సరైన నిర్ణయములను తీసుకోవడాన్ని కష్టతరం చేస్తాయి.

థెస్సలొనీకయలో, క్రైస్తవులుగా మారినవారు తమ విశ్వాసమును బట్టి శ్రమలను అనుభవిస్తున్నారు. వారు దేవుని అనుసరించకుండా ఉంచుటకు సాతాను తను చేయగలిగినదంతా చేస్తున్నాడు. ఒకవేళ వ్యక్తి మెలుకువగా ఉండక తన ఇంద్రియములపై నిగ్రహము లేకుండా ఉంటే విగ్రహమును ఆరాధించునట్లు అట్టివాడు ప్రేరేపింపబడుట ఎంతటి తేలిక కదా! ఒకడు అనైతికతతోను దుష్టత్వముతోను నిండుకొనిన జీవన విధానములో పాలుపొందాలని తన చుట్టూ ఉన్న వారు కోరుతున్నప్పుడు వాటిలో పాలుపొందడం ఎంతటి సునాయాసం కదా! తమ పాత విధానములలోనికి జారిపోవుట చాలా తేలికయైన మరియు ప్రసిద్ధిగాంచిన పని.

తమ చుట్టూ ఉన్న అనేకమైన శోధనలను జయించుటకు, వారు మాట్లాడే ప్రతి మాట చేసే ప్రతి క్రియ నిజమైన దేవుని గౌరవించునట్లు చేయుటకు, ఆ క్రైస్తవులకు మెలకువ కలిగిన మనసులు అవసరమైయున్నాయి. వారు చాలా ప్రత్యేకమైన వారు, మరియు దీనిని బట్టే ప్రజలు వారిని హింసించేవారు; కాని వారు ఎవరి బిడ్డలో - అంటే దేవుని పిల్లలని ప్రజలకు చూపించగలిగారు.

మన విషయం ఏమిటి? మనము మెలకువగాను స్వయం-నిగ్రహముతోనూ ఉంటున్నామా, లేక మన ధనమును వృధాగా వెచ్చించునట్లు, దేవుని నామమును వ్యర్థముగా ఉచ్చరించునట్లు, లేదా ఇతరులు ఇట్టి కార్యములలో నిమగ్నులౌతున్నారు గనుక మన ఉద్యోగులను కూడా మోసగించుటకు ప్రేరేపించబడుతున్నామా? అనేకులను ఆకర్షితులను చేసే సాతాను యొక్క వ్యర్థమైన మరియు నాశానాత్మకమైన ఈ కాలయాపనలలో పాలుపొందకుండా ఉన్నట్లయితే మనము ప్రత్యేకముగా ఉండగలుగుతాము. మాదకద్రవ్యములను లేదా మద్యపానమును మనము నిరాకరించినట్లయితే మనము చాలా ప్రత్యేకముగా అగుపడతాము, ఎందుకంటే మనము మెలకువగా ఉండుటకు మరియు మన ఇంద్రియములపై నిగ్రహశక్తి కలిగియుండుటకు మనము ఆశిస్తున్నాము గనుక. మన ప్రతిష్టను దిగజార్చే లేదా చెడ్డయైన మాదిరిని నిలిపే ఆ స్థలములకు మనము వెళ్లకుండా ఉండగలిగితే మనము ప్రత్యేకముగా నిలుస్తాము. చీకటి లోకములో వెలుగు సంబంధులముగా జీవించగలిగినట్లయితే మనము గుర్తించబడగలుగుతాము. ఫిలిప్పీలో ఉన్న క్రైస్తవులు హెచ్చరించబడినట్లుగానే, “మీరు మూర్ఖులైన వక్రజనము మధ్య, నిరపరాధులును నిష్కళంకులును అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు, సణుగులును సంశయములును మాని, సమస్త కార్యములను చేయుడి. అట్టి జనము మధ్యను . . . లోకమందు జ్యోతులవలె కనబడుచున్నారు” (ఫిలిప్పీ. 2:15).

దేవునివలె ఉండుటకు, యేసు వలె జీవించుటకు, “ప్రియులైన పిల్లలవలె దేవుని పోలి నడుచుకొను”టకు (ఎఫెసీ. 5:1) ఈ దినములలో మనము హెచ్చరించబడుతున్నట్లుగానే, ఆ కాలమందు క్రైస్తవులు కూడా హెచ్చరించబడ్డారు. మనము మన పరలోక తండ్రిని పోలి ఉన్నామా? “అతడు స్వయానా తన పరలోక తండ్రిని పోలినవాడుగా ఉన్నాడు” అని ఇతరులు మన గురించి చెప్పగలరా? అది అన్ని అభినందనల కంటే ఉత్తమమైన అభినందన అవుతుంది!

*దేవుని యొక్క కవచములను ధరించుకొనుట* (5:8-10). ఈ విధమైన జీవితమును జీవించుటకు థెస్సలొనీకయులు తమను తాము ఎలా సిద్ధపరచుకున్నారు? వారు మెలకువగా ఉండి సాతాను యొక్క సవాళ్లను ఎదుర్కొనుటకు ఎలా సిద్ధపడగలిగారు? దేవుడు అనుగ్రహించుచున్న వనరులను వినియోగించుకొనుట ద్వారా! దేవుని వలె ఉండటం అనేది సహజంగా వచ్చేయదు. వారి సొంత స్వాభావికతను అనుసరించి దేవుని అనుసరించలేరు. తమ సొంత అభిలాషలను తీర్చుకొనుట ద్వారా దేవుని పిల్లలుగా ఉండలేరు. వారు దేవుని ఒక్క పనిముట్లను ఉపయోగించుకోవాలి, “విశ్వాస ప్రేమలను కవచము, రక్షణ నిరీక్షణయను శిరస్త్రాణమును ధరించు”కొవాలి (5:8). వారిని గూర్చిన దేవుని ప్రధానమైన ఉద్దేశము వారి రక్షణ, మరియు ఇదే వారికి కూడా ముఖ్యమైన ఉద్దేశముగా ఉండాలి. దేవుడు వారికి సహాయము చేస్తాడు.

దేవుడు మన రక్షణను కూడా కోరుతున్నాడు, మరియు చీకటి రాజ్యము యొక్క బెదురులను ఎదుర్కొనుటకు ఆయన మనలను సిద్ధపరుస్తాడు. మనము ఏ పనిముట్లను ప్రయోగించాలని దేవుడు ఆశిస్తున్నాడు? విశ్వాసము, ప్రేమ మరియు నిరీక్షణ.

మనము దేవునిపై ఆధారపడినప్పుడు, ఆయన మరియు తోటి సహోదరులను ప్రేమించినప్పుడు, మరియు మన నిత్యమైన సంక్షేమము కొరకు ఆయనవైపు చూచినప్పుడు, చీకటి లోకములో జ్యోతులవలె ప్రకాశిస్తాము. మనము చీకటి రాజ్యమును మరియు దాని రాజైన సాతానును ఎదురించగలుగుతాము. ఏ విధంగా అయితే పిల్లలు తమ తల్లిదండ్రులను ప్రేమించి, వారిపై నమ్మకాన్ని ఉంచి, ఆధారపడతారో, అదేవిధంగా మన తండ్రి చేతులలో మన జీవితములను మనము పెట్టాలి. ఆయనపై ఆధారపడాలి, “ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి” (1 పేతురు 5:7).

*ఒకనినొకడు సహాయము చేసుకొనుట* (5:11). దేవుడు మన తండ్రి గనుక, మనము సహోదరులము మరియు సహోదరీలము; మనము దేవుని కుటుంబము. సంఘములో సభ్యులముగా మన కుటుంబమునకు సహాయపడటం చాలా ప్రాముఖ్యమైన విషయము.

ఆత్మీయమైన మన సహోదరీసహోదరులకు సహాయపడుటకు దేవుడు మనకు కొన్ని నిర్దేశాలు ఇచ్చాడు: “. . . యొకనినొకడు ఆదరించి యొకనినొకడు క్షేమాభివృద్ధి

కలుగజేయుడి" (5:11). ఇదేనా మన గమనము? మన సహోదరీ సహుదరుల వైపు చూచి, "అతనికి క్షేమాభివృద్ధి కలుగునట్లు నేను అతనిని ప్రోత్సహిస్తున్నాను" అని? మనలో ఒకరిని గూర్చి తోటి క్రైస్తవుడు, "నేను కట్టబడులాగున నన్ను ప్రోత్సహిస్తున్నా నా ఆలోచించగలుగుతున్నామా సహోదరుడు లేదా సహోదరి అదిగో ఉన్నారు" అని చెప్పగలుగుతున్నారా?

చీకటితో ఆవరించబడియున్న వెలుగు రాజ్యములో, ఈ క్రైస్తవులు కేవలం దేవుని రాజ్యములో మాత్రమే భాగస్తులు కాదని, దేవుని కుటుంబములో కూడా భాగమై యున్నారని తరచూ జ్ఞాపకము చేయబడాలి అని దేవుడు భావించాడు. ఈ విధంగా ఉండునట్లు మనకు సహాయము చేయుటకు, ఊత నిచ్చుటకు, ప్రోత్సహించుటకు, మనపట్ల సానుభూతి చూపుటకు, హెచ్చరించుటకు మరియు మనలను ప్రేమించుటకు నిమిత్తము సహోదరులు మరియు సహోదరీలచే నిండుకొనిన సంఘమును కలిగియుండుట కంటే మరి శ్రేష్ఠమైన విధానము మనకు ఏముంటుంది?

క్రైస్తవులముగా మనకు ఒంటరితనమనే భావన, విడిచిపెట్టబడ్డాము అనే భావన, మనగూర్చి ఇతరులు అసలు పట్టించుకోవట్లేదు లేదా మనము ఇక్కడ మనగలగలేము అనే భావనలు ఉండకూడదు. మనకు నిత్యమైన ఆధారమునిచ్చుటకు మన తోటి క్రైస్తవులు ఉన్నారు - కేవలం మనము బ్రదికియుండునట్లు మాత్రమే కాక మనము కట్టబడులాగునాను బలపరచబడులాగునను, తద్వారా మనము ఎదిగి పరిణితి పొందునట్లు సహాయపడుటకు కూడా వారు మనకు ఉన్నారు.

ఈ విధముగా సంఘములో ఎల్లప్పుడూ ఎందుకు జరుగుటలేదు? ఈవిధమైన సహాయమును గూర్చి బహుశ మనము ఇంతకు ముందు బోధింపబడలేదేమో. మనము బోధింపబడియున్నను కూడా ఈ సందేశమును ఒకవేళ మన హృదయములో భద్రపరచుకోలేదేమో. సహాయము చేయుటకు లేదా వేడుకొనుటకు మనము కొంత ఇబ్బందిగా భావిస్తున్నావేమో.

ఈ విషయమై దేవుడు కోరుతున్నది చేయుట అనునది ప్రతి క్రైస్తవుని, ప్రతి కుటుంబము యొక్క, ప్రతి సంఘము యొక్క, ప్రతి సంఘపెద్ద యొక్క, ప్రతి ప్రసంగీకుని యొక్క, ప్రతి బోధకుని యొక్క పనిగా భావించాలి. తన కుటుంబములోని ప్రతి ఒక్కరు సహాయము చేయాలని మరియు ఈ విధమైన జీవితము జీవించుట ద్వారా సహాయము చేయబడాలని కూడా దేవుడు కోరుతున్నాడు. ఈ విధమైన సహాయము మనలను క్రీస్తు యొక్క రాకడ కొరకు సిద్ధపరుస్తుంది!

*ముగింపు.* యేసు యొక్క రాకడ ఈ జీవితమునకు ముగింపు మరియు నమ్మకమైన క్రైస్తవునికి ఇంతకంటే శ్రేష్ఠమైన జీవితమునకు ఒక నాంది పలుకుతుంది. ఆ రాకడలో మరియు దాని యొక్క నూతన జీవితములో పాలుపొందుట ప్రతి క్రైస్తవుని యొక్క గురియై ఉండాలి.

ఈ సంఘటనను మనము ఆశక్తితో ఎదురు చూస్తున్నామా? మన పెదాలతోను

లేదా మన మనస్సులతోను కాక, మన జీవితములతో కూడా ఈ ప్రశ్నకు సమాధానము చెప్పాలి. మనము వెలుగు సంబంధులముగా జీవిస్తూ మన సహోదరీసహోదరులు మనతో దేవుని వెలుగులో నడుస్తుండగా వారికి సహాయము చేస్తుండాలి. TP

## మీ నాయకులు (5:12, 13)

ప్రయోగాత్మకమైన కొన్ని అన్వయింపుల పరంపరకు కొనసాగే ముందు, వారి స్థానిక సంఘములను నడిపించే వారిపట్ల సరియైన గౌరవాన్ని చూపించవలసినదిగా పౌలు థెస్సలొనీకయులను హెచ్చరిస్తున్నాడు.

ఈ నాయకులు ఎవరు? వారిని వివరించుటకు మూడు పదసమూహములు ప్రయోగించబడ్డాయి: వారితో కూడా ప్రయాస పడిన వారు వీరు, వారికి పైగా ఉంచబడిన వీరు, మరియు వారికి బుద్ధిచెప్తున్న వారు కూడా వీరు. ఈ మాటలలో కొన్ని మాటలు సంఘనాయకులందరికీ, అంటే సంఘపెద్దలతో సహా, వర్తించేవిగా ఉన్నాయి.

*మీ నాయకుల యొక్క పనిని అభినందించండి* (వచనము 12). “ప్రయాస” అను పదమునకు ప్రయోగించబడిన పదము కష్టపడి ప్రయాసపడుట అను అర్థమును కలిగియుంది. సంఘము కొరకు చాలా కష్టతరమైన పనిలో నిమగ్నమౌతున్న ప్రయస పడువారిగా ఈ నాయకులు ఉన్నారు. ఈ విధమైన ప్రయాస సరిగా అభినందించబడాలి.

*మీ నాయకులను మిక్కిలి ఘనముగా ఎంచుడి* (వచనము 13). ఈ మనుష్యులు ఉన్నతమైన స్థానములో ఉంచబడాలి. ఈ పదము 3:10లో కూడా ప్రయోగించబడినది అని మనము చూసాము. ఈ పదము క్రొత్తనిబంధనలో కేవలం మూడు సార్లు మాత్రమే ప్రయోగించబడింది: ఈ వచనములో, 3:10, మరియు ఎఫెసీ. 3:20లో ప్రతి సందర్భములో దీనికి ఒక ప్రత్యేకమైన ప్రయోగం ఉంది. ఇక్కడ ఈ పదము “మిక్కిలి ఘనముగా” అని అనువదించబడింది; 3:10లో (తెలుగు బైబిల్ లో 3:9) “అత్యధికముగా” అని అనువదించబడింది; మరియు ఎఫెసీయులకు 3:20లో “అత్యధికముగా” అని అనువదించబడింది. వేరే మాటలలో చెప్పాలంటే, ఈ మనుష్యులు ప్రత్యేకమైన గౌరవమును పొందాలి.

*మీ నాయకులను ప్రేమించుడి.* వారు చేస్తున్న పని యొక్క ప్రాధాన్యతను మనము గుర్తిస్తుండగా ప్రేమతో వారిని గౌరవించాలి.

దేవుని నాయకులు వారు దేనికొరకు అలా ఉన్నారో - అంటే దైవికమైన ప్రణాళికలో ఒక ప్రత్యేకమైన పాత్రను పోషించే విలువైన మనుష్యులు - ముందుగా గ్రహింపబడలి. దేవుని తిరస్కరించకుండా దేవుని యొక్క ఏర్పాటును ఎవరు తిరస్కరించలేరు కదా. EC

## ఇతరుల పట్ల సరియైన ప్రవర్తన కలిగియుండుట (5:13-15)

ఇక్కడ కొన్ని ఆజ్ఞల జాబితా ఉంది. మనము విధేయత చూపించవలసిన క్రొత్తనిబంధన ఆజ్ఞలన్నిటిని పొందుపరచి ఒక జాబితా తయారుచేయడం చాలా సవాలుతో కూడిన విషయం. ఇక్కడ ఉన్న జాబితా ఒక నాందిగా ఉండవచ్చు. ఇతర ప్రజలతో ఉంచుకొనవలసిన సంబంధములను గూర్చి పౌలు మాట్లాడుతూ ఈ జాబితాను ప్రారంభిస్తున్నాడు. క్రీస్తును పోలిన ఆత్మను మనము చూపించవలసిన నాలుగు విధములైన గుంపులను గూర్చి పౌలు ఇక్కడ ప్రస్తావిస్తున్నాడు.

*అక్రమముగా నడుచుకొనువారి యెడల.* అక్రమముగా నడుచుకొను మనుష్యుడు సరిచేయబడాలి. "అక్రమము" అను పదమునకు ప్రయోగించబడిన పదము "తప్పటడుగు వేసే" అను అర్థమునిస్తుంది. ఇది "బద్ధకము"గా కూడా అనువదించబడింది. అట్టి వాడిని గద్దించుట ద్వారా మరియు తన జీవితమును సరిచేసుకొనులాగున సహాయపడుతూ బలమైన ప్రేమను చూపాలి.

*ధైర్యము చెడినవారు మరియు బలహీనుల యెడల.* "ధైర్యము చెడినవారి"కి మన ప్రోత్సాహము అవసరము; "బలహీనులు" మన సహాయమును కోరతారు. ధైర్యము చెడినవారు మన హృదయములలో ఉన్నారని మరియు మనము వారిని గూర్చి చాలా ఆలోచిస్తున్నామని వారికి తెలియజేయబడాలి. ఆత్మీయంగా బలహీనులు "పట్టుకొనబడాలి" మరియు వారి చుట్టూ ఉన్న దుష్ట శక్తులకు వారు అప్పగింపబడకూడదు. ఈ ఆత్మీయ యుద్ధంలో వారు మాత్రమే ఒంటరిగా లేరు అని వారు చాలా మృదువుగా తెలియజేయబడాలి.

*దుష్టులు, మనకు కీడు చేయువారి యెడల.* మనము కీడుకు కీడు చేయకూడదు, కాని కీడుకు మంచి చేయాలి. మనపట్ల ప్రవర్తించినట్లుగానే మనము కూడా కీడుచేయువారి పట్ల ప్రవర్తిస్తే, మనము క్రైస్తవులముగా కాక, కీడు చేయువారివలెనే జీవిస్తున్నాము.

*మనుష్యులందరి యెడల.* ప్రతి ఒక్కరి పట్ల మనము సహనము కలిగియుండాలి. ప్రజలందరికి మంచి చేయబద్ధులమై యున్నాము. మృదువైన ఆత్మను మరియు దీర్ఘశాంతముతో కూడిన సహనమును మనుష్యులందరి యెడల చూపించాలి మనము. మనము మనలను ఉపేక్షించుకొని మన వ్యక్తిగత ఆశలకంటే కూడా ఇతరుల క్షేమమును ఎక్కువగా ఎంచాలి.

జీవితములో అత్యధికమైన భాగము ఇతరులతో సంబంధములతో కూడుకొనియుంటుంది. మనము జీవించవలసిన కలిసి పనిచేయవలసిన వివిధ రకాలైన ప్రజలందరినీ గూర్చి పౌలు మాట్లాడుటలేదు, కాని నాలుగు ప్రధానమైన మనుష్యులను గూర్చి మాట్లాడుతున్నాడు. ఈ గుంపులో ప్రతిఒక్కరితో మనము ప్రవర్తించే విధానములో క్రీస్తును పోలిన ఆ ప్రవర్తన కనబడుతుంది. EC

## ఇతరులతో క్రైస్తవులు కలిగి ఉండవలసిన సంబంధము (5:12-15)

సంఘము అనునది విశాలపరచబడిన ఒక కుటుంబము. 1 తిమోతి 3:5లో పౌలు మాట్లాడుతూ, "ఎవడైనను తన యింటివారిని ఏలనేరక పోయినయెడల అతడు దేవుని సంఘమును ఏలాగు పాలించును?" అని అంటాడు. "దేవుని సంఘము" అనునది దేవుని యొక్క విశాలమైన కుటుంబము అని పౌలు స్పష్టముగా సూచిస్తున్నాడు.

భౌతిక కుటుంబములలో సభ్యులుగా, మనకు తల్లిదండ్రుల పట్ల, అన్నదమ్ముల పట్ల, అక్కచెల్లెళ్ళ పట్ల, మరియు పొరుగువారి పట్ల బాధ్యతలు ఉన్నాయి. అదే విధముగా, దేవుని కుంటుంబములో సభ్యులుగా సంఘ నాయకులు, ఇతర క్రైస్తవులు మరియు ప్రజలందరి పట్ల మనకు బాధ్యతలు ఉన్నాయి.

*సంఘపు నాయకులపట్ల మన సంబంధము.* థెస్సలొనీకయలోని నాయకులు "ప్రభువునందు" నడిపిస్తున్నారు అని పౌలు వ్రాసాడు (వచనము 12). వారి నాయకత్వము భౌతికమైన విషయములలో కాదు, కాని ఆత్మ సంబంధమైన విషయములలో మరియు, వారు స్థానికముగా ఉండి వారిని నడిపించారే గాని ("మీలో ప్రయాసపడుచు"), దూరములో ఉండి కాదు. ఆ సంబంధమును గూర్చి వివరిస్తూ, ఆయన ఉద్దేశించి వ్రాస్తున్న ఆ నాయకుల గూర్చి కూడా వారితో మాట్లాడుతున్నాడు. ఈ నాయకులు కలిగియున్న ఆ లక్షణములను ఈయన ప్రస్తావిస్తున్నాడు.

మొదటిగా, థెస్సలొనీకయలోని నాయకులు "[వారిలో] ప్రయాసపడుచు" ఉన్నారని అంటున్నాడు: నాయకత్వము అనేది అలక్ష్యముగా ఉండేది కాదు. నిజమైన నాయకులు సంఘములో ప్రభువుని క్రియాశీలకంగా సేవిస్తారు, అంటే థెస్సలొనీకయలోని నాయకులు చేసినట్లుగానే.

రెండవదిగా, "ప్రభువునందు [వారికి] పైవారైయున్నారు" ఈ నాయకులు. NEB అనువాదము "మీ నాయకులుగా ఉన్నారు" అని అనువదిస్తుంది. వారిని నడిపించుటను మరియు ఆ సంఘమును "ప్రభువునందు" నిర్దేశించుటను గూర్చిన బాధ్యత యొక్క బరువును ఈ మనుష్యులు భరిస్తున్నారు.

మూడవదిగా, ఈ మనుష్యులు "[సంఘమునకు] బుద్ధిచెప్పువారు"గా ఉన్నారు. సంఘములోని బాధ్యతాయుతమైన నాయకులు హెచ్చరిస్తూ, ప్రోత్సహిస్తూ, బుద్ధిచెప్తూ ఉంటారు. అది సహోదర ఆలోచనలోనైనా (1 కొరింథీ. 4:14 చూడండి) లేదా బహిరంగ ఉపదేశంలోనైనా (తీతుకు 1:9 చూడండి), నమ్మకముగా ఉండునట్లు సహోదరులకు బోధించుటకు నాయకులు మార్గములు అన్వేషించాలి.

పేరు తెలుపబడని ఈ నాయకులు ఎవరు అసలు? "మీకు పైవారై ఉండిన" అను క్రియాపదమునకు గ్రీకు సరిపదము προΐστημι (*proistēmi*). దీనికి అర్థము "పాలించు, నిర్దేశించు, తలగా ఉండు."[50] ఈ పదము 1 తిమోతి 5:17లో కూడా, పౌలు పెద్దల పనిని గూర్చి చర్చిస్తున్నప్పుడు ప్రయోగించబడింది. "పైగా" ఉండుట అనేది కేవలం పెద్దల పనికి మాత్రమే సరితగినది. ప్రసంగీకులు లేదా సంఘపెద్దలు సంఘమునకు"పైగా" ఉన్నట్లు ఏమియు చెప్పబడలేదు. ఈ పాత్ర కేవలము

సంఘములో నాయకులకే ఇవ్వబడింది.

ఈ నాయకులు ప్రయాసపడుచూ ఉపదేశిస్తూ ఉన్నారు అనేది కూడా చాలా ప్రాముఖ్యమైనది. ఈ పనులు కూడా పెద్దలు చేసే పనులకు తగినవిగానే ఉన్నాయి. ఈ రోజుల్లో మనము పెద్దలను ఎన్నుకొనేటప్పుడు, మనము సంఘములో అప్పటికే పనిచేస్తూ సంఘమునకు ఉపదేశము చేస్తున్న వారిని ఎన్నుకొనునట్లు మనము ప్రార్ధనాపూర్వకంగా చూడాలి.

తమ నాయకుల పట్ల సభ్యులకు ఎటువంటి బాధ్యతలు ఉనాయి? మొదటిగా, మనము వారిని "మన్ననచేయాలి" (వచనము 12). వారిని మన్నన చేయులాగున మనము వారిని మరియు వారు చేస్తున్నదానిని "తెలుసు"కోవాలి. నిజముగా మన్నలను పొందాలంటే కూడా పెద్దలు అనేవారు థెస్సలొనీకయలో ఉన్నవారివలెనే ఉండాలి: ప్రయాసపడుచు, బుద్ధిచెప్తూ, మరియుపై అధికారులుగా ఉంటూ ఉండాలి.

రెండవదిగా, మనము వారిని "వారి పనినిబట్టి . . . మిక్కిలి ఘనముగా ఎంచాలి" (వచనము 13). మనము వారిని గౌరవించేటప్పుడు, ఒకవేళ వారికి విరోధమైన భావము ఏమైనా ఉంటే, వెంటనే మనము వారిదగ్గరకే వెళ్తాము. సంఘమునకు హాజరవ్వడం, పరిశుద్ధ గ్రంథ అధ్యయన కూటములకు వెళ్లడం, మరియు తప్పుడు బోధల నుండి మనలను కాపాడుకొనుట అనేటువంటి అనేకమైన ఆత్మీయ విషయములను గూర్చి వారు మనకు హెచ్చరించేటప్పుడు మనము తప్పక వింటాము. దేవుడు వారిని ప్రతిష్టించాడు గనుకనే నాయకులు సంఘములో ఉన్నారు (తీతుకు 1:5 చూడండి). మంచి కుటుంబము కలిగియుండాలంటే, మంచి నాయకులు మరియు గౌరవప్రదమైన అనుచరులు కూడా మనకు ఉండాలి.

*ఇతర క్రైస్తవులతో మన సంబంధము.* పౌలు వ్రాస్తూ, "ఒకనితో నొకడు సమాధానముగా ఉండుడి" అని అంటున్నాడు (వచనము 13b). ఇక్కడ ఆయన సభ్యుల మధ్య ఉండవలసిన సంబంధమును గూర్చి మాట్లాడుతున్నాడు. సామాజిక సంబంధములు పౌలుకు చాలా ప్రాధాన్యమైనవి, మరియు థెస్సలొనీకయలోని సంఘమునకు ఆయన వ్రాసిన పత్రికలలో ఈ విషయమును ఉద్ఘాటించాడు (వచనము 15 చూడండి). ఆయన మొత్తముగా వ్రాసిన పత్రికలలో "సహోదరులారా" అనే పదము అరువది కంటే ఎక్కువ సార్లు ప్రయోగించగా, ఈ 1 మరియు 2 థెస్సలొనీకయులు పత్రికలలోనే ఇరువది కంటే ఎక్కువ సార్లు ప్రయోగించాడు. సమాజములో కౌటుంబిక ప్రేమ యొక్క అవసరతను ఉద్ఘాటించాడు.మంచి కుటుంబమును కలిగియుండుట ఎట్లు?

ఒక విధములో అయితే, "ఒకనితో నొకడు సమాధానము"గా జీవించుట ద్వారా. మన నాయకులను ఘనముగా ఎంచుట ద్వారా లేదా వారి ఉపదేశములను వినుట ద్వారా మనము సమాధానముగా జీవించగలుగుతాము. మనము అనుకున్నట్లుగా పరిస్థితులు జరుగకుండా ఉన్నప్పుడు బహిరంగ విమర్శ చేయకుండా మనము ఉన్నట్లయితే మనము సమాధానముగా జీవించగలుగుతాము. మనలో ఉన్న ప్రతి

ఒక్కరు ఇతరుల ఆలోచనలను కూడా కొంచెం గమనించాలి. ఇతరులతో మనకు కొంత భేదాభిప్రాయము కలిగినప్పుడు, మనము ఆ వ్యక్తి దగ్గరకే వెళ్లి దానిని సరిచేసుకోవాలి (మత్తయి 5:23, 24). అసూయను లేదా మత్సరమును ఉంచుకొనకూడదు; దానిని సరి చేసుకోవాలి! మనముసమాధానములో జీవించాలని దేవుడు ఆశిస్తున్నాడు (మార్కు 9:50; 2 కొరింథీ. 13:11).

మంచి కుటుంబమును కలిగియుండుటకు మరొక విధానము "అక్రమముగా నడుస్తున్న వారికి బుద్ధిచెప్పడం" (వచనము 14). భౌతికమైన మంచి కుటుంబము ఉండాలంటే, క్రమశిక్షణ అనేది ఉండాలి. ఆత్మీయ కుటుంబము విషయములో కూడా ఇదే నిజం. అక్రమముగా నడుచుకొనువారు అంటే ఎవరు? గాడి తప్పి నడుస్తున్న ఒక సైనికుని సూచించే క్రమంలో కూడా ఈ పదము కొన్నిసార్లు ప్రయోగించబడింది. థెస్సలొనీకయలో ఉన్న ప్రత్యేకమైన అక్రమము ఏమంటే ప్రభువు చాలా త్వరగా రానైయున్నాడని చాలా మంది సహోదరులు భావిస్తున్నారు గనుక వారు పనిచేయడం మానేశారు. ఇతరులపై వారు ఆర్థికమైన భారముగా తయారై కొండెములు చెప్పుకోవడం మొదలుపెట్టారు (2 థెస్స. 3:10, 11).

అక్రమము అను పదమునకు సాధారణమైన అర్థము ఏమిటి? ప్రభువు చిత్తమునకు కలిగే ఏవిధమైన భంగపాటునైన అక్రమము అనవచ్చు. కొండెములు చెప్పుట, బద్ధకముగా కూర్చుండుట, సంఘమును విడిచిపెట్టుట, లేదా పరిశుద్ధగ్రంథ వ్యతిరేకమైన ప్రవర్తన వంటి పాప కార్యముల నుండి పశ్చాత్తాపము పొందుటకు తిరస్కరించుట.

ఈ విధమైన దారితప్పిన క్రైస్తవులకు బుద్ధిచెప్పుడని పౌలు థెస్సలొనీకయులను బ్రతిమాలాడు. ఒకవేళ విశ్వాసులైనవారు దారితప్పి తిరుగుతున్న వారికి నిజముగా బుద్ధిచెప్తూనే ఉన్నట్లయితే, వారుతమ ప్రయత్నములను "మరింత బలముగా" చేపట్టాలని పౌలు వారిని బలవంతము చేస్తున్నాడు అని Abraham Malherbe అనే రచయిత అంటున్నాడు.[51]

అవిశ్వాసులైన వారికి ఎవరు బుద్ధి చెప్పాలి? ఈ సందర్భములో పెద్దలను గూర్చి మాట్లాడుతున్నట్లుగా మనము చూచాము. వారిపై అధికమైన బాధ్యతే ఉంది, కాని పౌలు ఈ బాధ్యతను కేవలం వారికి మాతమే పరిమితం చేయలేదు. ఆయన అంటున్నాడు, "సహోదరులారా, మేము మీకు బోధించునది ఏమనగా" అని (వచనము 14). సభ్యులందరూఒకరి నొకరు చూచుకొనుచుండవలెనని ప్రోత్సహించబడ్డారు. మన ఆత్మీయమైన కుటుంబములో ప్రతిఒక్కరు నమ్మకస్తులుగా ఉండునట్లు వారికి తగినంత సహాయము చేయుటలో మనము శ్రద్ధ కనబరుస్తున్నామా లేదా అనేది మన ముందున్న పెద్ద ప్రశ్న.

"ధైర్యము చెడినవారికి ధైర్యము చెప్పుట" ద్వారా కూడా మనము మన ఆత్మీయ కుటుంబమునకు సహాయము చేయగలము (వచనము 14). "ధైర్యము చెడినవారు" అంటే హృదయములో కృంగిపోయినవారు లేదా నిరాశలో ఉన్నవారు. మరణించిన

తమ ప్రియులలో కొందరు ఆ రెండవ రాకడ దినమునందు జరుగబోయే సంఘటనలను చూడకుండా పోతున్నారే అని ఆలోచించే వారే థెస్సలొనీకయలోనిఈధైర్యము చెడినవారుగా ఉన్నారు. నిరాశలో ఉన్న మన సహోదరులు బహుశ తమ ప్రియులను కోల్పోయి ఒంటరిగా జీవిస్తూ ఉంటుండవచ్చు. బహుశ తమ ఉద్యోగములను కోల్పోయి ఉండవచ్చు లేదా కొన్ని భౌతికమైన సమస్యలవల్ల సతమతమౌతుండవచ్చు.

ధైర్యము చెడిన వారిని ఎవరినైనా మనము చూచినప్పుడు, వారిని ప్రోత్సహించాలి.మన సహోదరులను ప్రోత్సహించుట ద్వారా, మన ప్రసన్నత మరియు దయగల మాటల ద్వారా కూడా మనము వారిని పైకి ఎత్తగలుగుతాము మరియు ప్రేరేపించగలుగుతాము. ఈ బాధ్యత కేవలం సంఘునాయకులకు మాత్రమే ఇవ్వబడలేదు - ఇది క్రైస్తవులందరికీ ఇవ్వబడింది.

మన ఆత్మీయమైన కుటుంబమును మంచిదిగా చేసుకొనుటకు వేరొక విధానము "బలహీనులకు ఊత నివ్వడం" ద్వారా (వచనము 14). ఈ వచనములో, పౌలు ఆత్మీయంగా బలహీనమైనవారిని ప్రస్తావిస్తున్నాడు, కాని భౌతికపరమైన బలహీనులను కాదు (రోమా. 14:1 చూడండి). వారు రాజ్యములోనికి పుట్టారు, కాని వారి వేరులు సువార్త అనబడే ఈ మట్టిలోనికి లోతుగా వెళ్లలేదు. వారి విశ్వాసము శోధింపబడినప్పుడు, వాక్యమనే బీజము వృద్ధి చెందలేదు (మార్కు 4:17 చూడండి). ఈ విధముగా ఉన్న వారిని మీ సంఘములో ఎవరినైనా ఎరుగుదురా?

"సహోదరులు" అందరు అట్టివారికి "ఊత" మివ్వాలి. అసలు కళ్లు కనబడని ఒక మంచు వర్షములో ఇద్దరు వ్యక్తులు వెళ్తున్నారు అనుకోండి, వారిలో ఒకడి చాలా గడ్డకట్టుకొనిపోయి నిర్వీర్యమైపోయి పడిపోబోతున్నాడు అనుకోండి. పడిపోవడం అంటే చనిపోవడమే. అట్టివాడిని పట్టుకోవాలి, సురక్షిత ప్రాంతమునకు వాడిని తీసుకెళ్లాలి!

కొందరు క్రైస్తవులు "ఒకని యెడల ఒకడును . . . మేలైనదానిని అనుసరించి నడుచుకొనుటకు" చూస్తుంటారు (వచనము 15). అనుసరించి నడుచుకొనుటకు చూస్తున్న ఈ "మంచి" మన తోటి క్రైస్తవులు మరింత దైవికంగా ఉండునట్లు సహాయము చేస్తుంది. ప్రజలు మనలను నిరుత్సాహపరచినప్పుడు లేదా బాధించినప్పుడు, వారిని గూర్చి మేలైనదానినే మనము ఆలోచించాలి. అట్టి ప్రజలను "అనుసరించి నడిపించాలి," వారిని గూర్చి ప్రార్థన చేయాలి, మరియు వారిని అభినందించాలి (రోమా. 12:20, 21 చూడండి). పౌలు కేవలం నాయకులను గూర్చి మాత్రమే మాట్లాడుట లేదు, కాని థెస్సలొనీకయలోని సంఘములో ఉన్న ప్రతి సభ్యుని గూర్చి మాట్లాడుతున్నాడు. "మేలుచేత కీడును జయించు"నట్లు క్రైస్తవులందరూ సహాయము చేయాలి (రోమా. 12:21).

*మనుష్యులందరితో మన సంబంధము.* 12వ వచనము నుండి 15వ వచనముల గుండా పౌలు సంఘ నాయకులు మరియు సంఘ సభ్యులకు మధ్య ఉండవలసిన సంబంధములను గూర్చి ప్రధానంగా దృష్టిస్తున్నప్పటికీ, తన దృక్పథాన్ని

అప్పుడప్పుడు విశాలపరచి క్రైస్తవేతరులను గూర్చి కూడా మాట్లాడుతున్నాడు. "*అందరియెడల* దీర్ఘశాంతముగలవారై యుండుడి" అని ఆయన వ్రాస్తున్నాడు (వచనము 14; ఉద్ఘాటన కల్పితము); మరియు "మీరు ఒకని పై యెడల ఒకడును *మనుష్యులందరి యెడలను* మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి" అంటున్నాడు (వచనము 15; ఉద్ఘాటన కల్పితము). అటువంటి ప్రజల పట్ల మన సంబంధము ఏ విధముగా ఉండాలి?

దేవుడు క్రైస్తవేతరులను కూడా ప్రేమిస్తున్నాడు. వారు రక్షించబడాలని ఆయన ఆశిస్తున్నాడు. పేతురువ్రాస్తూ, ". . . ఎవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు" అని అంటున్నాడు (2 పేతురు 3:9). "నశించినదానిని వెదకి రక్షించుటకు . . ." యేసు వచ్చాడు (లూకా 19:10).

దేవుడు మరియు క్రీస్తువలెనే మనము కూడా ప్రజలందరినీ ప్రేమించాలి. "[మన] శత్రువులను ప్రేమించ"మని యేసు మనకు చెప్పాడు (మత్తయి 5:44). సాధ్యపడినప్పుడల్లా ప్రతి ఒక్కరితో సమాధానముగా జీవించాలి (రోమా. 12:18). మన దయాగుణమును కూడా అలక్ష్యము చేసి ప్రజలు కొన్నిసార్లు మనపట్ల చెడుగా ప్రవర్తిస్తారు, కాని పౌలు చెప్పినట్లుగా మనము ఎప్పుడు "కీడునకు ప్రతికీడు" చేయకూడదు, కాని "అందరియెడల దీర్ఘశాంతముగలవారై యుండాలి," అలాగే "మనుష్యులందరి యెడలను . . . మేలైనదానిని అనుసరించి నడుచుకోవాలి" (వచనములు 14, 15). "కాబట్టి మనకు సమయము దొరకినకొలది అందరియెడలను, . . . మేలు చేయుదము" (గలతీ. 6:10). వారి ప్రవర్తనకు అతీతంగా కూడా వారి ఆత్మలను మనము ఘనముగా ఎంచుతున్నామని అవిశ్వాసులకు మనము చూపులాగున దయగల ఈ భావములు మనలను అనుమతిస్తాయి. వారు దేవుని తట్టు తిరుగునట్లు బలవంతము చేయబడులాగునను, పశ్చాత్తాప పడి, ఆయనకు తమ జీవితములను సమర్పించుకొనులాగునను మనుష్యులందరి యెడల మేలైనదానిని అనుసరించి మనము నడుచుకొంటాము.

దేవుని కుటుంబములో సంబంధములు అనునవి ముఖ్యమైన భాగము. మన నాయకులతోను, తోటి సభ్యులతోను, యేసుక్రీస్తును గూర్చిన సువార్తను వినవలసిన అవసరతలో ఉన్న ప్రతిఒక్కరితోనూ సరిగా ప్రవర్తించులాగున దేవుడు మనకు సహాయము చేయును గాక. EE

## క్రైస్తవ ప్రవర్తనను అలవరచుకొనుట (5:16-18)

శ్రమలవలన థెస్సలొనీకయలోని సంఘమును పౌలు అకస్మాత్తుగా విడనాడుటవలన, మిగిలిన ఉపదేశములను వారికి ఇచ్చుటకు వారికి తిరిగి ఈ పత్రికను వ్రాసాడు. 16వ వచనము నుండి 18వ వచనము వరకు, మూడు క్రైస్తవ ప్రవర్తనలను గూర్చి వారికి వ్రాస్తున్నాడు: సంతోషముగా ఉండుట, ఆధారపడి ఉండుట,

మరియు కృతజ్ఞత కలిగి ఉండుట. ఈ ఆజ్ఞలను ఇచ్చుటలో, వ్యాకరణ పరంగా చూస్తే ఆయన ఆజ్ఞ రూపములో ప్రస్తుత కాలములో వ్రాస్తున్నాడు, అంటే ఈ ప్రవర్తనలను పెంపొందించుకొనుటకు క్రైస్తవులు కట్టుబడి ఉండాలి మరియు మన జీవితములలో వాటిని నిరంతరమూ చూపుతుండాలి అని అర్థము.

*సంతోషము: "ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి."* జీవితము పట్ల క్రైస్తవులకు ఉండవలసిన భావము సంతోషముతో కూడిన భావము. మన గత పాపముల నుండి దేవుడు రక్షణను అనుగ్రహించాడు, "[మన] పాపములను కడిగి[వేసాడు]" (అపొ. 22:16). నమ్మకముగా ఉన్నట్లయితే మన కొరకు పరలోకములో స్వాస్థ్యమును ఉంచుతానని ప్రతిజ్ఞ చేసాడు (ఎఫెసీ. 1:13, 14). కాబట్టి, మన రక్షణను గూర్చి మనము కూడాపౌలుతో సంతోషకరమైన స్పందనలో కలిసి: "ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి" అని చెప్పాలి (ఫిలిప్పీ. 4:4).

జీవితములో సమస్యలు ఉన్నప్పటికీ కూడా, మంచి సమయములలోను చెడు సమయములలోను క్రైస్తవులముగా మనము సంతోషముగా ఉండగలము. ఫిలిప్పీయులకు 4:4ను పౌలు వ్రాసినప్పుడు, ఆయన చెరసాలలో ఉన్నాడు. ఆయన థెస్సలొనీకయులకు వ్రాసినప్పుడు, వారు శ్రమాలలో మరియు వేదనలలో ఉన్నారు. ఈశ్రమలు మరియు బాధలు ఉన్నప్పటికీ, మనము సంతోషముగా ఉండగలము ఎందుకంటే ఇప్పుడు మనము అనుభవిస్తున్న ప్రతి అనుభవము కంటే మన బాహ్యాపరమైన స్వాస్థ్యము చాలా గొప్పది.

*ఆధారపడుట: "యెడతెగక ప్రార్థన చేయుడి."* ఏ పిల్లవాడు కూడా స్వయం-సంతృప్తిగల వాడు కాదు, మరియు మనము ఆత్మీయమైన పిల్లలము (యిర్మీ. 10:23 చూడండి). మనకు దేవుడు అవసరం. కాబట్టి, ఆయన చేసినదానికి కృతజ్ఞత చెప్తున్నప్పుడైనా (2 కొరింథీ. 9:15) లేదా శోధనలలో ఆయన సహాయమును వేడుకుంటున్నప్పుడైనా (అపొ. 4:29), ప్రార్థన ద్వారా మనము ఆయనతో సంబంధంలో ఉండాలి.

"యెడతెగక ప్రార్థన చేయు[చుండుట]" అంటే ఎప్పుడు ప్రార్థనే చేస్తూ ఉండటం కాదు. ఐహిక సంబంధమైన, దైనందిన కార్యక్రమములలో కూడాఎల్లప్పుడూ దేవునితో మాట్లాడులాగున ఆయనపై ఆధారపడునట్లు చేసే ఆ ఆలోచనను అనుభవించడమే దీని అర్థము (ఎఫెసీ. 6:18; లూకా 18:1 చూడండి). మనము బండి నడుపుతున్నపుడైనా లేదా నడుస్తూ ఉన్నప్పుడైనా దేవునితో మాట్లాడవచ్చు (మన కన్నులు మూసుకొనకుండా కూడా ప్రార్థించవచ్చు). దేవుడు వింటాడు!

అన్నివేళలలో ప్రార్థించునప్పుడు, దేవుని గూర్చిన మన అవసరతను మనం గుర్తిస్తున్నాము - ఆయనపై మనము ఉంచుకున్న ఆధారాన్ని చూపుతున్నాము. ఒక బిడ్డకు ఏ విధంగా తల్లిదండ్రులు అవసరమో, మనకు కూడా ఎల్లప్పుడూ దేవుడు అవసరం. "యెడతెగక ప్రార్థన చేయుటకు," అంటే మనము దేవునిపై ఎంతగా

ఆధారపడుతున్నామో ఆయనకు చూపునట్లు, మనకుదేవుడు సహాయము చేయును గాక!

*కృతజ్ఞత చెల్లించుట. "ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి."* 17వ వచనములోపౌలు ప్రస్తావించిన ప్రార్థన ప్రత్యేకంగా కృతజ్ఞతా ప్రార్థన. కృతజ్ఞత చెల్లించుట అనేది, ఒకరిపట్ల లేదా ఒక విషయము పట్ల కృతజ్ఞతాభావము కలిగియుండుట కంటే ఎక్కువైనది. ఆ భావమును దేవునికి వ్యక్తము చేయడం అది.ఒక భర్తనుముప్పది సంవత్సరములుగా తనకు పెండ్లిభార్యగా ఉంటున్న వ్యక్తి నీవు నన్ను ఇంకను ప్రేమిస్తున్నావా అని అడిగినప్పుడు, "నేను ఒకసారి నీకు చెప్పాను నేను నిన్ను ప్రేమిస్తున్నాను అని, ఇంకా ఒకవేళ నేను నా మనస్సును గనుక మార్చుకున్నట్లయితే, నీకు తప్పకుండా తెలియజేస్తాను" అని బదులిచ్చిన ఆ భర్తలా మనం ఉండుటకు ప్రయత్నించకూడదు. దీనికి బదులు, తనపట్ల మన ప్రేమను వ్యక్తపరచాలని దేవుడు భావిస్తున్నాడు.ఆయన ఏదో అది మన నుండి కోరుకుంటున్నాడు గనుక మనలను ఆ విధంగా చేయమనడంలేదు కాని, మనము ఆయనపై ఎంతగా ఆధారపడుతున్నామో మనము గుర్తించాలని ఆయనకు తెలుసుగనుక అలా చేయమని అంటున్నాడు.

కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి అని పౌలు చేసిన ఆజ్ఞలో "ప్రతి విషయమునందును" అనే మాటను కూడాఇక్కడ జోడించాడు అని మనము గమనించాలి. ఫిలిప్పీయులకు 4:11లో పౌలు వ్రాస్తూ, "నేనేస్థితిలో ఉన్నను ఆ స్థితిలో సంతృప్తి కలిగియుండ నేర్చుకొని యున్నాను" అని అంటున్నాడు. మనము కేవలము "సమాధానము మరియు అభివృద్ధిని బట్టే కాక, బాధను బట్టి మరియు శ్రమలను బట్టి కూడా" దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలని (అపొ. 5:41) McGarvey మరియు Pendleton అనువారల ద్వారా జ్ఞాపకము చేయబడ్డాము.[52] అవి ఆత్మీయ ఎదుగుదలకు అవకాశములు కావచ్చు.

"యేసుక్రీస్తునందు [మన] విషయములో దేవుని చిత్తము" ఇదే గనుక మనము కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి. ఇది పౌలు ఆశో లేక ప్రసంగీకుని ఆశో కాదు, అది దేవుని ఆశ! మన కుటుంబములను బట్టి, ఆహారమును బట్టి, వస్త్రములను బట్టి, గృహములను బట్టి, శోధనలను బట్టి, మరియు సమస్యలను బట్టి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నామా?

మనము సంతోషముగా ఉండాలి, ఆధారపడి ఉండాలి, మరియు దేవుని పట్ల కృతజ్ఞత కలిగిన పిల్లలముగా ఉండాలి. ఒక తండ్రివలె ఆయన ఎల్లప్పుడూ మనలను గూర్చి చింతిస్తున్నాడు. మనము మన కృతజ్ఞతా భావమును చూపుతూ ఆయనకు కుమారులముగా కుమార్తెలముగా ఈ సరియైన క్రైస్తవ లక్షణములను పెంపొందించుకొందుము గాక! EE

## అరికట్టవలసిన కొన్ని తీవ్రతలు (5:19-21)

ఒక అంత్యము నుండి మరొక అంత్యము వరకు తీవ్రతరము చేసుకోవడం ప్రజలకు ఉన్న ఒక అలవాటు. 19-21వ వచనములలో, థెస్సలొనీకయుల సంఘములో కొందరు కలిగియున్న కొన్ని అంత్యమైన ఆలోచనలను గూర్చి (అతి ఆలోచనలు) పౌలు ప్రస్తావిస్తున్నాడు. పౌలు అధ్యయనములో, సమతుల్యత చాలా ప్రాముఖ్యం. మధ్యే మార్గాన్ని ఎంచుకోవాలని సంఘమును బ్రతిమలాడు. ఆయనవారిని అరికట్టమని చెబుతున్న ఆ అంత్యములు ఏమైయున్నవి?

*పరిశుద్ధఆత్మను గూర్చిన అతి ఆలోచనలు.* పౌలు వ్రాస్తూ, "ఆత్మను ఆర్పకుడి" అని అన్నాడు. ఇక్కడ దైవత్వములో మూడవ వ్యక్తి అయిన పరిశుద్ధఆత్మను గూర్చి మాట్లాడుతున్నాడు. దేవునికి విధేయులుగా ఉండేవారికి అప్పుడును, ఇప్పుడును కూడా పరిశుద్ధ ఆత్మ ఇవ్వబడుతుంది (అపొ. 5:32). పెంతెకొస్తు పండుగ దినమున అపొస్తలులు పరిశుద్ధ ఆత్మతో నిండుకున్నారు అని లూకా నమోదు చేస్తున్నాడు (అపొ. 2:1-4). ఆ "ఆత్మను ఆర్పకుడి" అని పౌలు తన చదువరులను బ్రతిమాలుతున్నాడు.

భాషలు మాట్లాడుట, వివేచనా వరము, అద్భుతములు చేయడం, మరియు ప్రవచించడం వంటి అద్భుతమైన ఆత్మ వరములను గూర్చి బహుశ పౌలు తమ ఆలోచనలో ఉంచుకొని ఉంటాడు (1 కొరింథీ. 12:8-11). మొదటి శతాబ్దములో కొంతమంది కలిగియున్న వరములు ఇవి.అట్టి వరములను ఎందుకు వారు అణగద్రొక్కాలని అనుకుంటారు? ఎందుకంటే కొంతమంది ఈ వరములు ఉన్నాయని అబద్ధాలు చెప్తున్నారు కనుక (1 యోహాను 4:1 చూడండి). నిజమైనభక్తి చేసే కొంతమంది ఖచ్చితమైన వారిని అబద్ధ ప్రవక్తలు మరియు సమస్యలను సృష్టించువారు నిరాశపరుస్తున్నారు గనుక వారిలో ఇది అతి స్పందనకు దారితీసింది.

అద్భుతమైన వరములను శబ్దములతో వెల్లడిచేయుట వలన, పరిణితి లేని క్రైస్తవులు తమ వద్ద సూచక క్రియలు చేసే వరము ఉన్నదని ఎవరు చెప్పినా వినుటకు వేగిరపడుతున్నారు, మరియు ఈ వరములు కలిగిన నాయకులు వాటిని ప్రయోగించుటకు వెనుకాడుతున్నారు. కొరింథులో ఉన్న సమస్యకు ఇక్కడి అతి ధోరణి పూర్తి వ్యతిరేకముగా ఉంది (1 కొరింథీ. 14). ఈ ఆర్పివేయడం అంత ఆత్మ యొక్క అగ్నిపై చల్లని నీళ్లు పోసి, దేవుని సందేశమును ఆటంకపరచేదిగా ఉంది.

నేటి కాలమునకు ఇది ఎలా వర్తిస్తుంది? ఈ విధమైన అద్భుతములను చేసే వరములను ఆత్మ ఇంకను ఇవ్వడం లేదు గనుక, ఆయన నిజంగా ఇటువంటి వరములు ఇస్తున్నాడు అని వాదించుటకు ఈ వాక్యభాగమును కొందరు దుర్వినియోగపరచుకుంటున్నారు. ఒకే విధముగా మనము ఆత్మను ఆర్పలేము. కాని, అంత్యములైన తీర్పులను (అతితీర్పులను) అరికట్టమని చెప్తున్న పౌలు యొక్క సందేశము మనము వినవలసిన ఒక నియమముగా ఉంది.

మనకు ఇష్టములేని వాటిని ప్రజలు చేసేటప్పుడు వారిపట్ల మనకు విపరీత

ధోరణులు ఉంటాయి. తమ వంచనలకు ప్రసిద్ధులైన కపటమైన దూరదర్శన సువార్తీకులు మనకున్నారు. కాబట్టి, ప్రసంగీకులు అందరు (ఆ విషయానికొస్తే, క్రైస్తవులు అందరు) వేషధారులే అని కొందరు అంటుంటారు. ఇది సమతుల్యత లేని వాదన. కొందరు ప్రసంగీకులు పొరపాటున క్రొత్తనిబంధనలో సంఘమును గూర్చి ఉన్న విధానమును బోధించరు, కాని ప్రతి ఒక్కరు ఇటువంటి పొరపాట్లనే చేస్తారు అని అనుమానించే శోధన నుండి మనము తప్పుకోవాలి. నిక్కచ్చియైన సందేశమును వినకుండా మన చెవులను మూసుకొనునట్లు భయమును మరియు చిరాకును అపవాది ప్రయోగిస్తాడు. ప్రసంగీకులను అందరిని అనుమానిస్తూ పొతే, ఆత్మ చెప్పే సందేశాన్ని మనము ఎన్నడు వినలేమేమో.

*ప్రవచనమును గూర్చిన అతి ఆలోచనలు.* పౌలు వ్రాస్తూ, "ప్రవచించుటను నిర్లక్ష్యము చేయకుడి" అని అంటున్నాడు. పౌలు చాలా బాగా సిఫార్సు చేసిన ఒక అద్భుతమైన వరము ఇది (1 కొరింథీ. 14:5 చూడండి). అయినప్పటికీ, కొందరు ప్రవక్తలుగా తమను తాము చెప్పుకుంటున్నారు గనుక, కొన్నివాస్తవమైన ప్రవచన వాక్యములు కూడా థెస్సలొనీకయులచే తృణీకరింపబడుతున్నాయి. అతిగా స్పందించవద్దని పౌలు అంటున్నాడు, ఎందుకంటే అది దేవుని నుండి వచ్చే నిజమైన ప్రత్యక్షతలను తృణీకరించేట్లు చేస్తుంది గనుక.

నేటి కాలమునకు ఇది ఎలా వర్తిస్తుంది? మరలా, అద్భుతకరముగా ప్రేరేపితమవుతున్న ప్రవచనము మనకు ఇకను లేదు, కానీ ప్రసంగీకులపట్ల, బోధకులపట్ల, లేదా పెద్దలపట్ల మనము కొన్నిసార్లు విపరీత ధోరణిలో స్పందించే ప్రమాదం ఉంది. సంఘములో మనము లేఖన విరుద్ధమైన ప్రసంగమును విన్నట్లయితే, ప్రసంగములన్ని లేదా బోధ అంతయు ఇలానే ఉంటుందని మనంతట మనం ఊహించుకొకూడదు. "ఈ అతి ధోరణులను విస్మరించండి, దేవుని వాక్యమును అలక్ష్యము చేయవద్దు" అని పౌలు చెప్తాడు! నిజముగా పరిశుద్ధ గ్రందానుసారమైన వాక్యము బోధింపబడుతున్నప్పుడు, దానిని మనము అలక్ష్యము చేయకూడదు, కాని అంగీకరించాలి! EE

## వివేచించుట నేర్చుకోవడం: "సమస్తమును పరీక్షించుట" (5:19-22)

సత్య అసత్య బోధలను సరిగా విభేదించమని పౌలు థెస్సలొనీకయులను బ్రతిమాలాడు. ఆయన అంటాడు, "సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి. ప్రతి విధమైన కీడునకు దూరముగా ఉండుడి" అని. మనము వినుచున్న అనేక విషయములను మనమెలా పరీక్షించగలము?

*మొదటిగా, ఇది ఒక వ్యక్తిగతమైన బాధ్యత అని గమనించడం ప్రాముఖ్యం.* అపొస్తలుల కార్యములు 17:11లో బెరయ క్రైస్తవులను గూర్చి లూకా "ఘనులు" అనివ్రాస్తాడు, ఎందుకంటే పౌలు చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతిదినమును వారు లేఖనములు పరిశోధించుచు వచ్చిరి. ప్రసంగములలో లేదా

పరిశుద్ధ గ్రంథ తరగతులలో మనము వింటున్నది పరీక్షించడం, ఆ బోధలు లేఖనానుసారమైనవా కావా అని వివేచించడం మన సొంత బాధ్యతే.

*రెండవదిగా, సత్యమైనదానిని మనం నిర్ణయించిన తరువాత, దానిని"పట్టుకొని" ఉండాలి.* మనము పట్టుకొని ఉండవలసిన ఆ "మంచి" ఏమిటి? ప్రాధమికమైన పరిశుద్ధ గ్రంథ సత్యములు గుర్తుంచుకొండి: దేవుని పట్ల ప్రేమ, క్రీస్తు పట్ల విశ్వాసము, కుటుంబము కొరకు ప్రేమ, లైంగికపవిత్రత, మరియు ఇతరులకు సేవ చేయడం. వీటినిపట్టుకోండి, నెమరవేసుకోండి, మరియు ప్రయోగించండి.

*మూడవదిగా,కీడునకు దూరముగా ఉండాలి. దానిని మీయొద్దకు లాగవద్దు; దూరంగా తోసేయండి.* కీడుతో ఏమియు చేయక ఉండండి. మనము చెడుతనము యొక్క "ప్రతి విధమైన ప్రత్యక్షత" నుండి పారిపోవాలని KJV అనువదిస్తున్నప్పటికీ, పౌలు ఇక్కడ చెడుతనమునే/కీడునే విస్మరించమని చెప్తున్నాడు, కాని దాని ప్రత్యక్షతను గూర్చి కాదు. మనము విస్మరించవలసిన నేటి కీడులు/చెడుతనములు ఏవి? గర్భస్రావము, లేఖన విరుద్ధమైన వివాహములు, స్వలింగ సంపర్క కలయికలు, పన్నుఎగ్గొట్టుటలు, మరియు అపవిత్రత వంటి కార్యముల నుండి దూరముగా పారిపోండి. EE

## పరిణితి/పరిపక్వతను గూర్చిన దేవుని ఆలోచన (5:12-23)

మనలో చాలా మందికి మన సొంత ఆత్మీయ పరిపక్వతను గూర్చి ఒక అంచనా ఉంటుంది. మన సొంత ఆత్మీయ స్థితిని గూర్చి ఇది మన సొంత అభిప్రాయము అని మనం అనుకోవచ్చు. తన పిల్లలను యొక్క పరిపక్వతనుగూర్చి దేవుడు ఎటువంటి ఆలోచన కలిగియున్నాడు? 1 థెస్సలొనీకయులు పత్రిక యొక్క ఆఖరు భాగము కేవలం "చేయవలసినవి," మరియు "చేయకూడనివి" అనే జాబితాను కలిగిన భాగముగానే అనిపించవచ్చు. వాస్తవానికి,అది పరిపక్వత కొరకు ఒక అద్భుతమైన మార్గదర్శి, పరిపక్వత చెందిన క్రైస్తవ జీవితమును గూర్చిన కొన్ని క్రియలు మరియు లక్షణములను ఇస్తుంది. మన పరిపక్వత విషయంలో దేవుని నిర్దేశాలు ఎలా ఉన్నాయి?

*మన సంబంధములలో పరిపక్వత పొందాలని* (5:12-15). క్రైస్తవ్యము అనగా ఒక సంబంధం లేదా అనుబంధం. అది క్రీస్తు ద్వారా దేవునితో స్నేహం చేయడం. తనతో మనకున్న సంబంధములు ఇతరులతో మనకున్న సంబంధములలో ప్రతిబింబించాలని దేవుడు ప్రణాళిక చేసాడు.

"ప్రియులైన పిల్లలవలె దేవునిపోలి నడుచుకొనుడి" అనేది ఎఫెసీయులకు 5:1 యొక్కఆజ్ఞ. జీవించుటను గూర్చిన ఈ నియమము దయ, ప్రేమ, మరియు క్షమాపణ అను ఉత్తమ లక్షణములను గూర్చి మాట్లాడే వాక్యభాగములో గూడుకట్టబడ్డాయి. ఇది ఈ లక్షణముల ఫలమైన క్రీస్తు యొక్క బలియాగము ద్వారా ఉదాహరించబడుతుంది.

మన సంబంధములలో దేవుని యొక్క లక్షణమును మనము ఎలా

చూపించగలము? 5:12-15 వచనములు మనము ఏమి చేయాలని కోరుతున్నవో చూడండి:

> మరియు సహోదరులారా, మీలో ప్రయాసపడుచు ప్రభువునందు మీకు పైవారైయుండి మీకు బుద్ధి చెప్పువారిని మన్నన చేసి వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము; మరియు ఒకనితో నొకడు సమాధానముగ ఉండుడి. సహోదరులారా, మేము మీకు బోధించునది ఏమనగా - అక్రమముగా నడుచుకొనువారికి బుద్ధి చెప్పుడి, ధైర్యము చెడినవారిని ధైర్యపరచుడి, బలహీనులకు ఊత నియ్యుడి, అందరియెడల దీర్ఘశాంతముగలవారై యుండుడి. ఎవడును కీడునకు ప్రతికీడు ఎవనికైనను చేయకుండా చూచుకొనుడి; మీరు ఒకనియెడల ఒకడును మనుష్యులందరి యెడలను ఎల్లప్పుడు మేలైనదానిని అనుసరించి నడుచుకొనుడి.

చాలా బద్ధకముగా ఉండే లేదా సమస్యలను సృష్టించే ప్రజలు మనకు తెలుసు.భయపడుతూ బలహీనులుగా ఉండే ప్రజలూ మనకు తెలుసు. వారిపట్ల దైవికమైన పద్ధతిలో స్పందించండి. ఇదే పరిపక్వత: వీరందరికీ మనకు సాధ్యపడినంత మంచిని అందించడం, అందరు ఎదిగి అభివృద్ధి పొందు నిమిత్తము ఒక సమాధానకరమైన వాతావరణమును సృష్టించుటకు ప్రయత్నించడం.

ఇది చాలా అవసరమైయున్న మరియు విలువైన పని. ఇది ప్రయోగములో క్రైస్తవ పరిపక్వత. ఇది దేవుని కార్యము. యేసు చేసిన పని ఇది, మరియు ఆయన దీనిని చాలా సహనముతో అది పూర్తగువరకు చేసాడు. యేసు“మేలు చేస్తూ సంచరించాడు” (అపొ. 10:38). ఇతరులకు మంచి చేయడం అనేది మన సంబంధములలో పరిపక్వతను చూపుతుంది.

ఇతరులతో మన సంబంధములను అంచనావేసుకొనేటప్పుడు మనము ఏమి చూస్తున్నాము? మనము దూరంగా ఉన్నామా, పట్టించుకోనివారముగా, మరియు వారి అవసరతల పట్ల పట్టనివారముగా ఉన్నామా? మనము ఇతరులపై పెత్తనాన్ని చేస్తూ వారు చేయవలసినది కూడా మనమే వారికి నియంతగా చెప్తున్నామా? ఇతరులతో సంబంధములో ఇవన్నియు పరిపక్వత లేని విధానములు.

ఈ విధంగా మనం ప్రవర్తిస్తే, లేదా ఈ విధంగా ప్రవర్తించుటకు మనము శోధించబడితే, ఇతరులతో వ్యవహరించేటప్పుడు ఎలా ఉండాలో అని దేవుడు చేసిన ఉపదేశములను మరలా చదవాలి. వాటిని అనుకరించుటకు మొదలుపెట్టాలి మరియు ఈ ప్రయోగములతో ఓర్పు కలిగి ఉండాలి తద్వారా మన సంబంధములలో మనము ఎదిగి పరిపక్వత పొందగలుగుతాము.

*మన వ్యక్తిగత జీవితములలో పరిపక్వత పొందాలని* (5:16-22). దేవుడు మనపట్ల కోరుతున్న విధముగా ఇతరులకు సహాయము చేయుటకు ప్రయత్నించడం మనం చేసే అతి ప్రాముఖ్యమైన పని. అది కొన్నిసార్లు చికాకుగా మరియు నీరసంగా కూడా అనిపించవచ్చు. మన ఆత్మలను ఎండిపోజేసే అంత శక్తి దీనికి ఉంటే, అప్పుడు

మనలనే మనము కట్టుకోవలసిన అవసరత ఉందని గ్రహించి, తద్వారా ఇతరులకు సహాయపడుటకు మనము తరువాత సిద్ధపడాలి. ఉత్తమమైన విధానంలో ఇది చేయుటకు, మన వ్యక్తిగత పరిపక్వతకు మనం చాలా శ్రద్ధ ఇవ్వాలి.

దీనిని ఎలా చేయగలం? ఈ ప్రశ్నకు ఇక్కడ జవాబు ఉంది:

> ఎల్లప్పుడును సంతోషముగా ఉండుడి; యెడతెగక ప్రార్థనచేయుడి; ప్రతి విషయమునందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తునందు మీ విషయములో దేవుని చిత్తము. ఆత్మను ఆర్పకుడి. ప్రవచించుటను నిర్లక్ష్యము చేయకుడి. సమస్తమును పరీక్షించి మేలైనదానిని చేపట్టుడి. ప్రతి విధమైన కీడునకును దూరముగా ఉండుడి (5:16-22).

ఆజ్ఞల జాబితాగా కనబడుతున్న ఈ భాగము పునరుజ్జీవమునకు, వ్యక్తిగత చైతన్యపరచుటకును దేవుడు ఇస్తున్న విధానము. ఈ కార్యకలాపములు క్రైస్తవులను ప్రోత్సాహపరుస్తూ పరిపక్వత దిశగా వారి పురోగమనములో వారిని నిర్మిస్తాయి.

ఈ కార్యములలో పాలుపొందినప్పుడు మన జీవితములలో ఏమి సంభవిస్తుంది? మనము సంతోషిస్తాము; మనము ప్రార్థిస్తాము; మనలను మార్చమని ఆత్మను మనము అడుగుతాము. దేవుని వాక్యముపై ఆధారపడతాము, దైవత్వమునకు ఏదైతే నిజమైన విలువగలదిగాఉంటుందో దానిని భద్రపరచుకుంటూ మన జీవితములలో దైవత్వమును పాడుచేసే దానిని విస్మరిస్తాము. ఈ లక్షణములు మరియు కార్యములన్నియు మనలనుదేవుడు మనందరమూ ఏమి కావాలని కోరుకుంటున్నాడో ఆ ప్రేమగల, క్షమించే, సహనశీల సహాయకులుగా మారునట్లు చేస్తాయి.

ఈ విలువైన కార్యములు మన జీవన శైలిలో కేవలం అప్పుడప్పుడు వచ్చే కార్యములుగా కాకుండా, ఒక భాగములుగా అగుటకుమనము ఎలా చేయగలము? మొదటిగా, అవి ప్రాముఖ్యములని, ఇంకా చెప్తే ఎదుగుదలకు చాలా అవసరము అని ముందుగా మనము నమ్మాలి. ఎవరు చెప్తున్నారు అలా? దేవుడే చెప్తున్నాడు! రెండవదిగా, వాటిని చేయడం ప్రారంభించాలి. అటువంటి ఒక ఆరంభమును ఆపివేయుటకు బహుశ కొన్ని కారణములను గూర్చి ఆలోచించవచ్చు, కాని ప్రారంభించనంత వరకు ఈ లక్షణములు మన జీవన శైలిలో భాగములు కావు - కాబట్టి మనము ముందుగ ఆరంభమును చేద్దాం! మూడవదిగా, మంచి కార్యములు చేయుటలో మనము యెడతెగక ఉండాలి. వాటిని మర్చిపోయినా లేక నిర్లక్ష్యము చేసినా, వాటిని తిరిగి గాడిలో పెట్టుటకు మనము మరింత ప్రయత్నములను చేయాలి.

*దేవును అందించే సహాయమునకు సిద్ధముగా ఉండాలని* (5:23). పరిపక్వత చెందిన జీవితములను జీవించుటకు ప్రయత్నించుటలో, మన సొంత బలహీనతలను గూర్చి మనము కొంత తెలుసుకొని ఉంటాము. మనసొంత వైఫల్యాలను గుర్తిస్తాము. దేవుడు కోరుకుంటున్నదానిని కొన్నిసార్లు మనము నిర్లక్ష్యము చేస్తాము లేదా దానిపై తిరుగుబాటు చేస్తాము. మన మీదనే మనము ఆదారపడవలసి ఉంటే, తప్పకుండా

మనము పడిపోతాము. పరిపూర్ణత అనునది కేవలం యేసు ద్వారా దేవునిలో మాత్రమే కనుగొనగలం. పరిపక్వత పొందే విషయంలో ఈ సవాలును గూర్చి దేవుడు మనకు సహాయము చేస్తాడు (చూడండి 5:23).

తన జీవితమును మరియు పరిశుద్ధతను మనతో పంచుకోవాలని ఆశపడేటువంటి దాతృత్వము కల దేవుడు మన దేవుడు. ఇది సాధ్యపరచుటకు యేసును మనకు ఇచ్చాడు. పరిపక్వత చెందిన క్రైస్తవులముగా, ప్రతి విషయములో మనము దేవుని యొక్క సహాయమును కోరుకోవాలి. ఈ జీవితములోను మరియు నిత్యత్వతములో కూడా దేవుడు మనలను చూచుకుంటాడు. మనము దేవునిపై ఆధారపడవచ్చు. మనము దేవునిపై ఆధార *పడాలి.*

*ముగింపు.* హృదయము మరియు మనస్సును గూర్చిన క్రైస్తవ పరిపక్వత మన మాటల్లోనూ క్రియలలోను బయటపడుతుంది. మనము పరిపక్వత వైపు పని చేస్తున్నట్లయితే, ఫలితములు కనబడతాయి - మనలో మాత్రమే కాదు, మన చుట్టూ, మనం ప్రభావితం చేసేవారి జీవితాలలో కూడా కనబడతాయి. మనము కొంత ప్రత్యేకముగా గుర్తించబడతాము. దేవుని ప్రజలముగా మనము గుర్తించబడతాము! దేవుడు మనతో ఉన్నప్పుడు, ఈ జీవితములో మనము పరిపక్వత పొందుతాము మరియు తరువాతి జీవితములో ఆయనతో సహవాసమును అనుభవించుటకు సిద్ధపడతాము. TP

## “చేయ కూడనివి” (5:19-22)

క్రైస్తవ్యం అనేది నిరాశావాద/ప్రతికూల ధర్మము కాదు, కానీ కొన్ని “చేయకూడనివి” కూడా అందులో ఉన్నాయి. శుభవార్తను మనం పొందాలంటే ముందుగా దుర్వార్తల నుండి మనం వెళ్లాలి. సత్యములో నడుచుట అనేది పొరపాటుకు వ్యతిరేకమును సూచిస్తుంది, పరిశుద్ధతకు సమర్పణ కలిగియుండటం అపవిత్రతను నిరాకరించడాన్ని కలిగియున్నట్లుగానే.

దేవుడుఇచ్చిన వాక్యమునకు ఒకరు నమ్మకముగా ఉన్నారా అనేది తెలుసుకొనుటకు పౌలు ఇక్కడ నాలుగు ప్రతికూల వాదములను ఇస్తున్నాడు.

*ఆత్మను ఆర్పకుడి.* “ఆర్పకుడి” అనే పదమునకు అర్థము ఆత్మను అణచివేయడం. “ప్రభువా, మా మధ్యలో ఆత్మీయత అనే ఒక జ్వాల ఉన్నట్లయితే, ఆ జ్వాలపై నీరు పోయండి” అని ఒకరు అన్నారు. ఇక్కడఅలంకారములను ఈ వ్యక్తి కలిపివేసాడు, కానీ ఆయన పై ఏమి చెప్పాలనుకున్నాడో మనకు అర్థమవుతుంది. మనము ఆత్మ యొక్క స్వరమును “ఆర్పివేయ” కూడదు లేదా “నీళ్లుపోయ” కూడదు అని 19వ వచనము చెప్తుంది.

*ప్రవచించుటను నిర్లక్ష్యము చేయకుడి.* “నిర్లక్ష్యము” చేయుట అంటే ప్రాధాన్యతను తగ్గించుట లేదా ఏదైనా విషయాన్ని చాలా తేలికగా తీసుకొనుట.

*పరీక్షించకుండా దేనిని అంగీకరించకుడి.* ప్రతియొక్క సందేశమును ఉన్నట్లుగానే

మనము అంగీకరించకూడదు. సందేశముతో మనము ఎదుర్కొనబడినప్పుడు, చాలా జాగ్రత్తగా దానిని పరీక్షించాలి, దానిని పరిశోధించాలి. అది ఒకవేళ సత్యము అని మనం కనుగొంటే, అప్పుడు దానిని మనం స్వీకరించాలి. కాబట్టి ఇక్కడి క్రమము ఏమంటే ముందు పరీక్ష ఆ తర్వాతే అంగీకారం.

*కీడులో పాలుపొందకుడి.* మనము కీడునకు వ్యతిరేకము. కాబట్టి దాని రూపములలో దేనితో కూడా పొత్తు పెట్టుకోకూడదు మనము. ప్రత్యేకముగా ప్రతివిధమైన తప్పుడు బోధకు లేదా ప్రవచనములకు మనము వ్యతిరేకం. అబద్ధ బోధకు వ్యతిరేకులుగా ఉండటమే ఈ మాట యొక్క అర్థమైయుంటుంది.

"చెడుతనము అగుపడే ప్రతి విధమైన రూపములో దాని నుండి దూరముగా పారిపొమ్మని పౌలు ఆజ్ఞాపిస్తున్నట్లుగా ఇక్కడ సాధ్యపడుతుంది; కాని, సందర్భమును మనసులో ఉంచుకొని ఇక్కడ ఇవ్వబడిన నిషిద్ధము ప్రతివిధమైన అబద్ధ ప్రవచనమునకు కూడా వర్తించేదిగా ఉన్నట్లుగా కనబడుతుంది,"[53] అని Raymond C. Kelcy వ్రాస్తున్నాడు.

ఈ నిషిద్ధములు మనకియ్యబడిన వాక్యమునకు మనము ఖచ్చితముగా ఉండునట్లు సహాయము చేస్తాయి, మరియు అవి మనలను కీడు/చెడుతనము నుండి దూరముగా ఉంచుతాయి. క్రీస్తు కొరకు జీవించే వారికి అవసరమయ్యే ఉన్నతమైన లక్షణములు ఇవి. EC

## సంపూర్ణ కోరిక (5:23, 24)

పౌలు యొక్క ముగింపు వందనములో, థెస్సలొనీకయుల కొరకు పౌలు పలికిన సుందరమైన ప్రార్థన/కోరికను మనము చూడగలము. క్రీస్తులో తన సహోదరి సహోదరులు కొరకు ప్రతీ క్రైస్తవుడు ఏమి కావాలనుకొంటున్నాడో దానిని అది వ్యక్తము చేస్తుంది.

*సంపూర్ణ పరిశుద్ధత.* దేవుని యొక్క సేవ కొరకు ప్రతీవారు తనంతటతానే వేరుగా ఉండాలని మనము కోరుకొనవలెను. సువార్తకు విధేయులైన ప్రతీ ఒక్కరూ తను క్రీస్తులోనికి మార్పు చెందినప్పుడే పరిశుద్ధతను పొందుకొనెను. ఒక కోణములో పరిశుద్ధత అనునది సాధించినది అలాగే ప్రాప్తమయ్యేటిది. కొరింథీయులు పరిశుద్ధత పొందుకొనెనని (1 కొరింథీ. 6:11), కానీ మార్పులో వారి పరిశుద్ధత సంపూర్ణము కాలేదని పౌలు క్రీస్తుతో చెప్పెను. వారు దానిలో ఎదుగవలెను. ప్రతీ దినము, మనము దేవుని చిత్తములో ఫలించుచుండగా, మనము ఇంకను మరియు ఇంకను పరిశుద్ధపరచబడతాము. దేవుని యొక్క చిత్తము కొరకు మొత్తముగా పరిశుద్ధపరచబడవలెను అనునది ప్రతీ క్రైస్తవుని లక్ష్యమై యుండవలెను.

థెస్సలొనీకయులు ఆత్మలో, జీవములో, మరియు శరీరములో సంపూర్ణ పరిశుద్ధత కలిగియుండాలని పౌలు కోరెను. జీవము మరియు ఆత్మ మధ్యనున్న వ్యత్యాసము ఏమిటి? వాటి మధ్య వ్యత్యాసము లేదని David Lipscomb

ఉద్ఘాటించెను.[54]

*విశ్వాసములో సంపూర్ణ సంరక్షణ.* యేసు రాకడ వరకు సహించవలెనని ఈ సహోదరులను పౌలు కోరెను. వారి విశ్వాసమును లేదా ఆత్మీయతను నశింపజేయుటకు అతడు ఏమైనా చేసెనా.

*యేసు వచ్చినప్పుడు సంపూర్ణ నిందారహితులుగా ఉండుట.* వారికి ఎదురే ఏవిధమైన న్యాయసంబంధమైన నింద లేకుండా యేసును ఎదుర్కొనవలెనని పౌలు తన సహోదరులను కోరెను. వారు పరిపూర్ణముగా ఉండలేరు, కానీ "నింద రహితులైన" ప్రజలుగా ఆయనను ఎదుర్కొనగలరు.

ఇదే సహోదరులను గూర్చిన సంపూర్ణ ప్రార్థన లేదా కోరిక. అది పూర్తి మరియు బాగా చుట్టబడినది - మృదువైనది, వాడికగలది, ఆత్మీయమైనది, నిత్యమైనది. ఈ కోరిక నిజమైనట్లైతే, ఏ విధమైన ప్రాముఖ్యమైనది అవసరములేదు.

ఈ కోరిక దైవిక మరియు మానవ సమీకరణతో కూడుకొనియున్నది. దేవుడు తన భాగము చేయునని పౌలు ఎరిగియుండెను. థెస్సలొనీకయులు వారి భాగమును చేస్తే, పౌలు యొక్క కోరిక నిజమవుతుంది. EC

## దేవుని యొక్క సంగ్రహావలోకనం (5:24)

దేవునిని గూర్చిన వ్యాఖ్య ఇతరుల క్రైస్తవుల కొరకు చేయదగిన అతి గొప్ప కోరికతో కూడినది. అది చిన్న వాక్యము మాత్రమే, కానీ అది దేవుని యొక్క అద్భుతమైన లక్షణాలలో ఒక దానిని మనకు గుర్తుచేస్తుంది.

"వారు ఆరాధించే దేవుని వలె ప్రజలు అగును" అని మనకు తెలుసు. ఈ స్తుతి వాక్యము ద్వారా తనను తెలుసుకొనుటకు ఈ సత్యము కారణమును ఇచ్చును: "మిమ్మును పిలుచువాడు నమ్మకమైనవాడు గనుక ఆలాగు చేయును" (5:24). ఈ సత్యము దేవుని యొక్క పోలికలోకి కొంచెం దగ్గరగుటకు సహాయపడును. ఈ వాక్యములో మనము ఏమి చూస్తాము?

*దేవుని గుణము వైపు చూచుట.* దేవుడు కలిగియున్న లక్షణాలన్నీటిలో, మనవలె పాపులును ఎక్కువగా ప్రోత్సహించే ఒకటి ఏమనగా, దేవునిని నమ్మవచ్చునన్న గ్రహింపు. దేవుడు ప్రేమ వలె, ఆయన విశ్వాసనీయుడు కూడా. ఏమి జరుగునో అనునది విషయము కాదు, ఆయన ఏమైయున్నాడో దానిలోనుండి ఎప్పుడూ కదల్చబడదు. మనకు లేదా మన చుట్టునున్న వారికి కొన్ని విషయాలు ఎందుకు జరుగుతున్నాయో మనకు తెలియకపోవచ్చు, కానీ దేవుడు తన వాగ్దానములను ఎప్పుడు నెరవేర్చును అను ప్రతిపాదనలో మనము మన విశ్వాసమును ఉంచుకొనవచ్చు.

*దేవుని కార్యములను గూర్చి ఆలోచించుట.* "అతడు ఎలా స్పందించునో మనకు తెలియదు," లేదా అతడు ఎలా స్పందించునో మనము అంచనా వేయలేము కాబట్టి, అతని చుట్టూ మనము జాగ్రత్తగా ఉండవలెను! అని ఒక వ్యక్తి గురించి అప్పుడప్పుడు

మనము చెబుతాము. ఎప్పుడు భయపడకుడి, తన గుణముతో దేవుడు ఎల్లప్పుడూ సమాధానముతో స్పందించును. దేవుడు చంచలుడుగా మరియు రెండు - ముఖములతో ఉన్నట్లు ఎవ్వరూ ఎప్పుడు కనుగొనలేరు.

*దేవుని యొక్క నిలకడను జ్ఞాపకము చేసుకొనుము.* దేవుడు నిన్న ఏమైయున్నాడో, ఈ రోజు మరియు రేపు కూడా అదేయైయుండును. దేవునియందు "ఏ చంచలత్వమును గమనా గమనములవలన కలుగు ఏ ఛాయయైనను లేదు" అని యాకోబు చెప్పెను (యాకోబు 1:17). మరో విధంగా, దేవుడు ఎన్నడు మారడు.

దేవునిని గూర్చి అంతయును తెలుసుకొనుటకు మనము ప్రారంభించకూడదు. ఆయన చాలా విస్తారమైనవాడు, చాలా అందుకోలేనివాడు, చాలా శక్తివంతుడు, అయినను మనం ఆయనను గూర్చి సత్యాలు తెలిసికోవచ్చు. తన నిజాయితీపై మన నిత్యనిరీక్షణను ఆధారము చేసుకొనవచ్చు. దీనిని గూర్చి ఆలోచించుట అనునది ఆయనతో మనలను నమ్మకంగా ఉంచుతుంది మరియు ఆయనపట్ల మన ప్రేమను అభివృద్ధిపరస్తుంది. మారుతున్న, అనిశ్చయతతో ఉన్న ఈ ప్రపంచములో అది మన హృదయములను, విశ్రాంతితో ఉంచుతుంది, ఆయనయందు నమ్మికయుంచు వారికి దేవుడు నమ్మకముగా ఉండునని మనము కనుగొనగలము. EC

## "ఎల్లప్పుడు - తగిన" అభ్యర్థనలు (5:25-27)

తమ సహోదరులకు వీడ్కోలు ఒకడు వీడ్కోలు చెప్పినప్పుడు అతడు ఏమి చెప్పును? మూడు అభ్యర్థనలు ఎల్లప్పుడూ తగినవి.

*"మా కొరకు ప్రార్థించుడి."* తిమోతి, సిల్వాను, మరియు తన గురించి ప్రార్థించమని పౌలు థెస్సలొనీకయులతో చెప్పెను. పౌలు దేవుని ఆత్మచే ప్రేరేపించబడిన అపొస్తలుడు, కానీ తన పేరును తండ్రి ముందుకు తీసుకువెళ్లవలసిన అవసరము తన సహోదరులకుందని అతడు చెప్పెను, అనునది జ్ఞాపకముంచుకొనుము. పౌలుకు ప్రార్థన అవసరమైతే, మనకు కూడా అవసరమే.

*"సహోదరులకు వందనములు తెలుపుట."* థెస్సలొనీకలో ఉన్న సహోదరీ మరియు సహోదరులలో ప్రతీవారిని అభినందించాలని పౌలు కోరుకొనెను. ఎవరినీ విడిచిపెట్టుటకు ఆయనకు ఇష్టము లేదు. అభినందనలు అనునవి సోదరుని నుంచి సోదరునికి ప్రసారమవ్వుతూ ఉంటుంది. క్రీస్తు యొక్క శరీరములోని ప్రతీ సభ్యుని ప్రాముఖ్యత వక్కాణించబడును. ప్రతీ క్రైస్తవుడు తన కుటుంబములో భాగస్తుడు, మరియు పర్యావసానముగా, కొంత శ్రద్ధ అవసరము.

అభివాద ముద్దు పరిశుద్ధముగా ఉండవలెను, కామాతురము లేదా అపవిత్ర ముద్దై యుండకూడదు. సాంప్రదాయము మరియు వంచన అనునవి లేకుండా ఉండవలెను, మరియు సామాజిక వ్యత్యాసముల నుండి, పేదలకు వ్యతిరేకముగా ఉన్న వివక్ష నుండి, ధనికుల వైపు ఉన్న పక్షపాతము నుండి తలెత్తే పక్షపాతము నుండి స్వతంత్రము ఉండవలెను. ఆ సంస్కృతిలో, ముద్దు అనునది స్వలింగ వ్యక్తుల

మధ్య జరుగుతుంది.[55]

*"బైబిలును చదువుట."* ఈ లేఖ అందరూ చదువవలెనని పౌలు కోరెను. సమూహము అంతా దానినుండి లాభము పొందుకొనులాగున దానిని బాహాటముగా చదువవలెనని అతడు ఒకవేళ ఉద్దేశించియుండవచ్చు.

వారిని చదువమని పౌలు చెప్పిన లేఖ దేవుని వాక్యము, ఎందుకనగా దానిని వ్రాయుటకు అతడు పరిశుద్ధాత్మచే ప్రేరేపించబడినాడు. వారి ముందు దేవుని వాక్యము సహోదరులకు అవసరమైయున్నది.

మనకు, ఈ అభ్యర్థన యొక్క అనువర్తనము ఒక హెచ్చరిక, "పుస్తకమును చదవండి!" దేవుని వాక్యము చదువుట మరియు ధ్యానించుటకు ఒకరికొకరు జ్ఞాపకము చేసుకొనుట అనునది ఎంత తగినది!

తన లేఖను ముగిస్తుండగా పౌలు ఏమి చెప్పెను? "మా గురించి ప్రార్థన చేయుడి. సహోదరులందరికి వందనములు తెలుపుడి. లేఖను చదువుడి." ఇంక తగిన అభ్యర్థనలు అతడు ఏమి చేసియుండవచ్చు? EC

## విడిచిపోవునప్పటి ప్రార్థన (5:28)

పౌలు యొక్క థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి పత్రిక యొక్క చివరి వరుసను ఏర్పరచే సాధారణ వాక్యము ఒక చిన్న ప్రార్థన లేదా కోరిక; "వీడ్కోలు" చెప్పుటకు ఇది ఆయన పద్ధతి.

కొన్ని పదములతో ఒక గొప్ప కోరికను ఏర్పరచవచ్చు. ఎక్కువ చెప్పుటకు ఎక్కువ సమయము ఒకడు మాట్లాడనవసరము లేదు. ఒక్క వాక్యముతో మరణములో నుండి జీవములోనికి ఒక ఆత్మను పైకెత్తవచ్చును.ఎప్పటికీ నిలిచియుండు సువార్తను పది పదములలో ఉంచవచ్చును: "ప్రభువైన యేసు క్రీస్తు కృప మీతో ఉండును గాక." ఇది ఏ విధమైన కోరిక?

*కృపను గూర్చిన కోరిక.* అనర్హమైన దయను కలిగియుండమని అయన వారిని ఎంతగానో కోరెను. వారు పొందుకొనుటకు అర్హత లేని దయను ఆయన వారి కొరకు కోరెను. ఆయన కోరిక యొక్క ఈ భాగములో నిజమైన ప్రేమ ఉన్నట్లు మనము చూస్తాము. ఇతరుల కొరకు మనము ఆ విధమైన కోరికను కలిగియుండగలమా?

*ఆధ్యాత్మిక కోరిక.* మనము ఇంకొకరి మీద కురిపించే దయ అపరిపూర్ణమైనది మరియు అసంపూర్ణమైనది, క్రీస్తు ఇచ్చే కృప పరిపూర్ణమైనది, సంపూర్ణమైనది, మహోన్నతమైనది.

*నిత్యత్వముతో చుట్టబడిన ఒక కోరిక.* క్రీస్తు యొక్క అనర్హమైన కృపను వారి*తో* కూడా ఉంచుకొనవలెనని పౌలు కోరెను. అది వారి జీవితాలలో ఎప్పుడూ కొనసాగుతూ ఉండాలన్నది అతని ప్రార్థన. నేను రక్షించబడాలి, నేను రక్షించబడుతూ ఉండాల్సిన అవసరము ఎంతైనా ఉంది. నేను క్రైస్తవునిగా మారినప్పుడు దేవుని కృపను నేను పొందుకొన్నాను, మరియు నేను క్రైస్తవ జీవితము జీవించుచున్నప్పుడు నేను దానిలో

నిలబడతాను లేదా దానిలో జీవిస్తాను. దినదినము దేవుని కృపలో యుండుట అనునది సుదూరము పై వరకు నిలబట్టగలిగే ఒకే ఆశీర్వాదము.

ఇది మూడు భాగముల కోరిక: కృప, క్రీస్తు కృప, ఎప్పటికీ క్రీస్తు కృప! క్రైస్తవుడు ఈ విధముగా కోరుకొనుటకు అది చేస్తుంది, మరియు కోరికను పొందుకొని మరియు దానిపై పనిచేసే వారిలో ఎవరిసైనా ఈ విధమైన కోరిక క్రైస్తవుని చేస్తుంది. EC

## అపొస్తలుని పత్రిక యొక్క ముగింపు (5:23-28)

సుమారు క్రీ.శ. 51లో థెస్సలొనీకలో సంఘమునకు పౌలు ఈ పత్రికను వ్రాసెను.క్రీస్తును గూర్చిన మరియు తన రాకడను గూర్చిన కొన్ని ముఖ్యమైన సత్యాలు వారు అర్థము చేసుకొనుటకు సహాయపడుటకు మరియు వారిని ప్రోత్సహించుటకు అతడు పత్రికను వ్రాసెను. ఇప్పుడు, ఈ చివరి కొన్ని వచనాలలో, థెస్సలొనీకయులకు ఉన్న తన సందేశమును అతడు ముగించెను. 5:22లో, "ప్రతి విధమైన కీడునకు దూరముగా ఉండుడి" అని పౌలు సంఘమును కోరెను. 23 నుండి 28 వరకున్న వచనాలలో, చెడును నిషేదించుటకు మరియు మంచి చేయుటకు దేవుడే శక్తి మూలమని పౌలు వారికి జ్ఞాపకము చేసెను.

*మార్పు చెందిన తనవారి కొరకు అతడు ప్రార్థించెను* (23, 24 వచనములు). తన ముగింపులో మొదటి భాగము, "సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక," అని పౌలు వ్రాసెను (23 వ). "పరిశుద్ధపరచుట" అనునది "ఆత్మ యొక్క సంస్కరణ ద్వారా ఆంతర్యమును పవిత్రపరచుట."[56]

వారు బాప్తిస్మము తీసుకొనినప్పుడు క్రైస్తవులు అంతర్యముగా పరిశుద్ధపరచబడిరి (1 కొరింథీ. 6:11). మారుమనస్సు తరువాత, వారు ఎదుగుతూ ఉండగా వారి యొక్క పరిశుద్ధతలో (కొనసాగించిన పరిశుద్ధాత్మ) ఎదుగుట కొనసాగించవలెను (2 కొరింథీ. 3:18; 1 థెస్స. 4:3 చుడండి). వాస్తవముగా, సంఘము "సంపూర్ణముగా" పరిశుద్ధపరచబడవలెనని పౌలు కోరెను. అది ఆధ్యాత్మికముగా, ఆయన వారిని కోరెను, మరియు దేవుని యొక్క ఆత్మీయ సేవ కొరకు మనము వేరుపడు లాగున పాపమును నివారించవలెనని, పవిత్రముగా ఉండవలెనని పౌలు మనలను కోరెను. "మన జీవితాలలో సేవ చేయుటలో ఎటువంటి ఆత్మీయ ఉద్దేశము కలిగియున్నాము?" అనునది మనకు మనమే అడుగుకొనవలెను.

ఈ సహోదరులను దేవుడు "కాపాడవలెనని" పౌలు కూడా ప్రార్థించెను (23 వ). మరియొక వాక్కులో, క్రీస్తులో వారికున్న విశ్వాసమును పట్టుకొనియుండమని పౌలు వారిని కోరెను. వాస్తవానికి, వారి "ఆత్మను," "మనస్సును," మరియు "శరీరమును" కాపాడవలెనని పౌలు దేవుని కోరెను.

ప్రజలు మూడు భాగములుగా కూర్చబడినారని గ్రీకులు విశ్వసించిరి: ఆత్మ,

జీవము, మరియు శరీరము. ఆత్మ నుండి తక్కువ జంతు స్వభావము కలిగినదిగా మనస్సును వారు వ్యత్యాసపరచిరి, దానిని వారు ఒక వ్యక్తి యొక్క అమరత్వ భాగముగా పరిగణించిరి. పౌలునకు ఈ తత్వశాస్త్రము గురించి తెలుసుకొనియున్నప్పటికీ, అతడు ఈ వచనములో దానిని అపాదించడం లేదు. పౌలునకు, ఆత్మ మరియు జీవము అనునవి పర్యాయపదములుగా ఉన్నవి, రెండూ "ఆంతర్యపురుషుని" గూర్చి వివరించుచున్నవి (2 కొరింథీ. 4:16). ప్రతి క్రైస్తవుడు మొత్తముగా క్రీస్తుతో సరైన సంబంధమును ఉంచుకొనవలెనని లేదా కాపాడుకొనవలెనని తన కోరిక అని చెప్పుటకు సుపరిచిత పదములను ఆయన మనుష్యుని వర్ణించుటకు ఒకవేళ ఉపయోగిస్తుండవచ్చును.

క్రైస్తవులు "మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితముగా ఉండునట్లు కాపాడబడుదురు గాక" అని పౌలు ప్రార్థించెను (23 వ). ఖచ్చితముగా సాతాను ఎల్లప్పుడూ ఆరోపణలు చేస్తుంది, కానీ క్రైస్తవులు నివారించబడి మరియు దేవునిచే నీతిమంతులని ప్రకటించబడును. క్రీస్తు యొక్క రెండవ రాకడలో నిందారహితులు అను ప్రకటన సంభవించును. ఈ రాకడను గూర్చి పౌలు చాలా ఎక్కువగా మాట్లాడెను (4:13-5:11). క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, నమ్మకస్తులు అంగీకరించబడును మరియు తిరుగుబాటు చేయువారు తిరస్కరించబడతారు. ఆ సందర్భములో థెస్సలొనీకయులు నిందారహితులుగా ఉండి మరియు అంగీకరించబడవలెనని పౌలు ప్రార్థించుచుండెను.

24వ వచనములో, దేవుడు వారి నిందారహితమును "ఆలాగు . . . చేయును" అని పౌలు ప్రార్థించెను. ఇక్కడ, దేవునిని "సమాధాన కర్తగా" అతడు వివరించెను (23వ). పౌలు తరచూ అతనిని "సమాధాన కర్త" అని పిలచెను (రోమా. 15:33; 2 కొరింథీ. 13:11 చూడండి). దేవుడు "సమాధాన కర్త" దానిలో అతడు శాంతియుతమైన పైఖరితో పరిగణించబడెను. మానవజాతి ఇంకను ఆయనకు వ్యతిరేకముగా తిరుగుబాటులో ఉండగా, ఆయన సమాధాన అర్పణను, తన కుమారుడైన యేసును పంపెను (రోమా. 5:8 చూడండి). ఆయనలో మానవజాతి సమాధానపడులాగున అయన తన కుమారుని ఇచ్చెను (2 కొరింథీ. 5:19). నిజానికి, అతడు "సమాధాన కర్త," వంతెనలను నిర్మించువాడు.

"ఆలాగు చేయును" అనునది విశ్వాసము యొక్క వ్యక్తీకరణము వాస్తవానికి థెస్సలొనీకయులతో ఉన్న సంబంధములో తన ఒడంబడిక యొక్క భాగమును అతడు కాపాడుకొనును ఎందుకనగా అతడు "నమ్మకస్తుడు" (24వ). దేవుడు ఎప్పుడూ తన వాగ్దానములను నెరవేర్చును. క్రీస్తు మరలా వచ్చునంతవరకు తన పిల్లలు పరిశుద్ధులుగా మరియు నిందారహితులుగా ఉండుటకు సంరక్షించుకొనుట చూచుటకు తాను తన యొక్క భాగమును చేయును.

మరియొక వైపు, క్రైస్తవులు తమ భాగమును చేయవలెను. "దేవుని ప్రేమలో [మనంతటకు మనము] కాచుకొని యుండవలెను" అని యూదా చెప్పినట్లు మనము

చెప్పవలెను (21వ). మనము ఆయనను గైకొనవలెను (యోహాను 14:23). మనము చేస్తే, చివరి దినమున మన పరిశుద్ధతను ఆయన ఫలవంతము చేయును.

28వ వచనములో, "మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడైయుండును గాక," అని పౌలు ప్రార్థించెను. ఆయన సాధారణముగా ఈ విధమైన ప్రార్థనతో తన పత్రికలను ముగించును (2 కొరింథీ. 13:14 చూడండి). "కృప" అనుదానికి గ్రీకు పదము χάρις (*charis*), మరియు దాని అర్థము ఒకరి దయను కలిగియుండుట.[57] థెస్సలొనీక సహోదరులు దేవుని దయను కలిగియుండాలని మరియు ఆయనతో మంచి సంబంధములో నిలిచియుండాలని అతడు ప్రార్థించెను.

పరిశుద్ధత కొరకు మరియు థెస్సలొనీక సంఘము యొక్క సంరక్షణ కొరకు పౌలు ప్రార్థించిన విధముగా, సంఘ స్థితి కొరకు ప్రార్థించుట మనము, కూడా, గుర్తించుకొనవలెను.నమ్మకస్తులుగా ఉండుటకు మనము మన భాగమును చేస్తే, దేవుడు తన వంతును చేయును. ఆ పద్ధతిలో, మహా తీర్పు దినమున తన సింహాసనము ముందు సంఘము "నిందారహితముగా" నిలబడును.

*సహోదరుల ప్రార్థనల కొరకు అతడు అడిగెను* (25వ). పౌలు ప్రార్థనలో విశ్వసించెను. తన కొరకు ప్రార్థించమని అతడు తరచూ ఇతరులను అడిగెను (2 థెస్స. 3:1; కొలస్సి. 4:3; ఎఫెసీ. 6:18; రోమా. 15:30 చూడండి). "నీతిమంతుని యొక్క శక్తివంతమైన ప్రార్థన ఎక్కువగా సాధించును," అని యాకోబు చెప్పెను. Elijah M. Hickok వ్రాసెను,

> అసాధారణమైన పద్ధతుల ద్వారా నేను తెలుసుకొనలేదు,
> కానీ దేవుడు మన ప్రార్థనలకు జవాబిచ్చునని నాకు తెలుసు
> ప్రార్థన ఎల్లప్పుడూ వినబడెను అను చెప్పు
> తన వాక్యమును అతడు ఇచ్చెనని నాకు తెలుసు.
> మరియు త్వరగా లేదా ఆలస్యముగా జవాబిచ్చునని
> మరియు అందుకు నేను ప్రార్థించి మరియు మౌనముగా వేచియుందును.[58]

ఈ రోజు నాయకులు ప్రార్థనల కోసము అడుగుతారు. కొన్నిసార్లు రాష్ట్రముల యొక్క నాయకులూ కూడా తమ దేశ పౌరులను ప్రార్థనా అవసరతను కోరతారు. మనము అనుగుణముగా నడుచుకొనవలెనని పౌలు చెప్పెను: "మనము సంపూర్ణ భక్తియు మాన్యతయు కలిగి, నెమ్మదిగాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము, అన్నిటికంటె ముఖ్యముగా మనుష్యులందరికొరకును రాజులకొరకును అధికారులకొరకును . . . చేయవలెనని హెచ్చరించుచున్నాను" (1 తిమోతి 2:1, 2). పెద్దలు సంఘ ప్రార్థనలను అడిగేవారు. దేవుని సహాయము కొరకు అలంటి ప్రజలు వారి అవసరతను తెలుసుకొన్నప్పుడు, వారి కొరకు ప్రార్థించుటకు మనము ప్రేరేపించబడినట్టుగా అనుభూతి చెందుతాము.

*అతడు రెండు ఆజ్ఞలను ఇచ్చెను* (26, 27 వచనములు). మొదటిగా, "పవిత్రమైన ముద్దుపెట్టుకొని" ఒకరికొకరు వందనము చేసుకొనుడి అని పౌలు

థెస్సలొనీకయులతో చెప్పెను (26వ). క్రొత్త నిబంధనలో "పవిత్రమైన ముద్దును" గూర్చి అనేక సార్లు పేర్కొనబడినది (రోమా. 16:16; 1 కొరింథీ. 16:20; 1 పేతురు 5:14). ఆ సంస్కృతిలో ఒకరినొకరు ఆ విధముగా వందనము తెలుపుకొనుట అనునది సాధారణ పద్ధతి. ఇది క్రైస్తత్వము వ్యవస్థాపనకు ముందు ఉన్నది మరియు అనేక సంస్కృతులలో ఇప్పటికీ కొనసాగుతుంది.

"పవిత్రమైన" లేక "ప్రేమ ముద్దుగా" చేయవలెనని ఈ విధమైన వందనమునకు క్రైస్తవుల యొక్క సహకారము అందించినది. ఒకరికొకరకున్న వందనములు అనునవి కేవలము ఒక ఆచారముగా కాక, నిజాయితీగా ఉండవలెను అనునది వ్యత్యాసము. ఈ రోజు పౌలు ఇక్కడ ఉన్నట్లైతే, "సహోదరులతో మరియు సహోదరీలతో చేతులు కలుపమని, అతడు చెప్పియుండేవాడు. మీరు చొరవ తీసుకోండి - స్నేహ స్వభావమును కలిగియుండుడి! మీరు చేతులు కలుపుట అనునది నిజమైనదని మీరు సందేహపడకండి." వందనమునకు, సందర్శనకు మరియు ఒకరితో ఒకరు సహవాసమునకు మనము సమయమును కేటాయించుకోనవలెను.

రెండవదిగా, "సహోదరులందరికి ఈ పత్రిక చదివి వినిపించవలెనని" పౌలు సంఘముతో చెప్పెను (27వ). "ప్రభువు" మీద తన భాద్యతలు నివేదిస్తూ, పౌలు ఈ ఆజ్ఞను గంభీరమైనదిగా తీసుకొనెను. ఇంకొక పదాలలో, ఈ పదములు దైవత్వ అధికారమును మోస్తున్నాయని అతడు సూచించెను. "నేను మీకు ఆనబెట్టుచున్నాను," అని అతడు చెప్పెను. "ఆనబెట్టు" అను పదము ἐνορκίζω (*enorkizō*) అను గ్రీకు పదము నుండి వచ్చినది. Robertson ప్రకారము, ప్రమాణము క్రింద ఒకని పెట్టుట అను ఒక పాత పాదములో దాని అర్థము యొక్క మూలాలు ఉన్నాయి.[59] థెస్సలొనీకయులు విధేయులైన లేదా కాకపోయినా సాక్షులుగా ఉండుటకు ప్రభువు యొక్క తన పిలుపు మీద ఈ ఒడంబడిక గంభీరము చేయబడియున్నది. సంఘము యొక్క సభ్యులందరికీ తన ఆదేశాలు బహిర్గాతముగా చదువవలెనని పౌలు కోరెను. బైబిలు అధ్యయన సమయమునకు ఇటువంటి పటనం సరూపముగా నున్నది.

థెస్సలొనీకయులు పట్ల ఉన్న పౌలు యొక్క నివేదన అనునది దేవుని వాక్యమును కలిసి అధ్యయనము చేయుట అని ఒకడు హేతుబద్ధముగా కనుగొనియుండవచ్చు. అలాగైతే, ఈ రోజు క్రైస్తవులతో పౌలు యొక్క ఆజ్ఞ మాట్లాడుతుంది. దేవుని వాక్యమును విని మరియు దానిని అధ్యయనము చేయవలసిన అవసరము మనకున్నది. సంఘముగా మనము దానిని అధ్యయనము చేయవలెను.

థెస్సలొనీక సంఘము విశ్వాసములో ఎలా అభివృద్ధి చెందినది అను దాని గూర్చి పౌలు గొప్ప ఆందోళన కలిగియున్నాడు. ఆ సంఘమునకు ఉన్న తన సందేశాలు మన సమూహమునకు కూడా సంబంధించినదే. "మరియు మీరు నావలన ఏమి నేర్చుకొని అంగీకరించితిరో, నాయందున్నట్టుగా ఏవి వింటిరో ఏవి చూచితిరో, అట్టివాటిని చేయుడి;

అప్పుడు సమాధానకర్తయగు దేవుడు మీకు తోడై యుండును," అని అతడు ఫిలిప్పీయులకు వ్రాసెను (ఫిలిప్పీ. 4:9). పౌలు యొక్కా హిత బోధలు మనము వినాలి, పొందుకోవాలి, నేర్చుకోవాలి మరియు అనుసరించాలి. ఇతర క్రైస్తవుల కొరకు మనము ప్రార్థించాలి, ఇతరులకు మన గూర్చి ప్రార్థించమని అడగాలి, నిజాయితీ గా ఇతర క్రైస్తవులకు వందనములు తెలుపవలెను, మరియు వాక్యములు అధ్యయనము చేయవలెను. ఇలా చేయుట వలన, సమాధానకర్తయగు దేవుడు మనకు తోడైయుండును. EE

## చూడు, ప్రేమించు, మరియు జీవించు (5:1-25)

ఈ థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి పత్రిక వెలుగు పుత్రులుగా జీవించుట అను నేపథ్యము గూర్చి వక్కాణిస్తుంది. క్రైస్తవుడు సత్యము యొక్క ప్రకాశించు సూర్యకాంతి యొక్క సంతానము. భవిష్యత్తును గూర్చి అతడు హోమీ మరియు నమ్మకమును కలిగియున్నాడు. అతడు ఎక్కడికి వెళుతున్నాడో అతనికి తెలుసు ఎందుకనగా భావిష్యతులో ఏమి జరుగుతుందో అతనికి తెలుసు.

*చూడు! ఆ దినము వైపు చూడు* (5:1-11). వెలుగు సంతానము క్రీస్తు దినము కొరకు చూతురు. "సహోదరులారా, ఆ కాలములను గూర్చియు ఆ సమయములనుగూర్చియు మీకు వ్రాయనక్కరలేదు," అని పౌలు చెప్పెను (1వ). "కాలము" మరియు "సమయము" అను పదములు జరగబోవు సంగతులను గూర్చి చెప్పే పదములు, అవేవనగా మన ప్రభువు రాకడ మరియు అంత్య తీర్పు.

"దీనిని గూర్చి మీకు వ్రాయనక్కరలేదు," అని అతడు చెప్పెను. 4:9లో, సహోదర ప్రేమను గూర్చి అతడు అదే వ్యక్తికరణను ఉపయోగించెను, "సహోదరప్రేమను గూర్చి మీకు వ్రాయనక్కరలేదు; మీరు ఒకని నొకడు ప్రేమించుటకు దేవునిచేతనే నేర్పబడితిరి" అని అతడు చెప్పెను. చివరి సంగతులను గూర్చి అతడు వ్రాయనక్కరలేదు ఎందుకనగా ఆ దినము ఎప్పుడో వారికీ తెలియదు అని వారు బాగా సంపూర్ణముగా తెలుసుకొనియున్నారు.

రాత్రివేళ దొంగ ఎలా వచ్చునో అలా రక్షకుడు వచ్చును. దొంగ ఎలా వచ్చును? తన రాకను గూర్చి మీకు మెయిల్ లో ఆహ్వానము వస్తుందా? కాదు, అతడు అప్రకటితముగా మరియు చాటింపు లేకుండా వచ్చును. "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు గని యెవడును నశింపవలెనని యిచ్ఛయింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతముగలవాడై యున్నాడు . . ." అని రెండవ పేతురు 3:9, 10 చెప్పుచున్నవి.

రెండవ రాకడను గూర్చిన సిద్ధాంతమునకు మరియు ఆచరణాత్మక నైతికతకు మధ్య కలిసి చేరే, ఒక వలయము ఉన్నది. ప్రభువు దినమును గూర్చిన పేతురు యొక్క వాక్కులలో ఇది కనిపిస్తుంది, ". . . ఆ దినమున ఆకాశములు మహా ధ్వనితో

గతించిపోవును, పంచభూతములు మిక్కటమైన వేండ్రముతో లయమైపోవును, భూమియు దానిమీదనున్న కృత్యములును కాలిపోవును. ఇవన్నియు ఇట్లు లయమైపోవునవి గనుక . . . *మీరు పరిశుద్ధమైన ప్రవర్తనతోను భక్తితోను ఎంతో జాగ్రత్తగలవారై యుండవలెను*" (2 పేతురు 3:10,11; వక్కాణము చేర్చబడినది).

అతడు తిరిగి వచ్చును అను సత్యము మనము జీవించు విధానము పై ఒక ప్రభావము కలిగియుండాలి. తన రెండవ రాకడను గూర్చిన సత్యము మనము నేడు ఎలా జీవిస్తున్నామో అనుదానిపై ప్రభావితము చేయకపోతే, ఈ భాగము యొక్క పాటము యొక్క ముఖ్య ఉద్దేశములోనికి నిజముగా తీసుకొనిపోబడలేము.

*ప్రేమించు! నీకొరకు ప్రయాసపడువారిని ప్రేమించు* (5:12, 13). వారి మధ్యలో ప్రయసపడువారిని వెలుగు సంతానము ప్రేమించవలెను. "మరియు సహోదరులారా, మీలో ప్రయాసపడుచు ప్రభువునందు మీకు పైవారైయుండి మీకు బుద్ధి చెప్పువారిని మన్ననచేసి వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెనని వేడుకొనుచున్నాము; మరియు ఒకనితో నొకడు సమాధానముగా ఉండుడి," అని పౌలు చెప్పెను (12, 13 వచనములు). అతడు ఒకే మనుష్యుని గూర్చి మాట్లాడుతున్నాడని ఒకే వ్యాసముతో మూడు క్రియలు సూచిస్తున్నవి. "మీలో ప్రయాసపడువారు, మరియు ప్రభువునందు మీకు పైవారు మరియు బుద్ధి చెప్పువారిని" గూర్చి అతడు మాట్లాడినప్పుడు, వారియొక్క మూడు విధములైనటువంటి పనిని అతడు చూపుతున్నాడు. వారి "మీలో ప్రయాసపడుతున్నారు," ప్రభువునందు మీకు పైవారిగా నున్నారు," మరియు దేవుని వాక్యములో "మీకు బుద్ధి చెబుతారు."

"మీలో శ్రద్ధ కలిగి ప్రయాసపడువారిని మెచ్చుకొనుడి," అని అతడు చెప్పెను. "ప్రయాస" అనునది 1:3లో "ప్రేమతో కూడిన ప్రయాస"గా అనువదించబడి మరలా వచ్చిన పదము యొక్క రూపము. అది *kopos* అను పదము యొక్క రూపము, మరియు, మనము చూచినట్లుగా, "copout [పోలీసు]" అనుదానికి *kopos* చాలా దూరములో ఉన్నది. అది అలసటను ఉత్పత్తిచేసే శ్రమ. ఇది ఆయాసకరముగానున్న, అలపుతో కూడిన ప్రయాస. తన స్వంత గుడారము - తయారీ గూర్చి మాట్లాడినప్పుడు పౌలు తరచుగా ఈ పదమును ఉపయోగించెను. ఆత్మలను మేపు పనిలో ఉన్నవారికి ఇక్కడ ఇది సూచిస్తుంది. అది ఏమి ప్రయాస! ఒకే సాజాత్యము గల వాక్యభాగములో, హెబ్రీ. 13:17లో, "మీపైని నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పచెప్పవలసినవారివలె మీ ఆత్మలను కాయుచున్నారు; వారు దు: ఖముతో ఆ పని చేసినయెడల మీకు నిష్ప్రయోజనము గనుక దు:ఖముతో కాక, ఆనందముతో చేయునట్లు వారి మాట విని, వారికి లోబడియుండుడి," అని మనము చదువుతాము.

మనము కూడా "వారి పనినిబట్టి వారిని ప్రేమతో మిక్కిలి ఘనముగా ఎంచవలెను" (13వ). వారు చాలా ఇష్టపడే ప్రజలని మనము ఘనముగా ఎంచవలెనని పౌలు చెప్పుటలేదని గమనించాలి. వారి పనిని బట్టి వారిని మనము

ఘనముగా ఎంచాలి. మూడు ఆలోచనలతో నాయకుల యొక్క బాధ్యతలను ముగించెను: "ప్రయాస," "పైవారైయుండుట," మరియు బోధనను . . . ఇచ్చుట." మన బాధ్యత కూడా మూడు ఆజ్ఞలలో ముగించబడినది: మెచ్చుకొనవలెను, "ఘనముగా ఎంచవలెను," మరియు "సమాధానముగా ఉండవలెను."

*జీవించు! సంతోషముగా జీవించు* (5:14-25). ఈ అధ్యయము యొక్క చివరి భాగము థెస్సలొనీక సంఘము ఏ విధంగా ఉండాలని ఆత్మ కోరుతుందో దానిని గూర్చి కొన్ని చిన్న విషయాలను చిత్రిస్తుంది. అది ప్రార్థించే సంఘము, సంతోషముగా ఉండే సంఘము, మరియు ప్రేమ అను ఆత్మ చేత నింపబడిన సంఘము. వెలుగు సంతానము సంతోషముగా జీవించవలెను.

పౌలు, "ధైర్యము చెడినవారిని ధైర్యపరచుడి, బలహీనులకు ఊతనియ్యుడి," అని పౌలు చెప్పెను. "ధైర్యము చెడినవారు" అను మాటకు KJV "బలహీన-మనస్సు" అని తెలిపింది. అది మంచి తర్జుమా కాకపోవచ్చు. "ధైర్యముచెడిన" అను మాట అక్షరాలా "ఆత్మలో చిన్నతనము" లేదా "హృదయములో చిన్నతనము" అని అర్థము. పౌలు "భయము" గల వారిని గూర్చి సూచించుచున్నట్టు ఇది కనబడుచున్నది. బహుశా చనిపోయిన వారిని గూర్చి బయపడు వారు, వారి సొంత రక్షణ గూర్చి భయపడు వారు, ఈ పరిశీలనలో ఉన్నవారై ఉండవచ్చు. అతడు "బలహీనులకు ఊతనియ్యుడి" అని చెప్పెను. "బలహీనులు" విశాలమైన దృక్పథంతో వాడి యుండవచ్చు. బలహీనులు అనువారు ఇంకా సువార్త మరియు నైతికతకు మధ్య సంబంధాన్ని చూడని వారు అని కొందరి నమ్ముతారు. వారికి సహాయ పడాలి మరియు మద్దతుగా ఉండాలి; భోదించాలి మరియు పరిపక్వతకు తీసుకురావాలి.

*ముగింపు.* పౌలు ఏం చెప్పాడు? ఆయన సందేశం ఏమిటి? అతడు "చూడుడి" అని చెప్పెను - "నైతికత, స్వచ్ఛత, మరియు మెలకువ కొరకు ప్రోత్సాహకాల ఒక దినము కొరకు చూడుడి." అతడు "ప్రేమించుడి" అని చెప్పెను - "మీ మధ్యలో పనిచేయు వారిని ప్రేమించుడి మరియు వారిని మిక్కిలి ఘనముగా ఎంచుడి." అతడు "జీవించుడి" అని చెప్పెను - "సంతోషముగా జీవించుడి."

మీరు పనిచేయుచున్నారా? మీరు చూచుచున్నారా? మీరు సంతోషముగా జీవించుచున్నారా? నిరీక్షణ అను గొప్ప భావన మనకు ఆదర్శంగా ఉండాలి. ఇద ఆదిమ సంఘము యొక్క ఆత్మయై ఉంది. ఇది థెస్సలోనిక సంఘములో కనబడుచున్నది. ఆ దినము కొరకు మీరు సిద్ధముగా ఉన్నారా? బహుశా ఈ క్షణంలో పెద్ద శబ్దముతో ప్రభువు వస్తే. నీవు సిద్దముగా ఉన్నావా? నీవు ఆయన కొరకు ఎదురు చూస్తున్నావా? AM

---

సూచనలు

[1]See Leon Morris, *The First and Second Epistles to the Thessalonians*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B.

Eerdmans Publishing Co., 1959), 149. [2]A. T. Robertson, *The Epistles of Paul*, vol. 4, *Word Pictures in the New Testament* (Nashville: Broadman Press, 1931), 34. [3]See Morris, 151. [4]Robert Jewett, *The Thessalonian Correspondence* (Philadelphia: Fortress Press, 1966), 96-97. [5]I. Howard Marshall, *1 and 2 Thessalonians*, New Century Bible Commentary (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983), 132. [6]For further study, see J. Schneider, "ὄλεθρος," in *Theological Dictionary of the New Testament*, ed. Gerhard Friedrich, trans. and ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1967), 5:169. [7]David J. Williams, *1 and 2 Thessalonians*, New International Biblical Commentary: New Testament Series, vol. 12 (Peabody, Mass.: Hendrickson Publishers, 1992), 87. [8]C. F. Hogg and W. E. Vine, *The Epistles of Paul the Apostle to the Thessalonians* (Shreveport, La.: Lambert Publishing Co., 1977), 157. [9]J. E. Frame, *A Critical and Exegetical Commentary on the Epistles of St. Paul to the Thessalonians*, The International Critical Commentary (New York: Charles Scribner's Sons, 1912; reprint, Edinburgh: T. & T. Clark, 1988), 184. [10]Morris, 156.

[11]"మెలకువగా ఉండుట మరియు మత్తులము కాక ఉండుటను" గూర్చి Robertson అన్నాడు, "*మనం వేగుచూద్దాం* (*gregōrōmen*). Present active subj. (volitive) మరలా, మనం మేల్కొనియుందుము (late verb *grēgoreo* from perfect *egrēgora*). *మత్తులు కాక యుండుడి* (*nēphōmen*). Present active subjunctive (volitive). Old verb మద్యము సేవించకపోవుట. క్రొత్త నిబంధనలో చిత్రాత్మక రూపంలో మాత్రమే, నెమ్మదిగా, మత్తులము కాక. వచనము 8లో మత్తులైయుండుట అను అలంకారమునకు వ్యతిరేకంగా" (Robertson, 35). చూడండి Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 672. [12]Robertson, 35. [13]F. F. Bruce, *1 & 2 Thessalonians*, Word Biblical Commentary, vol. 45 (Waco, Tex.: Word Books, 1982), 112. [14]See Raymond C. Kelcy, *The Letters of Paul to the Thessalonians*, The Living Word Commentary, vol. 13 (Austin, Tex.: R. B. Sweet Co., 1968), 112. [15]Bruce, 113-14. [16]Morris, 163. James Hope Moulton మరియు George Milligan ఈ ఉపయోగమును దీనిలో నిర్థారిస్తారు *The Vocabulary of the Greek Testament: Illustrated from the Papyri and Other Non-Literary Sources* (Grand Rapids, Mich: Wm. B. Eerdmans Publishing Co., 1952), 441. [17]Bauer, 870. [18]Morris, 165. [19]Kelcy, 114. [20]J. W. McGarvey and Philip Y. Pendleton, *Thessalonians, Corinthians, Galatians and Romans*, The Standard Bible Commentary (Cincinnati, Ohio: Standard Publishing Foundation, 1916), 24; and Robertson, 36.

[21]Morris, 167. [22]Williams, 95. [23]Bauer, 679. [24]George Milligan, *St. Paul's Epistles to the Thessalonians* (London: Macmillan & Co., 1908; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1952), 152. [25]Marshall, 151. [26]Bauer, 87. [27]Frame, 200. [28]Morris, 173n. [29]Ibid., 174n. [30]Robertson, 37.

[31]Bruce, 125. [32]Morris, 177. [33]Bruce, 125. [34]Morris, 177. [35]Henry Alford, *The Greek Testament*, rev. Everett F. Harrison (Chicago: Moody Press, 1958), 3:281.

[36]Robertson, 38. [37]Bauer, 9-10. [38]Morris, 181. [39]See 1 Cor. 1:8, 9; 10:13; 2 Thess. 3:3; Heb. 10:23; 1 Jn. 1:9. [40]Robertson, 39.

[41]Morris, 183. [42]William Barclay, *The Letters to the Philippians, Colossians, and Thessalonians*, The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 208. [43]Robertson, 39. [44]Morris, 184. [45]Robertson, 39. [46]Williams, 105. [47]Quoted in Morris, 187n. [48]Jewett, 96-97. [49]Adam Clarke, *The Holy Bible with a Commentary and Critical Notes,* vol. 4, *Isaiah to Malachi* (New York: Abingdon-Cokesbury Press, n.d.), 79. [50]Bauer, 870.

[51]Abraham Malherbe, *Paul and the Thessalonians* (Philadelphia: Fortress Press, 1987), 91. [52]McGarvey and Pendleton, 26. [53]Kelcy, 121. [54]David Lipscomb, *A Commentary on the New Testament Epistles: I, II Thessalonians, I, II Timothy, Titus, and Philemon*, edited with additional notes by J. W. Shepherd, New Testament Series, vol. 5 (Nashville: Gospel Advocate Co., 1958), 75. [55]W. E. Vine, *Vine's Expository Dictionary of Old and New Testament Words* (Old Tappan, N.J.: Fleming H. Revell Co., 1981), 296. [56]C. G. Wilke and Wilibald Grimm, *A Greek-English Lexicon of the New Testament*, trans. and rev. Joseph H. Thayer (Edinburgh: T. & T. Clark, 1901; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1977), 6. [57]Ibid., 1079. [58]Elijah M. Hickok, *12,000 Religious Quotations*, ed. Frank Mead (Grand Rapids, Mich.: Baker, 1989), 341. [59]Robertson, 39.